ప్రజాశక్తి

గురువారం 15 ఆగస్టు 2024 1

అనంతపురం శ్రీ సత్యసాయి







అనంతపురం పరేడ్ మైదానంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్ వినోద్‌కుమార్

స్వాతంత్ర్య వేడుకలకు సర్వం సిద్ధం

వార్త 7లో


గంగపూజ చేస్తున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తాం

ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్

గుంతకల్లు రూరల్ : గుంతకల్లు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేస్తామని ఎమ్మెల్యే గుమ్మనూరు జయరామ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని కసాపురం గ్రామంలో ఏర్పాటు చేసిన హంద్రీనీవా కాలువ తూముకు పూజలు చేసి కిందికి నీటిని వదిలారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయకత్వంలో సహజ వంకల ద్వారా నియోజకవర్గంలోని అన్ని చెరువునూ నీటితో నింపి సాగు, తాగునీరు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కార్యదర్శి గోపాల్, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ వెంకటేశు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

నేడు పరేడ్‌కు మాజీ సైనికులు

అనంతపురం : స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం నగరంలోని పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించనున్న వేడుకల్లో మాజీ సైనికులు గౌరవ వందనం చేయనున్నారు. ఇందులో భాగంగా నిర్వహించిన సన్నాహక కార్యక్రమాల్లో ఏఆర్ డిఎస్‌పి మునిరాజు సూచనల మేరకు కెప్టెన్ షేకన్న ఆధ్వర్యంలో మాజీ సైనికులు పాల్గొని రిహార్సల్స్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సైనికులు కెప్టెన్ ఉమామహేశ్వరరావు, తిమ్మారెడ్డి, కుమారస్వామి, మణికుమార్, మహమ్మద్ ఇర్షాద్, పి.బాబా, గొల్ల ఈశ్వరయ్య, రామ్‌గోపాల్, అమర్నాథ్ లాల్, బిఏ.హుస్సేన్, బాలాస్వామి, తదితరులు పాల్గొన్నారు.

వరుణయాగం

పెద్దవడుగూరు : వర్షం కురవాలని కోరుతూ మండలంలోని చిన్నవడుగూరు సిద్ధేశ్వరస్వామి ఆలయంలో బుధవారం వరుణయాగం చేశారు. ఈసందర్భంగా వేదపండితులు శర్మతోపాటు మరో నలుగురు కలిసి గ్రామపెద్దల సహకారంతో ఉదయం నుంచి మధ్యాహ్నం వరకూ భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. తర్వాత సప్తభజనలు చేసిన అనంతరం ఆంజనేయస్వామి ఆలయం వద్ద బొడ్రాయికి వంద కడవలతో నీరు పోసి భక్తిని చాటుకున్నారు. పూజల అనంతరం ఆలయ కమీటీ ఆధ్వర్యంలో అన్నదానం చేశారు.

జెఎన్‌టియు ఇన్‌ఛార్జి విసి ఒఎస్‌డిగా ఎన్.దేవన్న

అనంతపురం : జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి ఓస్‌డిగా ఎన్.దేవన్న బుధవారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి అవకాశం కల్పించిన ఇన్‌ఛార్జి ఉపకులపతి హెచ్.సుదర్శనరావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్యకు కృతజ్ఞతలు తెలిపారు. దేవన్నకు సహచర ఆచార్యులు కెబి.చంద్రశేఖర్, జివి.సుబ్బారెడ్డి, యూనివర్సిటీ డైరెక్టర్లు, బోధన, బోధనేతర సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలిపారు.


జెఎన్‌టియు విశ్వవిద్యాలయం ఇన్‌ఛార్జి ఉపకులపతి ఓస్‌డిగా ఎన్.దేవన్నను అభినందిస్తున్న సిబ్బంది


మంత్రి కేశవ్‌కు బొకే అందజేస్తున్న ఎమ్మెల్యే దగ్గుపాటి

మంత్రి కేశవ్‌ను కలిసిన ఎమ్మెల్యే దగ్గుపాటి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలోని ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నుల శాఖామాత్యులు పయ్యావుల కేశవ్‌ను ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఇందులో భాగంగా పుష్పగుచ్చం అందజేశారు. అనంతరం పలు విషయాలపై చర్చించారు.

ఉద్యమ స్ఫూర్తి నింపిన 'గాంధీ' ప్రసంగం


స్వాతంత్ర్యోద్యమానికి పెద్దవడుగూరు నుంచి విరాళాలు

బంగారు నగలను విరాళం ఇచ్చిన హంపమ్మ

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా..

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

జిల్లాలోని పెద్దవడుగూరు మండలానికి ఒక ప్రత్యేకత ఉంది.. మహాత్మగాంధీ మెచ్చిన ఊరుగా పెద్దవడుగూరు ఉంటోంది. 1934లో అప్పటి మద్రాసులోని మెరీనా బీచ్‌లో గాంధీ ఉపన్యాసం చేస్తున్న సమయంలో స్వాతంత్ర్య పోరాటానికి నిధులు కొరతగా ఉన్నాయని దాతలు సాయం అందించాలని కోరినప్పుడు ఆ మాటలు విన్న పెద్దవడుగూరుకు చెందిన కుమ్మెత చిన్నారపరెడ్డి తమ ఊరికి రావాలని కోరినప్పుడు గాంధీజీ 1934 సెప్టెంబర్ 21న మద్రాసు నుంచి రైలులో ఉదయం 4.30గంటలకు గుత్తి రైల్వేస్టేషన్‌లో దిగి నేరుగా పెద్దవడుగూరుకు వెళ్లి 7గంటలకు బహిరంగసభలో ప్రసంగించారు. ఆయన ప్రసంగానికి చైతన్యవంతులై దేశభక్తి భావాలు కలిగిన కొందరు ప్రతిస్పందించి స్వాతంత్ర్య ఉద్యమం కోసం అప్పట్లోనే దాదాపు రూ.27వేలు విరాళంగా అందజేయడంతో పాటు చింతలచెరువుకు చెందిన భూస్వామి హంపమ్మ తనఒంటిపై ఉన్న బంగారు నగలన్ని విరాళంగా ఇచ్చేయడంతోపాటు రూ.1,116 నగదును అందజేసింది. ఇలా ఒకొరికొకరు పోటీపడుతూ ఐదు కిలోల బంగారాన్ని గాంధీజీకి ఇచ్చారు. అందుకే ఆయన పెద్దవడుగూరును మెచ్చుకుని ఈ ఊరిని కేంద్రంగా చేసుకుని అనేక గ్రామాలు సందర్శించారు. అలాగే ఇల్లూరు కేశమ్మ అనే మహిళ గ్రామగ్రామాన తిరిగి గాంధీ సభలకు రావాలని కరపత్రాలను పంచింది. మూడు శతాబ్దాలు సర్పంచిగా సేవలు చేసిన శరభారెడ్డి కూడా ఆకాలంలో గాంధీజీకి రూ.1,116 విరాళంగా ఇచ్చారు. 1947లో ఆగస్టు 15న భారతదేశానికి స్వాతంత్ర్యం సమపార్జించినప్పుడు గ్రామమంతా పండుగ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. గాంధీజీ పెద్దవడుగూరును ప్రశంసిస్తూ తన డైరీలో ప్రత్యేకంగా రాసుకున్నారని ఇక్కడి పెద్దలు చెబుతున్నారు. అందుకే పెద్దవడుగూరులోని ప్రధాన రహదారికి గాంధీజీ పేరును నామకరణం చేశారు.


జాతిపిత మహాత్మా గాంధీజీ పెద్దవడుగూరులో పర్యటించిన చిత్రాలు

ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రభుత్వ ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేయాలని ఎస్‌టియు నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం నగరంలో ఓ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల ప్రకారం మిగులు ఉపాధ్యాయులను ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలకు సర్దుబాటు చేస్తున్నారన్నారు. కానీ మిగులు ఉపాధ్యాయుల సర్దుబాటు జీవో 117 ప్రకారం చేయడం వల్ల చాలా అసంబద్ధమైన ప్రక్రియగా ఉందన్నారు. 117 జీవోను రద్దు చేసి సర్దుబాటు ప్రక్రియను కొనసాగించాలని కోరారు. అలాగే మున్సిపల్ పాఠశాలల్లో ఆరేళ్ల నుంచి ఎలాంటి ప్రమోషన్స్ చేపట్టకపోవడం వల్ల ఇతర మేనేజ్‌మెంట్ల ఉపాధ్యాయులతో పోల్చినప్పుడు మున్సిపల్ ఉపాధ్యాయులు జూనియర్స్‌గా పరిగణిస్తారన్నారు. కావున పై సమస్యలను నివారించడానికి సర్దుబాటు ప్రక్రియను ఆయా మేనేజ్‌మెంట్ల వారీగా మాత్రమే చేపట్టాలని సూచించారు. అలాగే మున్సిపల్ ఉపాధ్యాయులకు ఇటీవల నష్టం కలిగిస్తున్న జీవో 84ను వెంటనే రద్దు చేసి మున్సిపల్ ఉపాధ్యాయులను తిరిగి మున్సిపల్ శాఖ పరిధిలోనికి తీసుకురావాలని, జిపిఎఫ్ సౌకర్యాన్ని కల్పించాలని, మున్సిపల్ ఉపాధ్యాయులకు వెంటనే పదోన్నతులు చేపట్టాలని, నగరం విస్తరించి ఉన్నందున నగర పరిధిలో కొత్తగా ఏర్పడిన కాలనీలో మున్సిపల్ పాఠశాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు, ఎపిటిఎఫ్-257 జిల్లా నాయకులు ఓబులేసు, యుటిఎఫ్ నగర నాయకులు నాగేంద్ర, ఎపిటిఎఫ్-1938 నగర నాయకులు విజయ భాస్కర్‌రెడ్డి, టిఎన్‌యుఎస్ నాయకులు యుగంధర్, ఎపి మున్సిపల్, పిఇటి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులు, లోకయ్య, రవీంద్ర, తదితరులు పాల్గొన్నారు.


బైకు ర్యాలీని ప్రారంభిస్తున్న జెఎన్‌టియు కళాశాల ప్రిన్సిపాల్ సత్యనారాయణ

ఇంజినీరింగ్ విద్యార్థుల బైక్ ర్యాలీ

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు ఇంజినీరింగ్ కళాశాల జాతీయ సేవాపథకం యూనిట్-3 కోఆర్డినేటర్ జి.మమత ఆధ్వర్యంలో బుధవారం హర్ ఘర్ తిరంగా బైకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎస్‌వి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి పౌరుడు ఇళ్లపై జాతీయ పతాకాలను ఎగురవేసి దేశభక్తి, జాతీయభావాన్ని చాటుకోవాలని పిలుపునిచ్చారు. దేశభక్తి, ఐక్యత స్ఫూర్తిని జరుపుకోవడానికి కలిసి రావాలని 'హర్ ఘర్ తిరంగా' బైకు ర్యాలీని నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ జి.మమత, టి.బాలనరసయ్య, కళ్యాణి రాధా, డాక్టర్ ఓంప్రకాష్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కోల్‌కత్తా దుర్ఘటనను నిరసిస్తూ జూడోల నిరసన

ప్రజాశక్తి-అనంతపురం

ఇటీవల కలకత్తాలో ట్రైనీ డాక్టర్‌పై జరిగిన దుర్ఘటనను నిరిస్తూ నగరంలోని మెడికోలు నిరసన తెలిపారు. బుధవారం ఆసుపత్రి నుంచి నగరంలోని టవర్‌క్లాక్ వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా జూడోలు మాట్లాడుతూ నగరంలోని పెద్దాసుపత్రిలో అత్యవసర సేవలను మినహాయించి గురువారం ఆసుపత్రి ప్రాంగణంలో నిరసన తెలపునున్నట్లు వివరించారు. కేంద్ర ప్రభుత్వంతోపాటు కలకత్తా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వైద్యురాలిపై జరిగిన దుర్ఘటనను సీరియస్‌గా తీసుకుని బాధ్యులను కఠినంగా శిక్షించాలన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 78ఏళ్లు గడిచినా ఇలాంటి దుర్మార్గాలు జరగడం బాధాకరమని ఎపి జూడో డాక్టర్స్ అసోసియేషన్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జూడో సభ్యుడు నరసింహారెడ్డి, నవీన్, హరి, జూడోలు పాల్గొన్నారు.


టవర్‌క్లాక్ వద్ద నిరసన తెలుపుతున్న జూనియర్ డాక్టర్లు

అంగన్‌వాడీలకు ప్రశంసాపత్రాలు

గుత్తి : ఐసిడిఎస్ గుత్తి ప్రాజెక్టు పరిధిలో విధులు నిర్వహిస్తున్న అంగన్‌వాడీలకు సిడిపిఒ ఢిల్లేశ్వరి బుధవారం ప్రశంసాపత్రాలు అందజేశారు. ఉత్తమ సేవలు అందించిన ఎనిమిది మంది ఐసిడిఎస్ సూపర్వైజర్లు, 50 మంది అంగన్వాడీ కార్యకర్తలు, ఆరుగురు ఆయాలను స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఘనంగా సన్మానించారు. తర్వాత శాలువా, పూలమాలలతో సత్కరించి ప్రశంసపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు నాగేశ్వరి, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.


ప్రశాంసాపత్రాలు అందకున్న అంగన్వాడీలతో సిడిపిఓ ఢిల్లేశ్వరి

దశాబ్దాల సమస్యకు పరిష్కారం

నారాయణపురంలో బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన-మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

దశాబ్ధాలుగా అనంతపురం అర్బన్ పరిధిలోని నారాయణపురం పంచాయతీలో ఉన్న బ్రిడ్జి సమస్యకు పరిష్కారం చూపిస్తున్నామని ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. స్థానిక ఎం.నారాయణపురం గ్రామంలోని ఆర్డీటీ చెక్‌డ్యామ్ దగ్గరలో రూ.4.79కోట్లతో నిర్మించనున్న బ్రిడ్జి పనులకు బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ వర్షం వస్తే ఐదు గ్రామాలకు వెళ్లేందుకు చాలా ఇబ్బందులు పడేవారన్నారు. ఈ సమస్యకు పరిష్కారంగా కాజ్‌వే స్థానంలో బ్రిడ్జి నిర్మిస్తున్నట్టు తెలిపారు. ఫలితంగా పరిసర గ్రామాలు కోటంక, మర్తాడుకు వెళ్లేందుకు 11 కిలోమీటర్లు కలిసి వస్తుందన్నారు. ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ జిల్లాకు సంబంధించిన అనేక సమస్యలను పార్లమెంట్‌లో ప్రస్తావించామన్నారు. ముఖ్యంగా అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ, స్మార్ట్‌సిటీ వంటి కార్యక్రమాలు త్వరలోనే ప్రారంభమవుతాయన్నారు. అలాగే హార్టికల్చర్ ఉత్పత్తులు ఇతర దేశాలకు ఎగుమతి చేసేలా ఎయిర్‌పోర్టు తీసుకొస్తామన్నారు. ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ దశాబ్ధాల సమస్యకు పరిష్కారం చూపించామన్నారు. బ్రిడ్జి నిర్మాణంతో ఐదు గ్రామాలకు ప్రయాణం సులభతరం అవుతుందన్నారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసినందుకు సిఎం చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్‌లో నియోజకవర్గ అభివృద్ధికి మరిన్ని అడుగులు వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మడకశిర ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించి పరిశీలిస్తున్న మంత్రి కేశవ్, ఎంపీ అంబికా, ఎమ్మెల్యేలు

జూనియర్ కళాశాలల్లో

మధ్యాహ్న భోజనాన్ని ప్రారంభించాలి

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా

ప్రజాశక్తి-ఆత్మకూరు

ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని ప్రారంభించాలని ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈమేరకు బుధవారం మండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ముందు ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భగంఅ ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివ, భీమేష్ మాట్లాడుతూ కరువుకు నిలయంగా ఉన్న అనంతపురం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో పేద, మధ్య తరగతి విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారన్నారు. వారందరూ వివిధ ప్రాంతాల నుంచి వస్తుండటంతో మధ్యాహ్నం పస్తులు ఉండాల్సిన పరిస్థితులు ఉన్నాయన్నారు. గతంలో టిడిపి హయాంలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేశారన్నారు. అయితే వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పథకాన్ని ఎత్తివేసిందన్నారు. ప్రస్తుతం టిడిపి ప్రభుత్వం తిరిగి అధికారంలోకి రావడంతోపాటు ప్రస్తుత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తన పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు జూనియర్ కళాశాలల్లో మధ్యాహ్నం భోజనాన్ని పున ప్రారంభించాలని కోరారు. అలాగే పూర్తిస్థాయిలో పాఠ్యపుస్తకాలు పంపిణీ చేసి అందరికీ చదువుకునే అవకాశం కల్పించాలని కోరారు. జూనియర్ కళాశాలల్లో నాడు-నేడు పథకం కింద చేపట్టి మధ్యలో ఆగిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో పోరాటాలకు శ్రీకారం చుడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా నాయకులు భార్గవి, సుజాత, మౌనిక, ఝాన్సీ, శశికళ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న ఎస్‌ఎఫ్‌ఐ నాయకులు, విద్యార్థులు



క్రీడాకారులతో కలెక్టర్ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్

సింథటిక్ బాస్కెట్‌బాల్ కోర్టు ప్రారంభం

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

నగరంలోని బుడ్డప్ప నగర్‌లో ఉన్న రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో ఏర్పాటు చేసిన సింథటిక్ బాస్కెట్‌బాల్ కోర్టును ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, కలెక్టర్ వి.వినోద్‌కుమార్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు మానసికోల్లాసం, శరీర ధ్రుఢత్వం, ఆరోగ్యానికి చాలా ఉపయోగపడతాయన్నారు. భారత్ బాస్కెట్ బాల్ టీంలో అనంతపురం నగరానికి చెందిన కె.ద్వారకనాథ్‌రెడ్డి ఎంపికై వివిధ దేశాల్లో భారత్ తరపున పాల్గొనడం సంతోషకరమన్నారు. అంతేగాక రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్‌లో సింథటిక్ బాస్కెట్ బాల్ కోర్టును ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఇలాంటివి అనంతపురంలో ఏర్పాటు చేసుకోవడం వల్ల చాలామంది క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో డిఎస్‌డిఒ షఫీ, మున్సిపల్ కమిషనర్ మూర్తి, బాస్కెట్ బాల్ అసోసియేషన్ సెక్రటరీ నరేంద్రచౌదరి, రాజేంద్ర మున్సిపల్ హైస్కూల్ హెచ్‌ఎం, కోచ్‌లు, క్రీడాకారులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న డాక్టర్ యుగంధర్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

ప్రజాశక్తి-గుంతకల్లు రూరల్

సీజనల్ వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలని డాక్టర్ యుగంధర్ సూచించారు. బుధవారం మండల పరిధిలోని కసాపురం పిహెచ్‌సి సెంటర్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు బెడద ఎక్కువ ఉన్న కారణంగా ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించాలన్నారు. ముఖ్యంగా నిల్వ ఉన్న నీరు, మురికి కాలువల్లో వేస్ట్ ఆయిల్, బాల్స్, ఫాగింగ్ వంటి చర్యలు చేపట్టాలన్నారు. దోమతెరలు వాడటంతోపాటు నివారణ చర్యలపై వివరించాల్సిన అవసరం ఉందన్నారు. చిన్నపిల్లలకు ప్రమాదం డయేరియా కాబట్టి అలాంటి లక్షణాలు ఉన్న పిల్లలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందించడం పాటగా ప్రధాన చికిత్స కేంద్రాలకు తీసుకువెళ్లాలని ఆశావర్కర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నవీన్, మెడికల్ సిబ్బంది సూరి, కసాపురం సూర్యనారాయణ, లక్ష్మీకాంత్, ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

డ్యుయల్ డిగ్రీ విద్యలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

అనంతపురం : అనంతపురం జెఎన్‌టియు, స్వీడన్ బ్లేకింగ్ యూనివర్శిటీ సంయుక్తంగా నిర్వహించనున్న 2వ అంతర్జాతీయ సహకార కోర్సుల్లో ప్రవేశం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జెఎన్‌టియు ఇన్‌ఛార్జి వైస్ ఛాన్సలర్ సందర్శనరావు, రిజిస్ట్రార్ ఎస్.కృష్ణయ్య బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. బి.టెక్-సి.యస్ ఇ, ఇ.సి.ఇ కోర్సులో ప్రవేశాలు పొందాలనుకునే అభ్యర్థులు జెఎన్‌టియు వెబ్‌సైట్, లేదా డైరెక్టర్, విదేశీ వ్యవహారాలు, అల్యూమిని వ్యవహారాలను సంప్రదించాలని కోరారు. ఈనెల 19 నుంచి 24వ తేదీ వరకూ దరఖాస్తు చేసుకోవచ్చున్నారు.

ఈ-పంట నమోదు పరిశీలన

ప్రజాశక్తి -అనంతపురం

అనంతపురం రూరల్ మండల పరిధిలోని రాచానపల్లి ఆర్‌ఎస్‌కె పరిధిలో రైతు నరసింహారెడ్డి పొలంలో చేపట్టిన ఈ -పంట నమోదును వ్యవసాయ శాఖ సహాయ వ్యవసాయ సంచాలకులు ఎం.రవి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలుకు భూమి తీసుకుని సాగు చేసిన రైతులు తప్పకుండా గుర్తింపు కార్డులు పొందాలని సూచించారు. అలాగే ప్రత్యామ్నాయ పంట విత్తనాలు ఏం కావాలో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం మండల వ్యవసాయధికారిణి జె.శశికళ, వ్యవసాయ శాఖ విస్తరణాధికారి బి.మురళీకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకులు శివశంకర్, రైతులు పాల్గొన్నారు.



పంటలను పరిశీలిస్తున్న అధికారులు

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని తీసుకోవాలి



మానవహారంగా ఏర్పడిన విద్యార్థినులు

హర్ ఘర్ తిరంగ ర్యాలీలో వక్తలు

ప్రజాశక్తి-అనంతపురం

ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యోమ స్ఫూర్తిని తీసుకుని ముందుకు సాగాలని ఎస్ఎస్‌బిఎన్ కళాశాల విశ్రాంత ప్రిన్సిపాల్ పతికి రమేష్‌నారాయణ, జాతీయ యువజన అవార్డు గ్రహీత బిసాటి భరత్ పిలుపునిచ్చారు. హర్‌ఘర్ తిరంగా కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్ ఎడ్యుకేషనల్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్, మై గవర్నమెంట్, కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాల క్రీడల మంత్రిత్వ శాఖ, మై భారత్, ఆర్ట్స్ కళాశాల ఎన్ఎస్-ఎస్ ఆధ్వర్యంలో బుధవారం అనంతపురం రూరల్ కురుగుంట గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఇందులో భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికీ వెళ్లి మొక్కను అందించి, ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని కలిగి స్వాతంత్ర్యోమంలో ప్రాణాలర్పించిన అమరవీరుల జీవిత విషయాలను తెలుసుకుని పిల్లలకు వివరిస్తూ ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో అనంతపురం అర్బన్ బ్యాంకు డైరెక్టర్ సుంకర రమేష్, రాష్ట్రపతి అవార్డు గ్రహీత బిసాటి జీవన్‌కుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఎం.విష్ణు ప్రియ, అంబేద్కర్ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ ఉదయశ్రీ, మాజీ ఎంపిటిసి కిరణ్‌కుమార్‌రెడ్డి, ఎస్ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ, ప్రగతి పథం యూత్ అసోసియేషన్ సభ్యులు జి.నందిత, కేంద్రీయ విద్యాలయం విద్యార్థి సుంకర నవని, వై.పవన్, ఎస్.రాజా, మహేంద్ర ధోని, గణేష్, ప్రిసిల్ల, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు, యువకులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే దగ్గుపాటిపై దుష్ప్రచారం బాధాకరం

ఎస్పీకి ఫిర్యాదు చేసిన తెలుగు యువత నాయకులు

ప్రజాశక్తి-అనంతపురం అర్బన్

ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌పై కొందరు ఉద్దేశ్యపూర్వకంగా దుష్ప్రచారం చేయడం బాధాకరమని తెలుగు యువత రాష్ట్ర అధికార ప్రతినిధి సాకే లక్ష్మీ నరసింహ అన్నారు. తెలుగు యువత నాయకులతోపాటు ఎస్సీసెల్ నాయకులు కలిసి బుధవారం స్థానిక కార్యాలయంలో ఎస్పీ మురళీకృష్ణను కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే బంధువుల పేరుతో రేషన్ బియ్యం విక్రయించే వారిని, కోళ్ల వ్యాపారం చేసే వారిని బెదిరించినట్లు ఆడియోలతో దుష్ప్రచారం చేస్తున్నట్లు ఎస్పీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ ఘటనతో ఎమ్మెల్యేకుగానీ, వారి బంధువులకుగానీ ఎలాంటి సంబంధం లేకపోయినా ఎమ్మెల్యే పేరు జోడించి విష ప్రచారం చేయడం బాధాకరమన్నారు. వెంటనే అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకు ఎస్పీ స స్పందిస్తూ ఫోన్‌లో డీఎస్పీతో మాట్లాడి ఎమ్మెల్యేపై దుష్ప్రచారం చేస్తున్న వారిని గుర్తించి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఫిర్యాదు చేసిన వారిలో తెలుగుయువత నాయకులు నాగార్జున, నారాయణస్వామి, గోపాల్, శ్రీకాంత్, శివ, తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

స్వాతంత్య్రం సమరవీరుల పోరాటస్ఫూర్తితో రాజ్యాంగాన్ని కాపాడుకుందామని మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్ పిలుపునిచ్చారు. స్వాతంత్య్ర దినోత్సవ వేడుకల్లో భాగంగా సిఐటియు, ఎఐకెఎస్, ఐద్వా, వ్యవసాయ కార్మిక సంఘం, సిపిఎం, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బుధవారం టవర్‌క్లాక్ సర్కిల్ వద్ద సిఐటియు జిల్లా అధ్యక్షురాలు ఎం.నాగమణి అధ్యక్షతన సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వాతంత్య్ర లక్ష్యాలకు అనుగుణంగా ఉందో లేదో సమీక్షించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో ప్రధానం మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాజ్యాంగం, కార్మిక వర్గంపై పెద్ద ఎత్తున దాడి జరుగుతోందన్నారు. రాజ్యాంగం ప్రసాదించిన ప్రాథమిక హక్కులు కాలస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యం, లౌకికవాదం, మహిళా హక్కులను కాపాడుకోవాలన్నారు. సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకుమార్ మాట్లాడుతూ దేశ సంపదకు సృష్టికర్తలైన శ్రమజీవులపై దాడి చేస్తూ.. కార్పొరేట్ కుబేరులకు ప్రజల ఆస్తులను కట్టబెడుతున్నారని మండిపడ్డారు. ప్రజల అసంతృప్తిని పక్కదారి పట్టించడానికి బిజెపి ప్రభుత్వం మతోన్మాద శక్తులను పెంచి పోషిస్తోందన్నారు. ప్రజల మధ్య ఆర్థిక అసమనతలు తగ్గించకపోగా మరింత పెంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయ రంగంలో కార్పొరేట్ విధానాన్ని తీసుకొచ్చి రైతాంగాన్ని దెబ్బతీస్తున్నారన్నారు. మహిళలపై నిత్యం దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. వీటన్నిటినీ అరికట్టడానికి 78 స్వాతంత్య్ర దినోత్సవం స్ఫూర్తితో కార్మికవర్గం అంతా ఐక్యమై ఉద్యమించాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు వెంకటనారాయణ, నాగభూషణం, రైతు సంఘం నాయకులు చంద్రారెడ్డి, పిఎన్ఎం జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, ఐద్వా రాష్ట్ర కోశాధికారి సావిత్రి, జిల్లా నాయకురాలు చంద్రిక, సిఐటియు నాయకులు, ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్సీ డాక్టర్ గేయానంద్

పండ్లమొక్కలతో ఫలసాయం పొందాలి

ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి

ప్రజాశక్తి-పెద్దవడుగూరు

రైతులకు అందజేస్తున్న పండ్లమొక్కల ద్వారా ఫలసాయం పొంది కుటుంబాలను ఆర్థిక పురోగతి వైపు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే జెసి అస్మిత్‌రెడ్డి సూచించారు. బుధవారం మండలంలోని మొలకతాళ్ల సమీపంలో ఉన్న జెడ్పీ ఉన్నత పాఠశాలలో అగ్రిఫారెస్ట్రో మెనేజ్మెంటు ఆధ్వర్యంలో ఉచితంగా పండ్లమొక్కలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక్కడి రైతులు అధికంగా పండ్లమొక్కల పెంపకంపై ఆధారపడి జీవిస్తున్నందున అగ్రిఫారెస్ట్రో సంస్థ అందజేస్తున్న పండ్ల మొక్కలను తీసుకుని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పండ్లమొక్కలకు అనువైన నేలలు ఇక్కడ ఉండటం రైతుల అదృష్టమన్నారు. అనంతరం పాఠశాల ఆవరణలో కొన్ని మొక్కలను నాటారు. తర్వాత 66మంది రైతులకు ఉచితంగా టెంకాయ, మామిడి, సపోట, జామ, తదితర పండ్ల మొక్కలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ కుళ్లాయిస్వామి, అగ్రిఫారెస్ట్రో మెనేజ్‌మెంట్ ప్రతినిధులు, అటవీశాఖ అధికారులు, టిడిపి నాయకులు కొండూరు కేశవరెడ్డి, జిల్లా తెలుగు యువత నాయకుడు దివాకరరెడ్డి, సర్పంచి రాము, గోపాలస్వామి, తదితరులు పాల్గొన్నారు.

పనులు అసంపూర్ణం..

ప్రయాణం ఇబ్బందికరం..!



గుత్తి వద్ద నిర్మాణంలో ఉన్న హైవే నిర్మాణ పనులు

ప్రజాశక్తి-గుత్తి

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా నిధులతో గుత్తి-గుంతకల్లు మధ్య 67వ జాతీయ రహదారి నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిచిపోయాయి. దీంతో గుత్తి గాంధీ కూడలిలో నిత్యం ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. ట్రాఫిక్ సమస్య కూడా ఉత్పన్నం అవుతోంది. గుత్తి-గుంతకల్లు మధ్య 67వ జాతీయ రహదారి నిర్మాణ పనుల్లో భాగంగా 57.292 కిలోమీటర్ల ప్రాజెక్టులో 53.745 కిలోమీటర్లు పనులు పూర్తయ్యాయి. గుత్తి మండలంలోని రజాపురం గ్రామ సమీపంలో వంతెన, శ్రీపురం గ్రామ సమీపంలో వంతెన పనులు పూర్తిస్థాయిలో జరగలేదు. గుత్తి పట్టణ శివారులోని 44వ జాతీయ రహదారిపై 67వ జాతీయ రహదారి సంబంధించి ఫ్లైఓవర్ నిర్మించాల్సి ఉండగా పనులు నిలిచిపోయాయి. చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు చేయకుండా వెళ్లిపోయినట్లు వాదనలు వినిపిస్తున్నాయి. అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ గుత్తి-గుంతకల్లు మధ్య నేషనల్ హైవే పనులు నిలిచిపోవడం గురించి ఇటీవల జరిగిన పార్లమెంటు సమావేశాల్లో అడిగారు. 67వ జాతీయ రహదారి పనులు 86.2 శాతం పూర్తయిన తర్వాత ఈ ఏడాది ఏప్రిల్ 26న కాంట్రాక్టర్‌ను తొలగించినట్లు కేంద్ర మంత్రి గడ్కరీ తెలిపారు. ఆ పనుల నిలిచి పోవడంతో అనంతపురం, నెల్లూరు వైపు వెళ్లాల్సిన భారీ వాహనాలు, కంటైనర్లు గుత్తి మీదుగా వెళుతుండడంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది.

గుత్తి పట్టణంలో నుంచి 44, 67వ జాతీయ రహదారులు ఉన్నాయి. కర్నాటకలోని అంకోలా నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని కష్ణపట్నం వరకు రూ. వందల కోట్లు నిధులతో ఎనిమిదేళ్ల క్రితం ప్రారంభించిన నాలుగు వరుసల రహదారి పనులు అర్ధాంతరంగా నిలిచిపోయాయి.

ప్రమాదాలకు నిలయంగా గాంధీ కూడలి

పట్టణంలోని గాంధీ కూడలి ప్రమాదాలకు నిలయంగా మారింది. వాహనాల రద్దీ కారణంగా నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. పట్టణం వెలుపల నుంచి భారీ వాహనాలు వెళ్లేందుకు చేపట్టిన రహదారి పనులు అసంతప్తిగా నిలిచిపోయాయి. పట్టణంలోకి భారీ వాహనాలు వస్తుండటంతో నిత్యం ట్రాఫిక్ సమస్య ఏర్పడుతోంది. పట్టణంలో నాలుగ వరుసల రహదారి ఉన్నప్పటికీ రోడ్డు పక్కన తోపుడు బండ్లు, కూరగాయలు అమ్మే దుకాణాలు, దుకాణాల బయట ద్విచక్రవాహనాలు నిలిపి ఉంచడంతో రోడ్డు కుచించుకుని ఇరుకుగా మారుతోంది. గుత్తి- పత్తికొండ, గుంతకల్లు మీదుగా కర్ణాటక రాష్ట్రంలోని బళ్ళారి, తోర్నగల్లు జిందాల్ ఫ్యాక్టరీకి భారీ లారీలు, కంటైనర్లు పెద్ద పెద్ద యంత్రాలతో రోజూ గుత్తి పట్టణం మీదుగా వెళ్తుండటంతో ట్రాఫిక్ జామ్ అవుతోంది. భారీ వాహనాలు గంటల తరబడి పట్టణంలో వెళ్తూ వాహనాల రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్నాయి. గతేడాది జనవరి 23న భారీ యంత్రంతో వస్తున్న ఓ లారీ గుత్తి - పత్తికొండ మార్గంలో ఎంపీడీవో కార్యాలయ సమీపంలో రైల్వే అండర్ బ్రిడ్జి కింద సుమారు ఐదు గంటలకు పైగా ఇరుక్కుంది. భారీ లారీ టైర్లలో గాలి తగ్గించి ఎంతో శ్రమిస్తే గానీ అండర్ బ్రిడ్జి కింద నుంచి ఆ వాహనం బయటకు రాలేదు. ఇటీవల గాంధీ చౌక్ సమీపంలో కారును వెనుక నుంచి టిప్పర్ ఢీకొని కారు వెనుక భాగం ధ్వంసం అయ్యింది. ఈ సమయంలో కారులో ఉన్న వారు స్వల్ప గాయాలతో బయట పడ్డారు. గుత్తి -గుత్తి ఆర్ఎస్ మార్గంలో రెండు ఆటోలు ఢీ కొని సురేష్ అనే ఆటో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డాడు. గుత్తి ఆర్ఎస్ రోడ్డులో బైక్ ఢీ కొని గుత్తి ఆర్ఎస్‌కు చెందిన లక్ష్మమ్మ అనే మహిళ తీవ్రంగా గాయపడింది. అదే రోజు గాంధీ చౌక్ వద్ద కారును వెనుక నుంచి లారీ ఢీకొన్న ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో కారు వెనుక భాగం ధ్వంసం అయ్యింది. గాంధీ సర్కిల్‌లో ఇలా రోజూ ఏదో ఒక ప్రమాదం జరుగుతూనే ఉంది.

ప్రమాదాలకు నిలయంగా గాంధీ కూడలి

గుత్తిలో ట్రాఫిక్‌జామ్‌తో ప్రజల ఇక్కట్లు

నిత్యం ట్రాఫిక్ సమస్యే..



గుత్తి పట్టణంలోని గాంధీ కూడలిలో ప్రతినిత్యం ట్రాఫిక్ జామ్ అవుతోంది. వాహనాల రద్దీతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్డు ప్రమాదాలూ జరుగుతున్నాయి. దీని నివారణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.

నిజాముద్దీన్, సామాజిక కార్యకర్త, గుత్తి.

అంకోలా-కృష్ణపట్నం పనులు పూర్తి చేయాలి



8 ఏళ్ల క్రితం కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన అంకోలా - కష్ణపట్నం జాతీయ రహదారి పనులు అసంతప్తిగా నిలిచిపోయాయి. ఫోర్ వే లేకపోవడతో భారీ వాహనాలు, కంటైనర్లు గుత్తి పట్టణం మీదగా వెళ్లడండతో గాంధీ కూడలిలో తరచూ ట్రాఫిక్ జామ్ అవుతోంది. ప్రజా ప్రతినిధులు, అధికారులు స్పందించి 67 వ జాతీయ రహదారి పనులు పూర్తి చేసి ట్రాఫిక్ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.

బి.అహోబిలేసు,ఉపాధ్యాయుడు, గుత్తి.



గుత్తిలో స్తంభించిన ట్రాఫిక్



స్టేషన్‌లో రికార్డులను పరిశీలిస్తున్న డీస్పీ శ్రీనివాసులు

గ్యాంబ్లింగ్ కట్టడికి చర్యలు : డీఎస్పీ

అమరాపురం : స్థానిక పోలీస్ స్టేషన్‌ను బుధవారం పెనుకొండ డీఎస్పీ ఎ.శ్రీనివాసులు సంద ర్శించి రికార్డులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ స్టేషన్ పరిధిలో మట్కా, పేకాట, కర్నాటక మద్యం, మొబైల్ గ్యాంబ్లింగ్, తదితర అసాంఘిక కార్యకలాపాలను అణిచివేసేందుకు స్పెషల్ టీంను ఏర్పాటు చేస్తామని తెలిపారు. అనంతరం కేసుల పురోగతి, తదితర వివరాలను అడిగి తెలుసు కున్నారు. అనంతరం డీఎస్పీ స్థానిక సిద్దేశ్వరస్వామి ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. డీఎస్పీ వెంట సిఐలు రాజకుమార్, మనోహర్, ఎఎస్ఐ రామాంజనేయులు, పోలీస్ సిబ్బంది ఉన్నారు.



వంట గదిని పరిశీలిస్తున్న జడ్జి కంపల్లె శైలజ

కెజిబివి తనిఖీ

లేపాక్షి : స్థానిక కెజిబివితో పాటు కళాశాలను బుధవారం హిందూపురం సెకండ్ అడిషనల్ జిల్లా సెషన్స్ జడ్జి కంపల్లె శైలజ సందర్శించారు. పాఠశాల, కళాశాలల ప్రాంగణం లో మౌలిక సదుపాయాలపై ఆరా తీశారు. కాసేపు విద్యార్థినులతో మాట్లాడారు. జడ్జి వెంట తహశీల్దార్ సౌజన్యలక్ష్మి, ఎస్ఒ నీలిమ, ఎస్ఐ గోపి, విఆర్ఒ రమేష్ బాబు ఉన్నారు.

సచివాలయానికి సిఎం, డిప్యూటీ సిఎం చిత్రపటాలు అందజేత

గుడిబండ : మండలంలోని దేవరహట్టి గ్రామ సచివాలయానికి బుధవారం సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ చిత్రపటాలను అందజేసినట్లు మండల జనసేన పార్టీ అధ్యక్షులు మంజునాథ్ తెలిపారు. కార్యక్రమంలో నగేష్, శ్రీధర్, జనసేన, టిడిపి నాయకులు పాల్గొన్నారు.



చిత్రపటాలు అందజేస్తున్న జనసేన నాయకులు

‘శ్రీరామిరెడ్డి’ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్

ప్రజాశక్తి -పెనుకొండ టౌన్

హిందూపురం శ్రీరామిరెడ్డి వాటర్ వర్క్సులో తొలగించిన ముగ్గురు కార్మికులను తక్షణమే విధుల్లోకి తీసుకోవా లని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలో డిప్యూటీ తహశీల్దార్ గిరికి వినతిపత్రం అందజేశారు. సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, శ్రీరామిరెడ్డి వాటర్ సప్లై స్కీం వర్కర్స్ యూనియన్ నాయకులు మాట్లాడుతూ హిందూపురం డివిజన్ పరిధిలో సుమారు 53 మంది కార్మికులు 14 ఏళ్లుగా పనిచేస్తూ ప్రజలకు రక్షిత తాగు నీరు సరఫరా చేస్తున్నారన్నారు. 5 నెలల జీతాలతో పాటు మార్చి 2022 నుంచి జులై 2024 వరకూ(29 నెలలు) పిఎఫ్ బకాయి చెల్లించాలని, కొందరు కార్మికులకు 32 నెలల పిఎఫ్ బకాయిలు చెల్లించాల్సి ఉందన్నారు. 2016లో ఈఎస్ఐ ఖాతాలను తెరిచారు కానీ ఇంతవరకూ కొనసాగించలేదని, ఈఎస్ఐను వెంటనే పున:ప్రారంభించాలని కాంట్రాక్టర్ గోవర్ధన్‌రెడ్డిని కోరినా ఫలితం లేదన్నారు. ప్రధానంగా రాష్ట్రంలో ఎన్‌డిఎ(కూటమి) ప్రభుత్వం ఏర్పడిన తర్వాత వర్కర్లను తొలగించారని, వారిని తక్షణమే విధుల్లోకి తీసుకోవాలని, కార్మికులపై జరుగుతున్న రాజకీయ వేధింపులను ఆపాలని కోరారు. సూపర్వైజర్ బసవరెడ్డి కార్మికులను అన్ని విధాలుగా వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా ఉన్నతాధికారులు స్పందించి బకాయి వేతనాలు, పిఎఫ్ చెల్లించాలని, ఈఎస్ఐ అమలు చేయాలని, విధుల నుంచి తొలగించిన ముగ్గురు కార్మికులను విధుల్లోకి తీసుకో వాలని కార్మికులు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో శ్రీరామిరెడ్డి వాటర్ సప్లై స్కీం వర్కర్స్ యూనియన్ నాయకులు సోమశేఖర్, మురళి, బాలకృష్ణ, మంజు, తదితరులు పాల్గొన్నారు.



డిప్యూటీ తహశీల్దార్ గిరికి వినతిపత్రం ఇస్తున్న సిఐటియు నాయకులు

స్వాతంత్ర్యోద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం : మంత్రి

ప్రజాశక్తి-పెనుకొండ

స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తిని కొనసాగిద్దాం.. భిన్నత్వం లో ఏకత్వాన్ని చాటుదాం అని బిసి సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత పిలుపునిచ్చారు. మంత్రి బుధవారం పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో హర్ ఘర్ తిరంగ ర్యాలీని జాతీయ జెండా ఊపి ప్రారంభించగా తెలుగు తల్లి సర్కిల్, అంబేద్కర్ కూడలి మీదుగా ఎన్టీఆర్ సర్కిల్‌కు చేరుకుంది. అక్కడ విద్యార్థులతో మానవహారం ఏర్పాటు చేశారు. మంత్రి మాట్లాడుతూ 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశ వ్యాప్తంగా జరుగుతున్నా యన్నారు. స్వాతంత్ర్యం కోసం అనేక మంది వీరులు పోరాటాలు, త్యాగం చేసి బ్రిటీష్ పాలకుల పరిపాలన నుంచి దేశానికి విముక్తి కల్పించారన్నారు. ప్రతి భారతీయునిలో దేశ భక్తి పెంపొందించేలా హర్ ఘర్ తిరంగ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల నిస్వార్థ సేవలను స్మరించుకోవాలన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన హర్ ఘర్ తిరంగ కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా ప్రతి మండల కేంద్రం, గ్రామంలో వాడవాడలా జాతీయ జెండాను ఆవిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో అధికారులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



హర్ ఘర్ తిరంగ ర్యాలీలో జాతీయ జెండాతో మంత్రి సవిత

అంగన్వాడీ కేంద్రాల మరమ్మతులు చేపట్టాలి : సిఐటియు

ప్రజాశక్తి-పెనుకొండ టౌన్

శిథిలావస్థలో ఉన్న అంగన్వాడి కేంద్రాల మరమ్మతులు చేపట్టి, చిన్నారుల ప్రాణాలు కాపాడాలని సిఐటియు జిల్లా కార్యదర్శి రమేష్, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కార్యదర్శి బావమ్మ కోరారు. ఈ మేరకు బుధవారం సబ్ కలెక్టర్ అపూర్వ భరత్‌కు వినతిపత్రం సమర్పించారు. రమేష్ మాట్లాడుతూ పెనుకొండ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని పెనుకొండ, రొద్దం మండలాల్లో రెండు రోజుల నుంచి వర్షం కురుస్తుండడంతో అంగన్వాడీ కేంద్రాల కు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాల్లో పెచ్చులు ఊడి కిందకు పడుతున్నాయని, దీంతో చిన్నపిల్లలు ప్రాణభయంతో బయటకు పరుగులు తీస్తున్నారని తెలిపారు. తల్లిదండ్రులు అంగన్వాడీ కేంద్రాలకు చిన్న పిల్లలను పంపడానికి భయాందోళనకు గురవుతున్నారన్నారు. కొన్నేళ్లుగా ఈ పరిస్థితి ఉన్నా ఐసిడిఎస్ అధికారులు స్పందించకపోవడం దారుణమని వాపోయారు. కార్యక్రమంలో సిఐటియు మండల కన్వీనర్ బాబావలి, అంగన్వాడీ వర్కర్స్ యూనియన్ ప్రాజెక్ట్ కోశాధికారి మాబున్నీసా, సెక్టార్ లీడర్లు సావిత్రమ్మ, లక్ష్మీదేవి పాల్గొన్నారు.

స్పందించిన సబ్ కలెక్టర్



బీదనపల్లిలో అంగన్వాడీ భవనాన్ని పరిశీలిస్తున్న సబ్ కలెక్టర్ అపూర్వభరత్, అధికారులు

రొద్దం : సిఐటియు నాయకుల వినతిపై స్పందించిన సబ్ కలెక్టర్ అపూర్వ భరత్ మండలంలోని బీదనపల్లి, రొద్దం, కలిపి, దండేపల్లి, తదితర అంగన్వాడీ భవనాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ పూర్తిగా పాడైన భవనాలు, పాక్షికంగా దెబ్బతిన్న వాటికి మరమ్మతులు చేయడానికి వేర్వేరుగా ఎస్టిమేషన్లు పంపించాలని తహశీల్దార్‌ను ఆదేశించారు. సబ్‌కలెక్టర్ వెంట తహశీల్దార్ నాగేంద్ర, డిటి చంద్రశేఖర్, కంబాలపల్లి సర్పంచి మంజు, ఆయా పంచాయతీల వీఆర్వోలు ఉన్నారు.



ఎమ్మెల్యేలకు స్వాగతం పలుకుతున్న బల్లా సురేష్, పల్లవి దంపతులు

ఇంటింటికీ తాగునీటి కుళాయి : ఎమ్మెల్యే

మడకశిర : ఈ నెల 15 నుంచి సెప్టెంబర్ 15వ తేదీ వరకూ పట్టణంలోని ఎస్సీ కాలనీల్లో ప్రతి ఇంటికీ తాగునీటి కుళాయి ఏర్పాటు చేసే కార్యక్రమం చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తన వంతుగా కృషి చేయాలనే ఉద్దేశంతో ఈ బృహత్కర కార్యక్రమానికి శ్రీకారం చుట్టామని, ఈ కార్యక్రమాన్ని ఆగస్టు 15వ తేదీ నుంచి ప్రారంభిస్తు న్నామని తెలిపారు. నెల రోజుల్లో ఈ కార్యక్రమాన్ని పూర్తిచేసి ప్రతి ఇంటికీ తాగునీరు ఇస్తామని తెలిపారు. ముందుగా పట్టణంలోని ఎస్సీ కాలనీలను ఎన్నుకున్నామన్నారు. అనంతరం ఇతర గ్రామాలకు తాగునీటి సౌకర్యం కల్పిస్తామని తెలిపారు.

హోటల్ సప్తగిరి బల్లా వార్షికోత్సవంలో ఎమ్మెల్యే రాజు

అనంతపురం నగరంలోని సప్తగిరి సర్కిల్‌లో ఉన్న హోటల్ సప్తగిరి బల్లా 50వ వార్షికోత్సవంలో ఎమ్మెల్యే ఎంఎస్ రాజు అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వరప్రసాద్‌తో కలిసి పాల్గొ న్నారు. ముందుగా వారికి హోటల్ యజమని బల్లా సురేష్, బల్లా పల్లవి దంపతులు సాదరంగా స్వాగ తం పలికారు. ఈ 50 ఏళ్లలో ఈ హోటల్‌లో ఎంతో మంది రాజకీయ, సినీ ప్రముఖులు బస చేశారు. ఈ హోటల్ పేరు మీదుగానే ఇక్కడ సర్కిల్ ఏర్పడడం గమనార్హం. వీరు వ్యాపారపరంగా మరింత ముందుకెళ్లాలని ఎమ్మెల్యేలు ఆకాంక్షించారు.

కేరళ వరద బాధితులకు సాయమందించండి

సోమందేపల్లి : కేరళలో వరద బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం చేసి ఆదుకోవాలని సిపిఎం, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక సిపిఎం కార్యాలయంలో బుధవారం సిపిఎం మండల కార్యదర్శి రంగప్ప విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేరళ వరద బాధితుల సహాయార్థం గురువారం సిపిఎం, వ్యకాసం ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తామన్నారు. వ్యకాసం జిల్లా ప్రధాన కార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ దేశవ్యాప్తంగా అనేక ప్రాంతాల్లో ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు సాయం చేసి గుర్తింపు తెచ్చుకున్న సోమందేపల్లి వాసులు కేరళ వరద బాధితులకు సాయమందించాలని కోరారు. సమావేశంలో వెంకటేశులు, వ్యకాసం నాయకులు బెస్త క్రిష్టప్ప, తదితరులు పాల్గొన్నారు.

విరాళాల సేకరణ

పెనుకొండ : కేరళలోని వయనాడ్ వరద బాధితుల సహాయార్థం బుధవారం పట్టణంలో సిపిఎం ఆధ్వర్యంలో విరాళాలు సేకరించారు. నాయకులు పట్టణంలోని ప్రధాన వీధుల్లో తిరిగి వ్యాపారులు, ప్రజల నుంచి విరాళాలు సేకరించారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు హరి, రమేష్, బాబావలి, సిఐటియు నాయకులు మహబూబ్ బాషా, రాజారావు, ఆటో బాబా పాల్గొన్నారు.



పెనుకొండలో విరాళాలు సేకరిస్తున్న సిపిఎం నాయకులు

వేర్వేరు రోడ్డు ప్రమాదాల్లో ఇద్దరు మృతి



రోడ్డు ప్రమాదంలో మరణించిన నరేంద్ర

ముగ్గురికి గాయాలు

ప్రజాశక్తి-రొద్దం

పావగడ-పెనుకొండ ప్రధాన రహదారిపై ఆంధ్ర, కర్నాటక సరిహద్దులో బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందగా ఇద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. వివరాలు.. మండలంలోని పెద్దగువ్వలపల్లి గ్రామానికి చెందిన బెస్త రామాంజి(50) ఇంటి సామగ్రా తీసుకొచ్చేందుకు కుమారుడు కోటితో కలిసి ద్విచక్ర వాహనంపై పావగడ బయల్దేరాడు. అలాగే పాతర్లపల్లి గ్రామానికి చెందిన మద్దిలేటి పావగడ వైపు నుంచి ద్విచక్ర వాహనంపై వస్తూ వస్తూ ఆంధ్ర, కర్నాటక సరిహద్దులో ఒకరినొకరు బలంగా ఢీ కొన్నారు. ఈ ప్రమాదంలో రామాంజి అక్కడికక్కడే మృతి చెందాడు. కోటి, మద్దిలేటి తీవ్రంగా గాయపడగా పావగడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. కోటిని మెరుగైన చికిత్స కోసం బెంగళూరుకు తరలించారు. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి శంకరనారాయణ పెద్ద గువ్వలపల్లి గ్రామం వెళ్లి రామంజినప్ప మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఆయనతోపాటు వైసిపి మండల కన్వీ నర్ తిమ్మయ్య, వైస్ ఎంపిపి అంజనరెడ్డి, మారుతిరెడ్డి, రాజారెడ్డి, రవిశేఖర్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పెనుకొండ : శుభకార్యానికి వచ్చి దుస్తులు మార్చుకునేందుకు వెళ్తూ ప్రమాదానికి గురై యువకుడు మృతి చెందగా ఓ మహిళ గాయపడింది. కియా ఇండస్ట్రియల్ పోలీస్ స్టేషన్ ఎస్‌హెచ్ఒ నజీర్ తెలిపిన వివరాలు.. మండలంలోని గుట్టూరు గ్రామానికి చెందిన నరేంద్ర(30) పెద్దచెరువుకట్ట వెలసిన ఆంజనేయస్వామి ఆలయంలో బంధువుల వివాహానికి వచ్చాడు. బుధవారం ఉదయం దుస్తులు మార్చుకుని వచ్చేందుకు ద్విచక్ర వాహనంపై గుట్టూరుకు బయల్దేరాడు. హరిపురం వద్దకు రాగానే కురుబవాండ్లపల్లికి చెందిన పార్వతి 44వ జాతీయ రహదారి దాటుతుండగా వేగంగా ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో ఇద్దరు తీవ్రంగా గాయపడగా పెనుకొండ ప్రభుత్వాసుపత్రికి తరలిం చారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం ఇద్దరినీ అనంతపురం తరలించారు. మార్గమధ్యలో నరేంద్ర మతి చెందినట్లు ఎఎస్ఐ తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.



ప్రజాదర్బార్‌లో అర్జీదారులతో మాట్లాడుతున్న మంత్రి పయ్యావుల కేశవ్

సమస్యల పరిష్కారానికి "ప్రజాదర్బార్" మంత్రి పయ్యావుల కేశవ్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలియజేశారు. అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గహంలో బుధవారం ఉదయం ప్రజాదర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా మంత్రి కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్‌తో కలిసి ప్రజలు, నాయకుల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలోని రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. సమస్యల పరిష్కారం కోసం "ప్రజాదర్బార్" కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఇందులో వచ్చిన అర్జీలను సంబంధిత అధికారులకు పంపి వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో డిపిఒ ప్రభాకర్ రావు, హార్టికల్చర్ డిడి నరసింహారావు, ఏపీఎమ్ఐపి పీడీ రఘునాథరెడ్డి, ఏడీ ఫిరోజ్ ఖాన్‌తో పాటు వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, పాల్గొన్నారు.

సాధారణ స్థితికి చేరుతున్న వానలు

గుమ్మగట్టలో అత్యధికంగా 129 మిల్లీమీటర్లు - ఇంకా 15 మండలాల్లో వర్షాభావం

ప్రజాశక్తి-అనంతపురం ప్రతినిధి

జులై నెలతో పోలీస్తే వర్షాలు ఆగస్టులో కొంత మెరుగ్గా ఉన్నాయి. అనంతపురం జిల్లాలో 31 మండలాలకుగానూ 16 మండలాల్లో సాధారణ స్థాయిలో ఆగస్టులో వర్షాలు నమోదయ్యాయి. ప్రధానంగా బుధవారం నాడు రాయదుర్గం ప్రాంతంలో మంచి వర్షపాతం నమోదయింది. గుమ్మగట్టలో అత్యధికంగా 129 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. ఆ తరువాత రాయదుర్గంలో 75 మిల్లీమీటర్లు నమోదవగా డి.హీరేహాళ్‌లో 52 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. బ్రహ్మసముద్రంలో 50, మిల్లీమీటర్లు, విడపనకల్లులో 29.4 మిల్లీమీటర్లు, కుందుర్పిలో 26 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదయింది. రాయదర్గంలో పడిన వర్షంతో పట్టణంలో రోడ్లు జలమయం అయ్యాయి. వాగులు, వంకల్లోనూ నీరు ఉధృతంగా ప్రవహించింది. చాలాకాలం తరువాత జిల్లాలో ఈ మేరకు వర్షపాతం నమోదయింది.

సాధారణ స్థితికి చేరుతున్న వర్షాలు

ఖరీఫ్ ప్రారంభ నెల జూన్‌లో అనంతపురం జిల్లాలో అత్యధికంగా వర్షపాతం నమోదయింది. సాధారణం కంటే ఎక్కువగా వర్షం పడింది. జూన్ నెల సాధారణ వర్షపాతం 61 మిల్లీమీటర్లు అయితే పడింది 147.7 మిల్లీమీటర్లు పడింది. సాధారణం కంటే 142.1 శాతం అధికంగా పడింది. సీజన్ ప్రారంభంలోనే అత్యధిక వర్షపాతం పడటంతో రైతులు సంతోషించారు. పొలాలను సిద్ధం



బుధవారం కురిసిన వర్షానికి రాయదుర్గం పట్టణంలోని వారపు సంత మైదానం వద్ద కాలువలో ప్రవహిస్తున్న వర్షం నీరు

చేసుకుని దుక్కులు దన్నుకున్నారు.. విత్తనం వేసుకునేందుకు కీలకమైన జులై నెలలో పూర్తిగా వర్షభావం నెలకొంది. జులై నెల సాధారణ వర్షపాతం 63.9 మిల్లీమీటర్లు అయితే 24.4 మిల్లీమీటర్లు మాత్రమే పడింది. ఆధారణం కంటే 61.8 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. అన్ని మండలాల్లోనూ వర్షాభావ పరిస్థితులే నెలకుని ఉన్నాయి. దీంతో పంటల సాగు 30 శాతం కూడా దాటలేదు. ఈ ఏడాది ఆగస్టు నెల ప్రారంభంలోనూ ఇదే రకంగా ఉంటూ వచ్చినప్పటికీ ఈ వారంలో కొంత వర్షాలు అక్కడక్కడూ పడుతూ వస్తున్నాయి. దీంతో ఆగస్టులో ఇప్పటి వరకు 34.2మిల్లీమీటర్లు పడాల్సి ఉండగా 38.2 మిల్లీమీటర్లు నమోదయింది. సాధారణం కంటే 11 శాతం అధికంగానే పడింది. మండలాల వారీగా చూసినప్పుడు ఇంకా 15 మండలాల్లో వర్షాభావ పరిస్థితులే నెలకొని ఉన్నాయి. నార్పల మండలంలో అత్యల్ప వర్షపాతం ఆగస్టులో నమోదయింది. అక్కడ సాధారణ వర్షపాతం ఆగస్టు నెలలో ఇప్పటి వరకు 41 మిల్లీమీటర్లు పడాల్సి ఉంటే 0.8 మిల్లీమీటర్ల మాత్రమే పడింది సాధారణం కంటే 98 శాతం తక్కువ వర్షపాతం నమోదయింది. ఆ తరువాత తాడిపత్రిలో 88 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది.

వర్షమెచ్చిన చోట ప్రత్యామ్నాయానికి ఏర్పాట్లు

పదును అయిన చోట ప్రధాన పంట అయిన వేరుశనగ కాకుండా ప్రత్యామ్నాయ పంటల సాగుకు రైతులు సమయత్తం అవుతున్నారు. ప్రభుత్వం కూడా 80 శాతం సబ్సిడీతో ప్రత్యామ్నాయ విత్తనాల పంపిణీకి ఏర్పాటు చేపట్టింది. కొర్రలు, జొన్నలు, సజ్జలు, ఉలవ తదదితర పంటలను 80 శాతం సబ్సిడీతో పంపిణీ ప్రారంభించింది. దీని ద్వారానైనా ఖరీఫ్ సాగు కొంత వరకైనే పెరిగే అవకాశాలు కనిపిస్తున్నాయి.

రైతుపై ఎలుగుబంట్ల దాడి

ప్రజాశక్తి కళ్యాణదుర్గం

మండల పరిధిలోని ఉప్పువంక గ్రామానికి చెందిన రైతు పోతన్నపై బుధవారం వేకుజామున రెండు ఎలుగుబంట్లు దాడి చేశాయి. వ్యవసాయ పొలానికి వెళ్తున్న పోతున్నపై ఒక్కసారిగా రెండు ఎలుగుబంట్లు దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి. తల ముఖం మెడ భాగాలను కొరకడంతో బలమైన రక్తపు గాయాలు అయ్యాయి. అటుగా వెళుతున్న ప్రజలు గమనించి గట్టిగా కేకులు వేయడంతో ఎలుగుబంట్లు పారిపోయాయి. స్థానికులు వెంటనే గాయపడిన రైతును కళ్యాణదుర్గం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమంగా ఉండడంతో మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వాసుపత్రికి తీసుకెళ్లారు. ఎలుగుబంట దాడి విషయం తెలుసుకున్న అటవీ శాఖ అధికారులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. ఎలుగుబంట్ల బెడద నుంచి ప్రజలను రక్షించాలని ఉప్పొంక గ్రామస్తులు అటవీశాఖ అధికారులను కోరారు.

వన్యప్రాణుల నుంచి రక్షణ కల్పించండి : సిపిఎం

పొలం పనులకు వెళ్తున్న రైతులపై ఇటీవల వన్యప్రాణులు దాడులు చేస్తున్నాయని, వీటి నుంచి రక్షణ కల్పించేలా చర్యలు తీసుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ నాయకులు అచ్యుత్ ప్రసాద్ అటవీశాఖ అధికారులను కోరారు. బుధవారం నాడు అటవీ శాఖ రేంజర్ నౌషాద్‌ను కలిసి వినతిపత్రం అందించారు. ఇటీవల వన్యప్రాణులు జన సంచారం మధ్యలో సంచరిస్తూ భయభ్రాంతులకు గురి



ఎలుగు బంట్ల దాడిలో గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రైతు పోతన్న

చేస్తున్నాయని చెప్పారు. పార్వతి నగర్, విద్యానగర్, మంజునాథ థియేటర్, మారేంపల్లి కాలనీ తదితర ప్రాంతాల్లో చిరుతలు, ఎలుగుబంట్లు సంచరిస్తూ ప్రజలపై దాడి చేసిన ఘటనలు ఉన్నాయన్నారు. అటవీశాఖ అధికారులు స్పందించి జంతువులు జననివాసంలోకి రాకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. అడవి జంతువుల దాడిలో గాయపడిన వారికి అటవీ శాఖ నుంచి రావాల్సిన పరిహారాన్ని అందించాలన్నారు.

భైరసముద్రం చెరువుకు గండి

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండల పరిధిలోని భైరసముద్రం చెరువుకు గండిపడింది. దీంతో నీరు వృథాగా బయటకు వెళ్లిపోతోంది. సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ సుమతి, నాగిరెడ్డి పల్లి సర్పంచి సందీప్ భైరసముద్రం చెరువును పరిశీలించారు. తాత్కాలిక మరమ్మతుల్లో భాగంగా ఇసుక సంచులు వేసి జెసిబి ద్వారా మట్టి వేసి నీటి వృథాను తగ్గించారు. చెరువుకు గండి పడిన విషయాన్ని ఇరిగేషన్ డిఈ దామోదర్ ఏఈ మనోజ్ కుమార్, ఆనంద్‌లకు తెలిపారు. త్వరితగతిన గండిని పూడ్చి మరమ్మతులు చేపట్టాలని తహశీల్దార్ వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ లింగన్న, భైరసముద్రం ఆయకట్టు రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

'స్వాతంత్ర్య' వేడుకలకు సర్వం సిద్ధం



అనంతపురం పోలీసు పరేడ్‌గ్రౌండ్ నిర్వహించిన రిహార్సల్స్‌లో గౌరవవందనం స్వీకరిస్తున్న ఎస్పీ మురళీకృష్ణ

ఉమ్మడి జిల్లాలో ఏర్పాట్లు పూర్తి

ముస్తాబైన పరేడ్ మైదానాలు

జెండా ఆవిష్కరణ చేయనున్న మంత్రులు

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్
పుట్టపర్తి అర్బన్, పుట్టపర్తి రూరల్

అనంతపురం, శ్రీ సత్యసాయి జిల్లాల్లో 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణకు అధికారులు సర్వం సిద్ధం చేశారు. పోలీసు పరేడ్ మైదానాలను అందంగా ముస్తాబు చేశారు. మైదానాల చుట్టూ త్రివర్ణ పతాకాలతో అలంకరించారు. ఆయా జిల్లా కేంద్రాల్లో జరిగే వేడుకల్లో మంత్రులు జెండా ఆవిష్కరణ చేయనున్నారు. అనంతపురం జిల్లాలో ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జెండా ఆవిష్కరణ చేయనున్నారు.

సత్యసాయి జిల్లా కలెక్టర్, ఎస్పీల పరిశీలన

శ్రీసత్యసాయి జిల్లా పోలీస్ పెరేడ్ మైదానంలో 78,వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల నేపథ్యంలో పోలీస్ కవాతు రిహార్సల్స్‌ను కలెక్టర్ టిఎస్.చేతన్, ఎస్పీ వి.రత్న, అదనపు ఎస్పీ ఎన్.విష్ణులు పరిశీలించారు. రిహార్సల్స్‌లో భాగంగా ముందుగా సిబ్బంది నుంచి అదనపు ఎస్పీ గౌరవ వందనం స్వీకరించి, జాతీయ పతాకం ఎగురవేసే కార్యక్రమాన్ని పరిశీలించారు. అనంతరం కవాతు పరిశీలన, సాయుధ పోలీసు బలగాల పరేడ్ ప్రదర్శనను పరిశీలించారు. కవాతును నిర్వహించడంలో కొన్ని సూచనలు, మెళుకువలు పాటించాలని సూచించారు. జెండా వందనం, పోలీసు కవాతు నిర్వహించేప్పుడు తీసుకోవాల్సిన బందోబస్తు, భద్రతాపరమైన ఏర్పాట్లపై సూచనలు ఇచ్చారు. స్వాతంత్ర్య దినోత్సవ కవాతులో మరింత నూతన ఉత్సాహంతో నిర్వహించి వేడుకలను విజయవంతం చేయాలని దిశా నిర్దేశం చేశారు. వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత, సదుపాయాల్లో ఎలాంటి లోటుపాట్లు ఉండరాదన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీతో పాటు , ఎఆర్ డీఎస్పీ విజయ్ కుమార్, ఆర్ఐలు చంద్రశేఖర్, వలి, ఎస్ఐ కృష్ణమూర్తితో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.



సత్యసాయి పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో జాగిలంతో రిహార్సల్స్

లోటుపాట్లు లేకుండా వేడుకలు
కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ మురళీకృష్ణ

అనంతపురం పోలీస్ పరేడ్ మైదానంలో బుధవారం జరగనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఎలాంటి లోటుపాట్లు లేకుండా పూర్తి స్థాయిలో విజయ వంతం అయ్యేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్, ఎస్పీ మురళీకృష్ణలు అధికారులకు సూచించారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల భద్రత, బందోబస్తు "రియల్ టైం ఫుల్ డ్రెస్ పరేడ్ రిహార్సల్స్" తదితర వాటిని బుధవారం నాడు పరిశీలించారు. జాతీయ పతాక ఆవిష్కరణ, తదితర వేడుకలకు విచ్చేయనున్న ప్రముఖులు, స్వాతంత్ర్య సమర యోధుల కుటుంబాలు, ఉన్నతాధికారులు, ప్రజలకు కల్పించాల్సిన భద్రత, సౌకర్యాలపై ఎస్పీ సమీక్షించారు. వాహనాల పార్కింగ్ నిర్వహణపై అప్రమత్తంగా ఉండాలన్నారు.



రైతులను ఆర్థికంగా బలోపేతం చేయడమే లక్ష్యం

ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

కదిరి వ్యవసాయం మార్కెట్ యార్డులో వేరుశనగ పంటకు ఏ విధంగా మార్కెటింగ్ సౌకర్యం ఉంటుందో అదే విధంగా రైతులు పండిస్తున్న ప్రతి పంటకూ మార్కెటింగ్‌ను అందుబాటులోకి అన్నదాతలను ఆర్థికంగా బలోపేతం చేస్తామని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలిపారు. ప్రస్తుతం ఉన్న మార్కెట్ విధివిధానాల కన్నా భవిష్యత్తులో రైతులకు మేలు చేసే నిర్ణయాలు చేస్తామన్నారు. రైతు బాగుంటే రాజ్యం బాగుంటుందన్న అన్న నానుడిని నిజం చేస్తే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలన సాగిస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం పరంగా రైతులకు పూర్తిస్థాయిలో సహకారం ఉంటుందన్నారు. ఏ పంట పండించినా మార్కెట్ వద్దకు రైతులు తెచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలియజేశారు.

కళ్యాణదుర్గం ఆర్‌డిఒ కార్యాలయానికి ఐఎస్‌ఒ గుర్తింపు

ప్రజాశక్తి-కళ్యాణదుర్గం

అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా అన్ని రకాల సౌకర్యాలు కలిగి ఉన్న కళ్యాణదుర్గం ఆర్‌డిఒ కార్యాలయానికి ఐఎస్‌ఒ గుర్తింపు దక్కింది. ఐఎస్‌ఒ గుర్తింపు కోసం ఇటీవల ఆర్‌డిఒ రాణిసుష్మిత దరఖాస్తు సమర్పించారు. దీంతో ముందుగా ఐఎస్‌ఒ సంస్థ ప్రతినిధులు కార్యాలయాన్ని సందర్శించి ప్రీ ఆడిట్‌లో భాగంగా కార్యాలయంలో కొన్ని మార్పులు, చేర్పులు చేయాలని సిఫారసు చేశారు. ఐఎస్‌ఒ ప్రమాణాల మేరకు కార్యాలయంలో మార్పులు, చేర్పులు పూర్తి చేసిన తదుపరి ఐఎస్‌ఒ సంస్థ ప్రతినిధులు కార్యాలయాన్ని సందర్శించి సౌకర్యాలను పరిశీలించి ఐఎస్‌ఒ గుర్తింపు సర్టిఫికెట్ ప్రదానం చేశారు.

వేపులపర్తిలో వారపుసంత వేలం

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

మండలంలోని వేపులపర్తి గ్రామ సచివాలయంలో బుధవారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ వారాంతపు సంత వేలం నిర్వహించినట్లు ఈఓఆర్‌డి, కళ్యాణదుర్గం డిఎల్‌పిఒ వెంకట నాయుడు తెలిపారు. అదే గ్రామానికి చెందిన నారప్ప కుమారుడు ఆంజనేయులు రూ. 80,500 అధిక మొత్తంలో పాట పాడి వేలం సొంతం చేసుకున్నారు. వేలంలో పంచాయతీ కార్యదర్శి సత్యమ్మ, విఆర్‌ఒ మల్లికార్జున, గ్రామస్తులు వెంకటేశులు, తిమ్మప్ప, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పంటల సాగులో జాగ్రత్తలపై అవగాహన

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

పంటలు సాగు చేసిన రైతులు అధిక వర్షాలకు పంటలు దెబ్బ తినకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారి మహేంద్ర తెలిపారు. ఖరీఫ్-2024 సీజన్‌లో రాయదుర్గం మండలంలో 5,684 హెక్టార్లలో వేరుశనగ, 302 హెక్టార్లలో మొక్కజొన్న, 190 హెక్టార్ల లో పత్తి సాగైందన్నారు. రైతులు జాగ్రత్తలు పాటించి పంటలను కాపాడుకోవాలని ఎఒ సూచించారు.

కర్ణాటక మద్యం స్వాధీనం

ప్రజాశక్తి-లేపాక్షి

ఎస్‌ఐ గోపి ఆధ్వర్యంలో బుధవారం తెల్లవారుజామున లేపాక్షి గ్రామ శివారులో చలపతి షెడ్డు వద్ద వాహనాలు తనిఖీ నిర్వహించారు. ఆ సమయంలో రెండు ద్విచక్ర వాహనాలను పట్టుకొని నలుగురు వ్యక్తులను అరెస్ట్ చేసి వారి నుంచి 1392 హైవార్డ్స్ విస్కీ, 90 టెట్రా ప్యాకెట్లను స్వాధీనం చేసుకున్నారు. పట్టుబడిన నలుగురు కల్లూరు గ్రామానికి చెందినవారు. వీరిపై కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపినట్లు ఎస్‌ఐ తెలిపారు.

గ్రామాభివృద్ధే లక్ష్యంగా పని చేయాలి

ప్రజాశక్తి-అమరాపురం

సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేయాలని ఇన్‌ఛార్జి ఎంపిడిఒ భాస్కర్, ఈఓఆర్‌డి నాగముని సూచించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో మూడు రోజులుగా గ్రామ పంచాయతీల అభివృద్ధి ప్రణాళికలు-2024-25' అంశంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. ఎంపిడిఒ మాట్లాడుతూ గ్రామ పంచాయతీకి వస్తున్న పన్నులు, ఆదాయ వనరులు, 15వ ఆర్థిక సంఘం నిధులు ఎలా ఉపయోగించుకోవాలో వివరించారు. తాగునీరు, పారిశుధ్యం, వీధి లైట్లు, తదితర సౌకర్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. స్థానిక నాయకుల సహకారంతో పంచాయతీ అభివృద్ధికి కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, సర్పంచులు, డిజిటల్ అసిస్టెంట్లు,అధికారులు, పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఇన్‌ఛార్జి ఎంపిడిఒ భాస్కర్

తుంగభద్ర డ్యాం గేటు మరమ్మతులు చేయాలి

ప్రజాశక్తి-బొమ్మనహాల్

సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు

మూడు రాష్ట్రాలకు ప్రధాన నీటి వనరు అయిన కర్నాటకలోని తుంగభద్ర డ్యాం 9వ గేట్ మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు డిమాండ్ చేశారు. బొమ్మనహాల్‌లో బుధవారం ఓబులు విలేకరుల సమావేశంలో మాట్లాడారు. దేశ చరిత్రలో జలాశయా లు, డ్యాంలు ఇలాంటి దుస్థితికి రావడానికి కేంద్ర ప్రభుత్వమే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. బిజెపి ప్రభుత్వానికి రాజకీయాలపై ఉన్న ప్రేమ జలాశయాలను పరిరక్షించడంపై లేదన్నారు. వర్షం నీటిని వినియోగించి కరువు ప్రాంతాలకు సాగునీరు అందించడంలో ఎందుకు చొరవ చూపడం లేదని మోడీ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రజల సంరక్షణతో పాటు అవసరం మేరకు తాగు, సాగునీరు అందించ చాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. రాష్ట్ర రాజకీయాలు, సిఎంలు మార్చడంపై ఉన్న శ్రద్ధ జలాశయాలపై ఎందుకు లేదని కేంద్రాన్ని ప్రశ్నించారు. మూడు రాష్ట్రాలకు సాగు, తాగునీరు అందించే జలాశయంపై కేంద్ర ట్రిబ్యునల్ నిర్లక్ష్యం వల్ల నేడు జలాశయంలో సుమారు 30 నుంచి 40 టిఎంసిలు వృథా అవుతున్నాయన్నారు. వర్షం ద్వారా ప్రకృతి ఇచ్చిన నీటిని ఉపయోగించుకోవడంలో ప్రభుత్వాలు విఫలం కావడం వల్ల ప్రజలు తరచూ కరువు కాటకాలతో అల్లాడుతున్నారన్నారు. ఇకనైనా ప్రభుత్వాలు, అధికారులు మరమ్మతుల పేరుతో కాలయాపన చేయకుండా యుద్ధప్రాతిపదికన నీటి వృథాను అరికట్టాలన్నారు. కరువు ప్రాంతాలైన అనంతపురం, కర్నూల్ జిల్లాలకు తుంగభద్ర నీటిని సకాలంలో అందించాలని డిమాండ్ చేశారు. అలాగే ప్రభుత్వాలు అప్రమత్తమై జలాశయాల పరిరక్షణకు ప్రత్యేక కమిటీలను వేసి వాటిని పరిరక్షణ చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆయనతో పాటు శివరామిరెడ్డి వాటర్ వెల్స్ మెంబర్లు రాము, శివ, మంజునాథ, సిఐటియు నాయకులు ఉన్నారు



విలేకరులతో మాట్లాడుతున్న సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఓబులు



విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేస్తున్న రాజ్‌కుమార్, నబిసాబ్

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

బొమ్మనహాల్ : స్థానిక జడ్పీ హైస్కూల్‌లో బుధవారం విద్యార్థులకు హెచ్‌ఎం రాజ్‌కుమార్, ఎస్‌ఎంసి ఛైర్మన్ నబిసాబ్ దుస్తులు పంపిణీ చేశారు. నబి మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదవాలని, అప్పుడే పాఠశాల, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు మంచి పేరు వస్తుందన్నారు.

నర్సరీలకు లైసెన్స్, రిజిస్ట్రేషన్ తప్పనిసరి

ప్రజాశక్తి-రాయదుర్గం రూరల్

కళ్యాణదుర్గం డివిజన్ పరిధిలోని నర్సరీ నిర్వాహకులు నర్సరీ లైసెన్స్, రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఉద్యానశాఖ అధికారి మౌనిక సూచించారు. నర్సరీ యజమానులు విత్తనాలు కొనుగోలు చేసినప్పుడు విత్తనాల ప్యాకెట్ మీద విత్తన రకం, లాట్ నెంబరు, కంపెనీ విత్తన లేబుల్ చూసి నాణ్యమైన విత్తనాలు కొనుగోలు చేయాలన్నారు. విత్తనాలు కొన్న ఒరిజినల్ రసీదును నర్సరీ రిజిస్టర్‌లో నమోదు చేయించాలన్నారు. ఎవరైనా నాసిరకం కూరగాయల నారును విక్రయించినా, అధిక ధరకు అమ్మినా సదరు నర్సరీ యాజమాన్యంపై కఠిన చర్యలు తప్పవన్నారు. కొత్తగా షెడ్ నెట్ నర్సరీలు ఏర్పాటు చేసుకునే వారు రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇకపై లైసెన్స్ లేకుండా కూరగాయల నారు విక్రయించే నర్సరీ యాజమాన్యంపై చర్యలు తప్పవని హెచ్చరించారు.

కుందుర్పి టిడిపిలో ఎర్రగుంట ఆనంద్ ప్రత్యేక ముద్ర

పార్టీ నిర్ణయమే శిరోధార్యంగా సేవలు

ప్రజాశక్తి-కుందుర్పి

కుందుర్పి మండలంలో ఎర్రగుంట ఆనంద్ తనదైన శైలిలో తెలుగుదేశం పార్టీకి సేవలు అందిస్తూ ప్రత్యేక ముద్ర వేసుకున్నారు. పార్టీనే నమ్ముకొని అధిష్టానం నిర్ణయమే శిరోధార్యంగా భావించి కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి బరిలో ఉన్న అభ్యర్థుల విజయంలో రిటైర్డ్ ఉపాధ్యాయుడు తిమ్మప్ప కుటుంబం కీలక పాత్ర పోషిస్తుందని చెప్పవచ్చు. తిమ్మప్ప కుటుంబానికి చెందిన ఆనంద్ 25 ఏళ్లుగా టిడిపి అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా పార్టీనే నమ్ముకొని ఉన్నారు. ఈ విషయం పార్టీ పెద్దలందరికీ తెలిసినా ఇంతవరకూ ఆనంద్ కుటుంబానికి పార్టీ తరపున తగిన గుర్తింపు లభించలేదన్న వాదన స్థానికంగా బలంగా వినిపిస్తోంది. గతంలో ఆనంద్‌కు మండల కన్వీనర్ పదవి వచ్చినట్లే ఇచ్చి ఆఖరి నిమిషంలో మొండి చేయి చూపినా ఆనంద్ నిరుత్సాహపడలేదు. ప్రతి ఎన్నికలో మండలంలో పార్టీ అభ్యున్నతి, అభ్యర్థుల విజయానికి శక్తిం వంచన లేకుండా పని చేస్తున్నారు. గతంలో కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి టిడిపి అభ్యర్థులుగా నిలిచిన బిసి గోవిందప్ప, శారదంబ, హనుమంత రాయ చౌదరి, ప్రస్తుత ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు విజయం కోసం చిత్తశుద్ధితో పని చేశారు. 2024 ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి అభ్యర్థులు భారీ విజయం సాధించడంతో కూటమి ప్రభుత్వం ఏర్పాటైంది. ఈ విజయం కార్యకర్తల కృషి వల్లే సాధ్యమైందని టిడిపి పార్టీ నాయకులు చెబుతున్నారు. కావున పార్టీ కోసం నిస్వార్థంగా పని చేసిన, చేస్తున్న రిటైర్డ్ టీచర్ తిమ్మప్ప కుటుంబం సేవలను టిడిపి అధిష్టానం గుర్తించి సముచిత స్థానం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానిక టిడిపి శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నాయి.





ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న విద్యార్థులు

ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండా ప్రదర్శన

ప్రజాశక్తి-రాయదుర్గం

భారత దేశ స్వాతంత్ర్యోద్యమ అమరవీరులను స్మరించుకుంటూ పట్టణంలో బుధవారం భారత విద్యార్థి సమాఖ్య(ఎస్‌ఎఫ్‌ఐ) ఆధ్వర్యంలో భారీ జాతీయ జెండాతో ర్యాలీ నిర్వహించారు. దాదాపు 3వేల మంది విద్యార్థులు 1000 అడుగుల పొడవైన జాతీయ జెండాను పురవీధుల్లో ప్రదర్శించారు. ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు బంగి శివ నాయకత్వంలో స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల వద్ద ప్రారంభమైన ర్యాలీ లక్ష్మీ బజార్ మీదుగా వినాయక కూడలి వరకు కొనసాగింది. బంగి శివ మాట్లాడుతూ దేశంలో భిన్న మతాలు, సంప్రదాయాలు ఉన్నా భిన్నత్వంలో ఏకత్వంగా భావించే గొప్ప దేశం మనది అన్నారు. ఇలాంటి దేశంలో స్వాతంత్ర్యం సిద్ధించి 78వ ఏడాదిలోకి అడుగుపెడుతున్న సందర్భంగా విద్యార్థుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని నింపేందుకు ర్యాలీ చేపట్టామన్నారు. ర్యాలీలో సెయింట్ థామస్ పాఠశాల, వెంకటేశ్వర జూనియర్ కళాశాల, ప్రభుత్వ బాలికల, బాలుర జూనియర్ కళాశాలలు, ఆదర్శ పాఠశాలలకు చెందిన 3వేల మంది విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ నాయ కులు గౌతమ్, అరవింద్, ఆదర్శ, వలి, అనిల్, ఖలీల్, ఇర్ఫాన్, హనుమంతు పాల్గొన్నారు.

పెనుకొండ డివిజన్‌లో వర్షం

పెనుకొండ : పెనుకొండ డివిజన్‌లోని పలు మండలాల్లో మంగళవారం రాత్రి వర్షం కురిసింది. అత్యధికంగా అమరాపురంలో 61.4 మి.మీ, అత్యల్పంగా పరిగిలో 3.4 మి.మీ వర్షపాతం నమోదైనట్లు డిఎస్‌ఒ సుబ్రహ్మణ్యం తెలిపారు. రెవెన్యూ డివిజన్ పరిధిలోని పలు మండలాల్లో నమోదైన వర్షపాతం వివరాలు.. రొద్దం-13.0, మడకశిర-9.8, గుడిబండ-37.6, రొళ్ల-48.4, అగళి-14.4, పెనుకొండ -3.8, సోమందేపల్లి-32.4మి.మీ.

రేషన్ బియ్యం పట్టివేత

డి.హీరేహాళ్ : మండలంలోని సోమలాపురం గ్రామ శివారులో బుధవారం 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ గురుప్రసాద్ తెలిపారు. మడకహళ్లి గ్రామానికి చెందిన ఓబన్న, బొమ్మదేవరపల్లి గ్రామానికి చెందిన సురేష్ ఇద్దరూ కలిసి సోమలాపురం, చెర్లోపల్లి, నాగలాపురం చుట్టుపక్కల గ్రామాల్లో రేషన్ బియ్యాన్ని కొనుగోలు చేసి అక్రమంగా కర్నాటకలోని చెల్లికెర పట్టణానికి తరలిస్తుండగా పట్టుకున్నారు.



పట్టుబడిన రేషన్ బియ్యం

రాయదుర్గంలో భారీ వర్షం..

ప్రజాశక్తి-రాయదుర్గం

పట్టణంలో బుధవారం తెల్లవారుజామున భారీ వర్షం కురవడంతో 75.6 మిల్లీమీటర్ల వర్ష పాతం నమోదైంది. ఆగస్టు నెల సగటు వర్షపాతం 24.6 మిల్లీమీటర్లు కాగా ఇప్పటి వరకూ 84.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. స్థానిక లక్ష్మీ బజార్‌లోని వర్షిని ప్యారడైజ్ లాడ్జి వెనుక భాగంలో ఓ విద్యుత్ స్తంభం విరిగి ఎదురుగా ఉన్న ఇంటి ప్రహరీ గేటుపై పడింది. దీంతో పట్టణంలో సుమారు నాలుగు, ఐదు గంటల పాటు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. రాత్రి కురిసిన భారీ వర్షానికి పట్టణంలో ప్రధాన కాలువలు వర్షం నీటితో నిండుగా ప్రవహించాయి. కొలిమివీధి, రామస్వామి వీధిలో కొద్దిసేపు వర్షం నీరు రోడ్డుపై నిలిచింది. అయితే ఇటీవల మున్సిపల్ సిబ్బంది మురికి కాలువల్లో పూడిక తొలగించడం వల్ల ముంపు ప్రభావం పెద్దగా కనిపించలేదు. ఇక గుమ్మఘట్టలో 129.2 మిల్లీమీటర్ల అత్యధిక వర్షపాతం నమోదు కాగా, డి.హీరేహాళ్‌లో 52, కణేకల్లులో 9, బొమ్మనహాల్‌లో 7.2 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది.



రామస్వామి వీధిలో నిలిచిన వర్షం నీరు



ఇంటి గేట్‌పై విరిగిపడిన విద్యుత్ స్తంభం





పుట్టపర్తి, కొత్తచెరువులో విరాళాలు సేకరిస్తున్న నాయకులు

వయనాడ్ బాధితులకు సిఐటియు విరాళాల సేకరణ

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

వయనాడ్ వరద బాధితుల సహాయార్థమై పట్టణంలో సిఐటియు ఆధ్వర్యంలో నాయకులు విరాళాలు సేకరించారు. బుధవారం మున్సిపల్ కార్యాలయం నుంచి విద్య గిరి వరకు విరాళాలు సేకరించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ విరాళం ఇచ్చిన ప్రతి రూపాయి బాధితులకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. జిల్లావ్యాప్తంగా సిఐటియు ఆధ్వర్యంలో విరాళాలు సేకరిస్తోందన్నారు. ఈ విపత్కర పరిస్థితులలో బాధితులకు అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ మొత్తాన్ని కేరళ ముఖ్యమంత్రి సహాయ నిధికి పంపుతామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు పైపల్లి గంగాధర్, పెడపల్లి బాబా, భవన నిర్మాణ కార్మికులు సుధాకర్, రమేష్, మున్సిపల్ కార్మికులు నాగార్జున, రామయ్య, పెద్దన్న, సత్య సాయి నీటి సరఫరా యూనియన్ నాయకులు మధు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కదిరి టౌన్ : వయనాడ్ బాధితులకు సిఐటియు, అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సంయుక్తంగా బుధవారం కదిరి పట్టణంలో ప్రజల నుండి విరాళాలు సేకరించాచి. కేరళ వరద బాధితుల కోసం 10,240 రూపాయలు వసూలు అయిందని నాయకులు తెలిపారు.. ఈ మొత్తాన్ని కేరళ సిఎం రిలీఫ్ ఫండ్ కు జమ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు జగన్మోహన్, ముస్తాక్, కృష్ణనాయక్, అంగన్వాడీ యూనియన్ నాయకులు మాబున్నిసా, సుజాత, భాగ్యమ్మ, ఈశ్వరమ్మ ఎస్ఎఫ్ఐ నాయకులు బాబ్జాన్ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయం

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

శాంతిభద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామని పట్టణ అర్బన్ సిఐ సునీత అన్నారు. ఈమేరకు ఆమె బుధవారం పట్టణ సిఐగా బాధ్యతలు చేపట్టారు. గతంలో ఇక్కడ పనిచేసిన సిఐ కొండారెడ్డి అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లికి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో సిఐ సునీత అనంతపురం పి టి సి నుంచి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తామన్నారు. ముఖ్యంగా సత్య సాయి సమాధి దర్శించుకోవడానికి దేశ విదేశీ భక్తులు, వివిఐపిలు వస్తుంటారని వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకుంటామని అన్నారు. ట్రాఫిక్ నియంత్రణతో పాటు ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు చేపడతామన్నారు. సిబ్బంది ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రజల సహకారంతో ఎటువంటి సంఘటనలు జరగకుండా నిఘా పెడతామన్నారు.



బాధ్యతలు స్వీకరిస్తున్న సిఐ సునీత

విద్యా సామగ్రి పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి రూరల్

మండల పరిధిలోని యనమల పల్లి ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు శ్రీ వాణి బ్లోసం సంస్థ ఆధ్వర్యంలో విద్యా సామాగ్రిని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పెన్నులు పలకలు,నోటు పుస్తకాలు, పెన్సిల్లు, జామెట్రీ బాక్సులు తదితర వస్తువులతో కూడిన కిట్టును విద్యార్థులకు అందజేసినట్లు శ్రీ వాణి శ్రీనివాస్ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సత్యసాయి విదేశీ భక్తులు లలిత జవహర్లాల్, హనుమాన్ సుగుణ, యనమలపల్లి ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శకుంతల బాయి, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంటింటా జెండా ఎగురవేయాలి

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురష్కరించుకుని జాతి సమైఖ్యతను చాటుతూ ప్రతి ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని నాయకులు హరీశ్ పేర్కొన్నారు. బుధవారం హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా పట్టణంలోని ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులతో కలిసి ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అంబటిసతీశ్, జింకాచంద్రశేఖర్, గిర్రాజు నగేశ్, సాకే ఓబుళేశు గుండాపుల్లయ్య, గొట్లూరుచంద్ర, నబీరసూల్, చంద్రమహేశ్ తదితరులు పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పట్టణంలో రజిని హెల్పింగ్ హాండ్స్ ట్రస్ట్, రక్త బంధం ట్రస్ట్ ఆధ్వర్యంలో బుధవారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా దాదాపు 30 మంది యువకులు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్, గీత నగర్ వార్డ్ కౌన్సిలర్ కేత లోకేష్, జయ ప్రకాష్, ఉదయ్ కుమార్, చంద్రశేఖర్, శంకర బ్లడ్ బ్యాంక్ సిబ్బంది అశోక్, విజయ్‌కుమార్, రవి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన శిక్షణ

ప్రజాశక్తి - గాండ్లపెంట

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మూడు రోజులపాటు సర్పంచులు పంచాయతీ కార్యదర్శులకు ఇచ్చిన శిక్షణ కార్యక్రమం గురువారంతో ముగిసినట్లు ఎంపీడీవో కె. రామానాయక్, ఈవోఆర్డీ అనిత తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి తీసుకోవాల్సిన చర్యలపై వారికి ఈమూడు రోజుల పాటు అవగాహన కల్పించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శంకర్, బాషా, ఓబులమ్మ, సర్పంచులు సుధాకర్, రహమతుల్లా తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు పనులకు భూమిపూజ

ప్రజాశక్తి - గాండ్లపెంట

కదిరి - రాయచోటి రోడ్డు నిర్మాణ పనులు ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ బుధవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం రోడ్డు పనులు ప్రారంభించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ సి కొండయ్య, మాజీ సర్పంచి బి. ప్రసాద్, వెంకటేష్, ఆనంద్, కేశవరెడ్డి, దాసిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

వైద్య సిబ్బంది నిరసన

ప్రజాశక్తి - చిలమత్తూరు

కోల్‌కతాలో వైద్య విద్యార్థి హత్య ఘటనకు నిరసనగా మండల కేంద్రంలోని వైద్య సిబ్బంది బుధవారం నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. వైద్యుల భద్రతపై తీవ్ర ప్రశ్నలు వెల్లువెత్తుతున్న వేళ, తాము ప్రభుత్వ వైద్యులుగా నిరసన తెలియజేస్తున్నామని వైద్యులు రామకృష్ణ తెలిపారు. ఇటీవలి కాలంలో వైద్యులపై జరుగుతున్న దాడులు, హింసాత్మక చర్యలు కలవరపెడుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమం లో వైద్యులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



నిరసన వ్యక్తం చేస్తున్న వైద్యులు, సిబ్బంది



విద్యార్థులు, అధ్యాపకులతో పర్యావరణ వేత్త


పర్యావరణాన్ని పరిరక్షిద్దాం

ప్రజాశక్తి - కొత్తచెరువు

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు తెలిపారు. స్థానికసత్యసాయి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పర్యావరణ విశిష్టతపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే అనంతపురం జిల్లా కరువులో రెండో స్థానంలో ఉందన్నారు. అలాంటి జిల్లాలో మొక్కలను పెంచి పచ్చదనం అభివృద్ధికి విద్యార్థులు పాటుపడాలన్నారు. కళాశాల పాఠశాలలో ప్రభుత్వ కార్యాలయాల వద్ద మొక్కలను నాటి వాటిని సంరక్షణ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జ్యోతిర్లత, అధ్యాపకులు చంద్రమౌళి, రవీందర్ రెడ్డి, దామోదర్ విద్యార్థులు పాల్గొన్నారు

చేనేత డిజైనర్ నాగరాజుకు అరుదైన అవకాశం

గవర్నర్ విందుకు ఆహ్వానం



తనకు వచ్చిన ఆహ్వానపత్రాన్ని చూపుతున్న నాగరాజు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరానికి చెందిన ప్రముఖ చేనేత డిజైనర్ నాగరాజుకు అరుదైన అవకాశం లభించింది. రాష్ట్ర గవర్నర్ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా ఏర్పాటుచేసిన విందుకు హాజరు కావాల్సిందిగా డిజైనర్ నాగరాజుకు ఆహ్వానం అందింది. ఈ ఆహ్వానాన్ని ఆర్డీవో వెంకటశివరామిరెడ్డి ద్వారా డిజైనర్ నాగరాజు అందుకున్నారు. డిజైనర్ నాగరాజు చేనేత డిజైనింగ్‌లో విశేష ప్రతిభను చాటుకున్నాడు. పట్టుచీరల పైనే కాకుండా దేశనాయకులు, ప్రముఖ రాజకీయనాయకుల ప్రతిమలను కూడా పట్టువస్త్రంపై తయారు చేస్తూ తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. వివిధ దేవాలయాల్లో జరిగే ఉత్సవాలకు సైతం ఆయా దేవాలయాల్లోని స్వామి వారి ప్రతిమలను డిజైన్ చేశారు. ప్రధానమన్త్రి, ముఖ్యమంత్రి వంటి సెలబ్రేటీల ప్రతిమలను తయారుచేశారు. డిజైనింగ్‌లో ప్రత్యేకత చాటుతున్న నాగరాజును గుర్తించి గవర్నర్ గురువారం నిర్వహించే విందుకు ఆహ్వానం పంపారు. దీంతో నాగరాజు మాట్లాడుతూ గవర్నరే తనను గుర్తించి ఆహ్వానించడం మరచిపోలేని అనుభూతి అన్నారు. ఈ విందుకు హాజరై చేనేత ప్రాసస్త్యాన్ని, ఈ రంగం ఎదుర్కొంటున్న సమస్యలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లే అవకాశం రావడం ఎంతో ఆనందాన్ని ఇస్తోందన్నారు.

పల్లె సింధూర రెడ్డి పిఎగా 'ముద్దపాటి'

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

స్థానిక శాసన సభ్యురాలు పల్లె సింధూర రెడ్డి వ్యక్తిగత కార్యదర్శిగా అధికారికంగా ముద్దపాటి లక్ష్మీనారాయణ నియమితులయ్యారు. ఈ మేరకు ఏపీఎస్ఆర్టీసీ ప్రజా రవాణా శాఖ కమిషనర్, రాష్ట్ర డిజిపి ద్వారకా తిరుమలరావు నుంచి ముద్దపాటి లక్ష్మీనారాయణ నియామక పత్రాలు అందుకున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లా ఆర్టీసీ ఉద్యోగిగా పనిచేస్తూ ఎన్ఎంయులో పలు పదవులలో ఉండి ఉద్యోగుల సంక్షేమానికి అభివృద్ధికి లక్ష్మీనారాయణ ఎంతో కృషి చేశారు. యూనియన్ జిల్లా అధ్యక్షులుగా రాష్ట్ర కార్యదర్శిగా ఇలా ఎన్నో పదవులు పొంది ఆర్టీసీలో కూడా మంచి గుర్తింపు పొందారు. గతంలో మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి పిఎగా 15 ఏళ్లకు పైగా పనిచేశాడు. దీంతో నియోజక వర్గంపై, నాయకులపై, ప్రజల సమస్యలపై అవగాహన కలిగి ఉన్నారు. అపార అనుభవం ఉన్న ముద్దపాటి తిరిగి ప్రస్తుత ఎమ్మెల్యేకి వ్యక్తిగత కార్యదర్శిగా నియమితులైనందుకు నియోజకవర్గంలోని పలువురు నాయకులు అభినందనలు తెలిపారు.



ముద్దపాటి లక్ష్మీనారాయణ

21న జాబ్‌మేళా

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

గిరిజన నిరుద్యోగులకు ఈనెల 21న కదిరి ఎస్ టి ఎన్ ప్రభుత్వ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి మోహన్ రావు తెలిపారు. ఈ మేరకు ఆయన బుధవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పది, ఇంటర్, డిగ్రీ ఉత్తీర్ణులైన గిరిజన నిరుద్యోగులు ఈ జాబ్ మేళాలో పాల్గొనవచ్చు అన్నారు. సికింద్రాబాద్‌కు చెందిన ఎస్ కె సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ కంపెనీ వారు 21న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు జాబ్ మేళా నిర్వహిస్తారన్నారు. ఆసక్తి గల వారు ఇందులో పాల్గొనవచ్చు అన్నారు. ఎంపికైన వారు హైదరాబాద్, చెన్నై ప్రాంతాల్లో పనిచేయాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ.15 వేలు వేతనం ఇస్తారని పిఎస్ ఐ, పిఎఫ్ తో పాటు అదనంగా రాత్రిపూట పని చేసే వారికి అదనపు వేతనం కూడా ఉంటుందన్నారు. మరిన్ని వివరాలకు గిరిజన సంక్షేమ శాఖ వారి 7981333346 కు ఫోన్ చేసి సంప్రదించాలని ఆయన కోరారు.



కౌన్సెలింగ్ ఇస్తున్న డీఎస్పీ

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

ప్రజాశక్తి - కదిరి టౌన్

అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే నాన్ బెయిలబుల్ తో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డీఎస్పీ శ్రీలత, పట్టణ సిఐ నారాయణరెడ్డి హెచ్చరించారు. గంజాయి, లాటరీ, మట్కా , వంటి కేసులలో నిందితులుగా ఉన్న షేక్ ఖాజావలి , షేక్ ఫారూక్ , షేక్ వలిబాషాలను బుధవారం స్థానిక పోలీసుస్టేషన్‌కు పిలిపించి కౌన్సిలింగ్ ఇచ్చారు. అనంతరం తహశీల్దార్ వద్ద బైండోవర్ చేశారు. అలాగే గంజాయి కార్యకలాపాల్లో గంగన్న, అల్తాఫ్, హరి, కాళ చింటూలను అనుమానితులుగా గుర్తించినట్లు చెప్పారు. క్రికెట్ బెట్టింగ్ కేసులలో గతంలో నిందితులుగాఉన్న షేక్ ఖాజా మొయిద్దీన్ షేక్ జాకీర్, షేక్ ఇబ్రహీం, షేక్ షఫీకు కౌన్సిలింగ్ ఇచ్చామన్నారు.

జాతీయ పతాకాలు అందజేత

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సూర్యపాఠశాల హెచ్‌ఎం నరేంద్రబాబు ఆధ్వర్యంలో బుధవారం ఇంటింటికి వెళ్లి 200 జాతీయ పతాకాలను విద్యార్థుళు పంపిణీచేశారు. గురువారం ప్రతి ఇంటిపై జెండా ఎగురువేయాలని కోరారు. అనంతరం ఎంఇఒ రాజేశ్వరి ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఏబీవీపీ నాయకులు శీన, చక్రి, హరి పాల్గొన్నారు.

పుడా చైర్మన్ పదవి బీసీలకు కేటాయించాలి

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పుడా చైర్మన్ నామినేటెడ్ పదవి బీసీ సామాజిక వర్గానికి కేటాయించాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు టిడిపి పుట్టపర్తి పట్టణ కన్వీనర్ రామాంజనేయులు బుధవారం మాట్లాడుతూ 30 సంవత్సరాలుగా టిడిపి కోసం కష్టపడి పనిచేయమన్నారు. పార్టీ అధికారంలో ఉన్నా లేకపోయినా తాము పార్టీని వీడ లేదన్నారు. గత ఎన్నికలలో కూడా స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి గెలుపు కోసం శక్తి వంచన లేకుండా కృషి చేశామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి స్పందించి తమకు ఈ పదవి ఇచ్చి పార్టీ కోసం కష్టపడిన వారిని గుర్తించాలని అన్నారు.

పేదలకు నిత్యావసరాలు పంపిణీ

ప్రజాశక్తి - పుట్టపర్తి క్రైమ్

పట్టణంలో నిరుపేదలకు, వృద్ధులకు పోలాండ్ దేశానికి చెందిన మహిళ క్రిస్టినా పది రకాల నిత్యవసర సరుకులు బుధవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సత్య సాయి బాబా చూపిన ప్రేమ, సేవా మార్గాన్ని అనుసరిస్తూ తన వంతుగా పేద ప్రజలకు సహాయం చేస్తున్నామన్నారు. ఏడాదికి రెండుసార్లు పుట్టపర్తికి రావడం జరుగుతుందని వచ్చిన ప్రతిసారి పేదలకు ఇలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటామని చెప్పారు.



సరుకులు అందజేస్తున్న విదేశీ మహిళ

ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి కృషి



నాగరాజును సన్మానిస్తున్న మున్సిపల్ ఉద్యోగులు

లప్రజాశక్తి-హిందూపురం

మున్సిపల్, సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తాననిహిందూపురం మునిసిపల్ ఎంప్లాయిస్, సచివాలయం ఎంప్లాయిస్, మునిసిపల్ వర్కర్స్ జెఎసి గౌరవాధ్యక్షులు నాగరాజు అన్నారు. బుధవారం హిందూపురం మునిసిపాలిటి ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు, కార్మికులు జెఎసి అధ్యక్షులు బండి ఆనందరాజు, ప్రధాన కార్యదర్శి బి.మనోహర్ ఆధ్యర్యంలో నిర్వహించిన సమావేశంలో గౌరవ అధ్యక్షులుగా ఏ. నాగరాజును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతు వమున్సిపల్, సచివాలయ ఉద్యోగులు ఎదుర్కోంటున్న ఇతర సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. గతంలో మున్సిపల్ చైర్మన్‌గా పని చేసిన అనుభవం తనకు ఉందని, ఉద్యోగులు, కార్మికుల సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, అన్ని సమస్యలను ఎమ్మెల్యే బాలకృష్ణకు వివరించి పరిష్కరిస్తామనిఅన్నారు. ఈ సమావేశంలో జెఎసి ఉపాధ్యక్షులు రామాంజినేయులు, సిరాల చంద్ర, సలహాదారులు శోభన్ రెడ్డి, సుధాకర్, శానిటరీ ఇన్స్‌పెక్టర్ శంకర్, కార్యనిర్వాహకులు రాము, భగవంతప్ప, హరినాథ్, సంయుక్త కార్యదర్శులు సనావుల్లా, జెపి. రెడ్డి, జెఎసి నాయకులు శంకర్, చంద్ర, గణేశ్, అశ్వర్థప్ప, హరూన్, ప్రసాద్, రాజేష్, జకావుల్లా, భాస్కర్, నవీన్, ఉమాశంకర్, రిటైర్డ్ ఉద్యోగులు సాయినాథ్, అశ్వర్థప్ప, ఆంజినేయులు, హైదర్ వలి, ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు.

వారోత్సవాలు నిర్వహిస్తాం

ప్రజాశక్తి-హిందూపురం

78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వారం రోజుల పాటు అఖిల భారత షహీద్ టిప్పు సుల్తాన్ యునైటెడ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో భారత స్వాతంత్ర్య సంబరాలను పట్టణంలో నిర్వహిస్తున్నట్లు ఆసంస్థ అధ్యక్షులుఉమర్ ఫారూక్ ఖాన్ అన్నారు. వారోత్సవాలను బుధవారం పట్టణంలోని హస్నాబాద్ లోమ ఉన్నా హమ్‌దర్ద పాఠశాలలో సిడిపిఒ రెడ్డి రమణమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నింకంపల్లి అబ్దుల్ రఖీబ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు మౌలానా ఇస్మాయిల్, ముస్లిం మైనారిటీ డెవలప్‌మెంట్ అధ్యక్షులు ఉబెదుల్లా హుసేన్, జమాత్ అహలే హదీస్ అధ్యక్షులు మౌలానా ఉస్మాన్ ఘనీ, నాసిర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హిందూపురం : 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలోని కంచి కామాక్షి కళ్యాణ మంటపంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు దేశా నాయకుల వేషధారణలతో అలరించారు. ఈ సందర్భంగా సిడిపిఒ రెడ్డి రమణమ్మ మాట్లాడుతు చిన్న తనం నుంచే చిన్నారుల్లో దేశ భక్తిని నింపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్ వైజర్ శాంతి, అంగన్వాడీలు లావణ్య, సాహెరా, సుమయ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి - కొత్తచెరువు

గ్రామంలో మౌలిక సదుపాయాల ఏర్పాటుకు పంచాయతీ సర్పంచులు కార్యదర్శులు కృషి చేయాలని ఎంపీడీవో బారన్ సాహెబ్ తెలిపారు. సర్పంచులకు, కార్యదర్శులకు మూడవరోజు శిక్షణ తరగతులు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో చెత్తాచెదారాన్ని తొలగించి పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ప్రతి ఇంటికి జలజీవన్ పథకం కింద ఉచిత కులాయి కలెక్షన్ ఇవ్వాలన్నారు. గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మేజర్ పంచాయతీ సర్పంచి రాధా నాగరాజు, సర్పంచులు అలివేలమ్మ, రత్నమ్మ, నాగరత్న, సంజీవరాయుడు ,కేశవరెడ్డి, ప్రకాష్, రవి, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

ఎపివిబిఎస్ లీగల్ అడ్వైజర్‌గా రాజేశ్వరి

ప్రజాశక్తి - చిలమత్తూరు

ఆంధ్రప్రదేశ్ వాల్మీకి బోయ సంఘం(ఎపివిబిఎస్) లీగల్ అడ్వైజర్, రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలుగా అడ్వకేట్ రాజేశ్వరిని ఎన్నుకున్నారు. ఈమేరకు ఎపివిబిఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ విక్రమ్ నాయుడు, కార్యనిర్వాహక ప్రధాన కార్యదర్శి జక్కల శ్రీనివాసరావు నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు అడ్వకేట్ రాజేశ్వరి తెలిపారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించి సంఘం అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు.

ఆర్యవైశ్య సంఘం కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ధర్మవరం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులుగా జూటూరు రమణయ్య, వర్కింగ్ ప్రెసిడెంట్ గా యల్లంపల్లి సుదర్శన్ గుప్తను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఆర్యవైశ్య సంఘం అధ్యక్ష ఎన్నికల్లో జూటూరు రమణయ్య, ఎల్లంపల్లి సుదర్శన్ గుప్త, జయంతి వినోద్ కుమార్, కర్నాటక ముకుంద, గోపాచంద్ర మొత్తం ఐదుగురు అధ్యక్షస్థానానికి నామినేషన్లు దాఖలు చేశారు. బుధవారం స్థానిక ఆర్యవైశ్య పాత సత్రంలో ఆర్యవైశ్య సంఘం సామాజిక పెద్దలు సమావేశం నిర్వహించి వారి నిర్ణయాలను పరిగణలోకి తీసుకొని భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలను దృష్టిలో ఉంచుకొని ఏకగ్రీవానికి కలిసి రావాలని పిలుపునిచ్చారు. దీంతో జయంతి వినోద్ కుమార్, కర్నాటక ముకుంద, గోపాచంద్రా తమ నామినేషన్లను ఉపసంహరించుకొన్నారు. దీంతో జూటూరు రమణయ్యను అధ్యక్షులుగా, ఎల్లంపల్లి సుదర్శన్ గుప్తాను వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవమయ్యారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు కోటి లక్ష్మీ వెంకటేశ్వర్లు, కలవల రామకుమార్, కలవల మురళీధర్, ఒ.వి. ప్రసాద్, కాకుమాని శ్రీహరి, రేపాకుల సురేష్ బాబు, గాయత్రి రామకృష్ణ, పెనుజూరు నాగరాజు, బండ్లపల్లి రంగనాథ్, గ్రంథే శ్రీనివాసులు, కాకుమాని సాగర్, మైలవరం సాయినాథ్, గాదంశెట్టి శ్రీనివాసులు, మోకా గోపి, పొలమడ కృష్ణ, అంబటి శ్రీధర్, గర్జాల అశ్వర్థ నారాయణ తదితరులు పాల్గొన్నారు.



ఎన్నికైన వారిని సన్మానిస్తున్న దృశ్యం

కెజిబివిలో న్యాయమూర్తి తనిఖీ



వంటగది నిర్వహణపై విస్మయం వ్యక్తం చేస్తున్న న్యాయమూర్తి

ప్రజాశక్తి-హిందూపురం

ఉమ్మడి అనంతపురం జిల్లా రెండవ అదనపు జిల్లా జడ్జి కంపల్లె శైలజ బుధవారం హిందూపురం పట్టణంతోపాటు, లేపాక్షి, చిలమత్తూరు, పరిగి మండలాల్లో ఉన్న కస్తూర్బా గాంధీ బాలికల ఆశ్రమ పాఠశాలలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలలో వంటగది, విద్యార్థుల వసతి గృహాలు, తరగతి గదులు, మరుగుదొడ్లు తదితర అంశాలను న్యాయమూర్తి పరిశీలించారు. వంటగది నిర్వహణతో పాటు పారిశుధ్య వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉండటంతో విస్మయం వ్యక్తం చేస్తూ మెరుగుపరుచుకోవాలని సూచించారు. పట్టణంలోని కస్తూర్బా పాఠశాలలో ఆకతాయిలు తరచూ ఇబ్బందులకు గురి చేస్తున్నారని న్యాయమూర్తి దృష్టికి తీసుకెళ్లగా వెంటనే అక్కడే ఉన్న ఎఎస్ఐ ధనుంజయను పిలిపించి తరచూ గస్తీ నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా అర్ధాంతరంగా ఆగిపోయిన భవన నిర్మాణాలను కూడా న్యాయమూర్తి పరిశీలించారు. ప్రభుత్వం నుండి అందుతున్న నిత్యావసరాలు, కోడిగుడ్లు తదితరు వాటిని పరిశీలించారు. ముఖ్యంగా తాగునీరు విషయంలో ప్రభుత్వం నాడు నేడు పథకం కింద అందజేసిన తాగునీటి కుళాయిలు వినియోగించుకోకపోవడంపై ఆయా ఎస్ఓ లను డిడిజె వివరణ అడిగారు. ప్రస్తుతం పాఠశాలల్లో ఉన్న నీటి కొళాయిలకు సెన్సార్ ఏర్పాటు చేస్తే నీటి వృథాతో పాటు విద్యార్థులకు ఎంతో ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. అలాగే పాఠశాలల్లో జరుగుతున్న ఎల్ఈడి విద్యాబోధనపై ఆరా తీశారు. హిందూపురం చెందిన విద్యార్థులు టగ్ ఆఫ్ వార్ పోటీల్లో ప్రతిభ కనబరచడం పట్ల అభినందించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జిల్లా అదనపు న్యాయమూర్తి కంపల్లె శైలజ మాట్లాడుతూ, ప్రభుత్వం పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో లేపాక్షి తహశీల్దార్ సౌజన్య లక్ష్మి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రాజశేఖర్, సీనియర్ న్యాయవాదులు గోపాలకృష్ణ, సంతోషి కుమారి, లైజనింగ్ అధికారి శ్రీనివాసులు, లేపాక్షి, చిలమత్తూరు ఎస్ ఐ లు గోపి, మునీర్, లోక్ అదాలత్ శారద, ఆయా పాఠశాలల ఎస్ ఓ లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

శిక్షణకు సర్పంచుల నిరాసక్తి



14 మంది సర్పంచులకు గాను ముగ్గురు హాజరైన దృశ్యం

14 మందికి ముగ్గురు హాజరు

ప్రజాశక్తి-హిందూపురం

గ్రామ పంచాయతీల అభివృద్ధి, నిధుల వినియోగం, సంపద సృష్టి తదితర అంశాలపై పంచాయితీ రాజ్, రూరల్ డెవలప్‌మెంట్ కమిషనర్ ఆదేశాల మేరకు మండల వ్యాప్తంగా ఈ నెల 12 నుంచి మూడు రోజుల పాటు సర్పంచులకు, కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించారు. అయితే ఈ శిక్షణ తరగతులకు మండల వ్యాప్తంగా సర్పంచులు పెద్దగా అసక్తి కనబర్చలేదు. మొదటి రోజు నుంచే సర్పంచులు రావాలా వద్దా అన్న చందంగా హాజరయ్యారు. ఇక రెండో రోజు అలా వచ్చి ఇలా వెళ్లారు. ఇక చివరి రోజు బుధవారం పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడిఒ నరేంద్ర కుమార్, ఇఒఆర్‌డి నటరాజ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. అయితే ఈ సమావేశానికి 14 మంది సర్పంచులు హాజరు కావాల్సి ఉంటే కేవలం కిరికెర, తూమకుంట, బీరేపల్లి పంచాయితీలకు చెందిన సర్పంచులు మాత్రమే హాజరయ్యారు. శిక్షణ కార్యక్రమాన్ని అధికారులు వారితోనే మమ అనిపించారు. శిక్షణ కార్యక్రమంలో గ్రామపంచాయతీ విధులు, బాధ్యతలు, పంచాయతీరాజ్ చట్టం, కామన్ అడ్మినిస్ట్రేషన్ ప్రాసెసర్, పారిశుధ్యం, గ్రామ పంచాయతీల పాత్ర, ఆంధ్రప్రదేశ్ పంచాయతీరాజ్ చట్టం, గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక, గ్రామపంచాయతీ సంబంధిత గైడ్‌లైన్స్, సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ సిస్టం, వేస్ట్ కలెక్షన్ ప్రాసెసర్, వర్మీ కంపోస్ట్ మార్కెటింగ్, వీధి దీపాలు వాటి నిర్వహణ, చెల్లింపులు, గ్రామ స్వరాజ్ పోర్టల్ వంటి అంశాలపై సమగ్రంగా శిక్షణ ఇచ్చారు. ఈ అంశాలను సమగ్రంగా తెలుసుకోవాల్సిన బాధ్యత ప్రతి సర్పంచిపై ఉంది. ప్రభుత్వం ఈ శిక్షణ కోసం వేలాది రూపాయాలు ఖర్చు చేస్తే దీనిని సద్వినియోగం చేసుకోవాల్సిన సర్పంచులు నిర్లక్ష్యంగా వ్యహరించి, శిక్షణకు అలా వచ్చి ఇలా వెళ్లి పోవడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. దీనిపై ఎంపిడిఒ నరేంద్ర కుమార్ ను వివరణ కోరగా పంచాయితీ కార్యదర్శులు తమ ఆధీనంలో ఉంటారని శిక్షణలో పాల్గొనాలని వారిని ఆదేశిస్తామని చెప్పారు. అయితే సర్పంచులకు తాము ఏమి చెప్పలేమని, శిక్షణను వారు సద్వినియోగం చేసుకుంటే వారికి పంచాయితీలపై సమగ్ర అవగాహన వస్తుందని అన్నారు.



అవగాహన కల్పిస్తున్న ఐసిడిఎస్ సూపర్‌వైజర్ (ఫైల్‌ఫోటో)

పిల్లలకు 'ఆధార్' ఉంటేనే సంక్షేమ పథకాలు

ప్రజాశక్తి-బ్రహ్మసముద్రం

అప్పుడే జన్మించిన చిన్నపిల్లలకు(0–2సంవత్సరాలు) ఆధార్ నమోదు తప్పనిసరి అని ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు రామాంజనమ్మ, ఖాసీంబీ ఓ ప్రకటనలో తెలిపారు. ఆధార్ నమోదుకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి అని, అందులో కూడా పుట్టిన పిల్లల పేర్లతో కూడిన ధ్రువీకరణ పత్రం ఉంటే ఆధార్ నమోదుకు సులభంగా ఉంటుందన్నారు. చాలామంది డేటాఫ్ బర్త్ పొందలేక ఆధార్ నమోదుకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మండల వ్యాప్తంగా వేపులపర్తి, బ్రహ్మసముద్రం సెక్టార్ పరిధిలో 380 మంది బాలింతలు ఉంటే వారిలో 80 మంది మాత్రమే ఆధార్ నమోదు చేయించారన్నారు. మిగిలిన 300 మంది పిల్లలకు ఆధార్ నమోదు చేయించలేదన్నారు. అంగన్వాడీ కేంద్రంలో 7 నెలల నుంచే టేక్ హోం రేషన్(టిహెచ్ఆర్), బాల సంజీవిని(బాలామృతం)కిట్, 25 కోడిగుడ్లు, ఒక్కో పిల్లవాడికి 2.5 లీటర్ల పాలు పంపిణీ చేసేందుకు పోషణ ట్రాకర్‌లో ఆధార్ ఉంటేనే తీసుకుంటుంది లేదంటే తీసుకోదన్నారు. ప్రస్తుతానికి అప్పుడే జన్మించిన పిల్లల తల్లి ఆధార్‌ను తీసుకొని పోషణ ట్రాకర్ వేసే వాళ్లమన్నారు. అది కూడా పని చేయక రెండు నెలలు అవుతుందన్నారు. కావున ప్రతి తల్లి బిడ్డకు ఆధార్ నమోదు చేస్తేనే అంగన్వాడీ కేంద్రంలో ఐసిడిఎస్ సంక్షేమ పథకాలు బిడ్డకు అందజేస్తారన్నారు. వేపులపర్తి, బ్రహ్మసముద్రం, కళ్యాణదుర్గం, రాయదుర్గం, తదితర ప్రాంతాల్లో ఆధార్ నమోదు కేంద్రా లకు వెళ్లి తప్పక చేయించుకోవాలన్నారు. ఆధార్ లేని పిల్లలకు ఐసిడిఎస్ శాఖ ద్వారా వచ్చే సంక్షేమ పథకాలు వర్తించవన్నారు. ఈ విషయాలను అంగన్వాడీ కార్యకర్తలు ప్రతి బాలింత, గర్భిణులకు వివరించి ఆధార్ నమోదు చేసుకునేలా సంసిద్ధం చేయాలన్నారు. ఆధార్ లేని పిల్లల తల్లిదండ్రులు సంబంధిత అంగన్వాడీ కేంద్రంలో కార్యకర్తను సంప్రదించాలన్నారు.

ర్యాలీకి తరలిన నాయకులు

ప్రజాశక్తి - ధర్మవరం టౌన్

ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు వెలువడిన తరువాత మొదటి సారిగా హైదరాబాదు వస్తున్న మందక్రిష్టమాదిగకు స్వాగతం పలికే విజయోత్సవ ర్యాలీకి ధర్మవరం ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం హైదరాబాదు వెళ్లారు. అక్కడ బుధవారం నిర్వహించిన విజయోత్సవర్యాలీలో పాల్గొన్నట్టు ధర్మవరం ఎమ్మార్పీఎస్ నాయకులు బూదెప్ప, రామాంజనేయులు, శివయ్య, నాగరాజు, వంశీ, సుధాకర్, బావయ్య, యాదగిరి, జీఎన్వీప్రసాద్, పోతలయ్య, నాగేంద్ర, నరేశ్ తెలిపారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం



పరేడ్‌ను పరిశీలిస్తున్న కలెక్టర్, ఎస్పీ తదితరులు

కలెక్టర్ టిఎస్ చేతన్

ప్రజాశక్తి - పుట్టపర్తి అర్బన్

78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు సర్వం సిద్ధం చేశామని జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ ఉదయం 9 గంటలకు పోలీస్ పరేడ్ మైదానంలో జరిగే ఈ వేడుకలకు అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయన్నారు. గురువారం జరిగే వేడుకలలో బీసీ సంక్షేమం చేనేత జౌళి శాఖ రాష్ట్రమంత్రి ఎస్. సవిత పాల్గొంటారన్నారు. 9:05 గంటలకు జాతీయ పతాకావిష్కరణ అనంతరం పోలీస్ గౌరవ వందనం స్వీకరిస్తారన్నారు. అనంతరం ప్రభుత్వ శాఖల అభివృద్ధిపై శకటాల ప్రదర్శన ఉంటుందన్నారు. 10:40 గంటలకు పాఠశాలల బాల బాలికల సాంస్కృతిక కార్యక్రమాలు జరుగుతాయన్నారు. 11:10 గంటలకు ప్రభుత్వ ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలు అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తో పాటు స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొంటారన్నారు. అనంతరం ప్రభుత్వ శాఖల స్టాల్స్ ప్రదర్శన ఉంటుందన్నారు. వేడుకల ఏర్పాట్లపై పోలీస్ పరేడ్ మైదానాన్ని కలెక్టర్‌తో పాటు జాయింట్ కలెక్టర్ అభిషేక్ కుమార్, ఎస్పీ వి. రత్న, అదనపు ఎస్పీ విష్ణు, ఆర్డీవో భాగ్యరేఖ తదితరులు పరిశీలించారు.

ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలి

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా పలు కార్యక్రమాలు

కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్

ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా పలు కార్యక్రమాలను నిర్వహించాలని కలెక్టర్ డా॥వి.వినోద్‌కుమార్ అధికారులకు సూచించారు. అనంతపురం నగరంలోని కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలపై వివిధ శాఖల జిల్లా, మండల అధికారులతో కలెక్టర్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు హర ఘర్ తీరంగా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిపై త్రివర్ణ పతాకం రెపరెపలాడాలన్నారు. గ్రామ స్థాయిలో విస్తతంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకోవాలని తెలియజేశారు. స్వయం సహాయక సంఘాలు కూడా ఈ వేడుకల్లో పాల్గొని పండగ వాతావరణంలో జరుపుకోవాలని అన్నారు.

పోలీస్ పరేడ్‌లో నేడు వేడుకలు

78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను అనంతపురం పోలీసు పరేడ్ గ్రౌండ్‌లో గురువారం నిర్వహించనున్నట్లు కలెక్టర్ డా॥వి.వినోద్ కుమార్ తెలిపారు. గురువారం ఉదయం 09:02 గంటలకు నిర్వహించనున్న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ జాతీయ పతాకావిష్కరణ చేస్తారన్నారు. ఉదయం 8:40 గంటలకు అధికారులు, అనధికారులు హాజరవుతారన్నారు. 8:45 గంటలకు ఎస్పీ హాజరై పరేడ్ బందంచే 'జనరల్ సెల్యూట్' సమర్పణ ఉంటుందన్నారు. 8:50 గంటలకు కలెక్టర్, జిల్లా మెజిస్ట్రేట్, అనంతపురం హాజరవుతారన్నారు. 09:02 గంటలకు మంత్రి జాతీయ పతాకావిష్కరణ చేయనున్నారని తెలిపారు. అనంతరం మంత్రికి పరేడ్ కమాండర్ చే 'రాష్ట్రీయ సెల్యూట్' సమర్పణ చేస్తారన్నారు. 09:05 గంటలకు గౌరవ మంత్రి పరేడ్ సందర్శన, 9:15 గంటలకు పరేడ్ బందంచే 'మార్చ్ ఫాస్ట్', 9:20 గంటలకు మంత్రి ప్రసంగం, 9:50 గంటలకు వేదిక ముందు నుంచి పరేడ్ బందం నిష్క్రమణ, 10:00 గంటలకు వివిధ ప్రభుత్వ శాఖల శకటాల ప్రదర్శన, 10:15 గంటలకు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, 10:40 గంటలకు విశిష్ట సేవలకు ప్రశంసా పత్రాల ప్రదానం, 11:40 గంటలకు స్టాల్స్ సందర్శన మధ్యాహ్నం 12 గంటలకు కార్యక్రమము ముగింపు ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలని కోరారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ వినోద్‌కుమార్

శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్ధరణ పనులు

మంత్రి పయ్యావుల కేశవ్



ప్రజాశక్తి-అనంతపురం కలెక్టరేట్

శరవేగంగా తుంగభద్ర డ్యాం గేటు పునరుద్ధరణ పనులు జరుగుతున్నాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ తెలిపారు. బుధవారం అనంతపురం నగరంలోని ఆర్అండ్‌బి అతిథి గహంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. తుంగభద్ర డ్యాం19 గేటు కొట్టుకొనిపోయిన తర్వాత మంగళవారం నుంచి పనులు వేగవంతంగా జరుగుతున్నాయన్నారు. గేటు ప్రత్యామ్నాయ పనుల్లో భాగంగా చిన్న చిన్న గేట్లను తయారు చేస్తున్నట్లు చెప్పారు. ఇందుకు మూడు గేట్లను తయారు చేసేందుకు మూడు కంపెనీలను కోరినట్లు తెలియజేశారు. గురువారం ఉదయానికి మొదటి తయారు చేయడం పూర్తవుతుందన్నారు. డ్యాంలో ప్రవహిస్తున్న నీటిలో దిగి పనులు చేయాల్సి ఉందన్నారు. ఈ పనులు చేయటానికి జిందాల్ కంపెనీ వారిని ఆశ్రయించగా, వారి నుంచి రెండు క్రేన్లను పంపేందుకు అంగీకరించా రన్నారు. ఈ క్రేన్ల ద్వారా కిందకు దిగి, వెల్డింగ్ పనులు పూర్తి చేసేవిధంగా చూస్తున్నామని తెలిపారు. భారతదేశంలోని ఇంజినీర్లు సాహసోపేతమైన పనులను ఇప్పుడు చేస్తున్నారని తెలిపారు. ఒకవైపు 30 వేల క్యూసెక్కుల నీరు పారుతున్న తరుణంలో ఎటువంటి ఆధారం లేకుండా నీటిపై పనులు పూర్తి చేస్తున్నట్లు చెప్పారు. ఈ పనులన్నీ మంచి ఫలితాన్ని ఇస్తాయని ఆశిస్తు న్నామని చెప్పారు. డ్యాం వద్ద జరుగు తున్న పనులను ఎప్పటికప్పుడు ప్రజలకు తెలియజేస్తామని మంత్రి చెప్పారు.

కదిరిని ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తాం

- అభివృద్ధిపై ప్రణాళికతో ముందడుగు
- మూడు నెలల్లో కదిరి రాయచోటి రోడ్డు పనులు పూర్తి చేస్తాం
- హంద్రీనీవా నీటితో చెరువులను నింపుతాం
- యువతకు ఉద్యోగ అవకాశాల కల్పన
- ప్రజాశక్తితో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

"కదిరి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లోనూ అభివృద్ధి పతంలో తీసుకెళ్లడమే లక్ష్యం. నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ప్రథమ స్థానంలో నిలపాలన్న ఉద్దేశంతో అడుగులు ముందుకేస్తున్నాం. అందుకోసం ఇప్పటికే ప్రత్యేక ప్రణాళికలతో ముందుకెళ్తున్నాం. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులందరికీ అందిస్తాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రోత్సాహంతో భవిష్యత్తులో నియోజకవర్గం రూపరేఖలను మార్చబోతున్నాం. ప్రజలు, అధికారుల సహకారంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపించేందుకు కృషి చేస్తున్నాను. గతంలో కదిరిలో స్థిరమైన నాయకత్వం లేమి, పాలకులకు ముందు చూపు లేకపోడంతో కదిరి అభివృద్ధికి నోచుకోలేదు. ప్రస్తుతం ఇలాంటి సమస్యలకు చెక్‌పెట్టి కదిరి నియోజకవర్గం సమగ్రాభివృద్ధే ధ్యేయంగా ముందుకెళ్తున్నాం". అని ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ తెలియజేశారు. ప్రజాశక్తి 44వ వార్షికోత్సవం సందర్భంగా కదిరి నియోజకవర్గంలో చేపట్టబోయే అభివృద్ధిపై ఆయన వివరించారు.

ప్రజాశక్తి-కదిరి టౌన్

ప్రజాశక్తి : ఈ ప్రాంత అభివృద్ధిపై మీ ప్రణాళికలు ఏమిటి.?

ఎమ్మెల్యే : 20 ఏళ్లుగా రాజకీయాల్లో స్థిరంగా కొనసాగుతున్నాను. కదిరి ప్రాంత సమస్యలపై నాకు స్పష్టమైన అవగాహన ఉంది. ఈ ప్రాంత అభివృద్ధిలో భాగంగా లక్ష్యాలను నిర్దేశించుకుని, నిర్ధిష్టమైన ప్రణాళికలతో ముందుకువెళ్తున్నాను.

ప్రజాశక్తి : ఖాద్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానంను మరింత అభివృద్ధి చేయనున్నారా..?

ఎమ్మెల్యే : గత ప్రభుత్వాలు ఎవరూ చేయని విధంగా ఖాద్రీ లక్ష్మి నరసింహస్వామి బ్రహ్మోత్సవాలకు టిడిపి ప్రభుత్వంలో పట్టు వస్త్రాలు తెప్పించే ఆనవాయితీని తీసుకొచ్చాను. స్వామివారి పవిత్రమైన భృగుతీర్థ పనులను వేగవంతం చేసి త్వరలోనే భక్తులకు సౌకర్యంగా భృగతీర్థ స్నానం చేసే సౌకర్యాన్ని కల్పిస్తాం. ఖాద్రీ లక్ష్మీ నరసింహ స్వామి క్షేత్రమైన కదిరి ప్రాంతంలో పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేసి ఆర్థిక వనరుల రూపంలో స్థానికులకు ఉపాధి కల్పించడానికి మెరుగైన చర్యలు చేపడతాం.


కందికుంట వెంకటప్రసాద్, కదిరి ఎమ్మెల్యే

ప్రజాశక్తి : రైతుల సమస్యలపై ఎలా స్పందిస్తారు..?

ఎమ్మెల్యే : హంద్రీనీవా సుజల స్రవంతి మెయిన్ బ్రాంచ్ కెనాల్ ద్వారా సాగునీరు అందించి రైతులను అన్ని విధాలా ఆదుకుంటాం. కుప్పం బ్రాంచ్ కెనాల్ ద్వారా నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలకు సాగునీరు అందిస్తాం. తనకల్లు మండల పరిధిలోని సిజి ప్రాజెక్టును కృష్ణా జలాలతో నింపుతాం. నియోజకవర్గంలో టమోటా ప్రాససెంగ్ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తాం.

మిగతా 7లో



చారిత్రాత్మకం... ఖాద్రీశుడి ఆలయం



కదిరి లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఏరియల్ వ్యూ

ప్రజాశక్తి - కదిరి అర్బన్

శ్రీసత్యసాయి జిల్లా కదిరి పట్టణంలోని శ్రీ ఖాద్రి నరసింహ స్వామి దేవాలయం చారిత్రాత్మక ఆలయంగా పరిగణింపబడుతోంది. క్రీ.శ. 1332 సంవత్సరంలో ఈ ఆలయం నిర్మితమైనట్లు చారిత్రక ఆధారాలు ఉన్నాయి. ఎత్తయిన 4 రాజ గోపురాలు, చుట్టూ ప్రాకారం, మధ్యలో గర్భగుడి ఉంటాయి. నరసింహ స్వామి స్వయంభువుగా ఇక్కడ వెలిశాడంటూ చరిత్ర చెబుతోంది. ఉగ్ర నరసింహుడు హిరణ్యకశిపుడిని సంహరిస్తున్న ఆకారంలో నరసింహస్వామి భక్తులకు దర్శనం ఇస్తుంటారు. గర్భగుడిలో భక్త ప్రహ్లాదుడి సమేతంగా స్వామి దర్శనం ఇవ్వడం ఇక్కడి ప్రత్యేకత.

శ్రీదేవి భూదేవిల విరాట్ విగ్రహాలు గర్భగుడికి కుడి పక్కన మరో ఆలయంలో ఉన్నాయి. ఆలయంలో స్వామివారిని నిత్యం ప్రాత్ణ కాలమే అభిషేకిస్తారు. అనంతరం స్వామివారి వక్షస్థలం నుంచి చిన్నపాటి స్వేద బిందువులు ప్రత్యక్షమై నిరంతరం వస్తూనే ఉంటాయని ఇక్కడి ఆలయ అర్చకులు చెబుతుంటారు. ఇలాంటి వింత దేశంలోనే మరెక్కడా లేదని నానుడి. ఆ ఆలయ నిర్మాణం చాళుక్యుల కాలంలో మొదలుపెట్టగా విజయనగర సామ్రాజ్య కాలంలో పూర్తి అయినట్టు చరిత్ర కారులు చెబుతున్నారు. ఇంతటి చరిత్ర ఉన్న ఆలయాన్ని మరాఠా యోధుడు ఛత్రపతి శివాజీ, విజయనగర సామ్రాజ్య చక్రవర్తి శ్రీకృష్ణ దేవరాయలు సందర్శించినట్లు చరిత్ర ద్వారా తెలుస్తోంది. స్వామివారి ప్రధాన ఆలయంతోపాటు నాలుగు ఉపాలయాలను ఇక్కడ చూడవచ్చు. అలాగే ప్రధాన ఆలయానికి ఈశాన్యంలో పుష్కరిణి ఉంది. ఈ పుష్కరిణిలో స్నానం ఆచరించి అనంతరం స్వామి వారిని దర్శించుకోవడం ఆనవాయితీ.

పక్షం రోజుల పాటు బ్రహ్మోత్సవాలు

ఆలయ ప్రాంగణంలోనే కళ్యాణ మంటపం, పాకశాల, యాగశాల, ఆస్థాన మండపాలు నిర్మించారు. శ్రీదేవి భూదేవి సమేత స్వామివార్ల ఉత్సవమూర్తులను ఆస్థాన మండపంలో కొలువుదీర్చి భక్తుల దర్శనార్థం ఉంచడం సాంప్రదాయం. ఇక్కడ పక్షం రోజుల పాటు బ్రహ్మోత్సవాలను నిర్వహిస్తారు. ప్రతి ఏటా ఫాల్గుణ మాసం బహుళ పౌర్ణమి నాడు స్వామివారి బ్రహ్మోత్సవాలలో భాగంగా రథోత్సవం నిర్వహిస్తారు. రథోత్సవాన్ని తిలకించేందుకు రాష్ట్రంతో పాటు తెలంగాణ, కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తజనం తరలివస్తారు. సుమారు రెండు లక్షల మంది రథోత్సవాన్ని తిలకిస్తారనేది ఒక అంచనా. కదిరికి రోడ్డు మార్గాలతో పాటు రైల్వే స్టేషన్ కూడా ఉండటంతో ఏ ప్రాంతం నుంచైనా స్వామివారి దర్శనార్థం ఈ చోటుకి చేరుకోవచ్చు.

ప్రత్యేక సంప్రదాయం

రథోత్సవం సమయంలో మిరియాలు, దవణం, పండ్లను భక్తులు రథం పైకి చల్లుతారు. రథంపై నుంచి కింద పడిన వీటిని ప్రసాదంగా భావించి స్వీకరిస్తారు.

కరువులోని బావిలో తరగని నీరు

కరువు అంటే గుర్తుకు వచ్చేది కదిరి. అలాంటి కరువుకు మారుపేరు అయినా కదిరి ప్రాంతంలో ఓ బావి శతాబ్దాలుగా నీటిని ప్రజలకు అందిస్తోంది. దీనినే పాల బావిగా పిలుస్తుంటారు. శ్రీ సత్య సాయి జిల్లా కదిరి నరసింహస్వామి దేవాలయానికి సమీపంలో ఈ బావి ఉంది. ఆలయం నుంచి ఐదు కిలోమీటర్ల వెళితే హిందూపురం ప్రధాన రహదారి ప్రక్కనే ఈ బావి ఉంటుంది. శతాబ్దాల క్రితం నిర్మించిన ఈ బావిలో నేటికీ నీళ్లు ఉన్నాయి. అనేక బావులు చరిత్ర కాలగర్భంలో కలిసిపోయాయి. మరికొన్ని శిథిలావస్థకు చేరుకుని పూడికతో మునిగిపోయాయి. కానీ ఈ బావి ఇప్పటికీ ప్రజలకు సేవలు అందిస్తూనే ఉంది. ఈ బావికి సంబంధించిన అనేక కథనాలు ప్రాచుర్యంలో ఉన్నాయి. శతాబ్దాల క్రితం కదిరి నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు కాలినడకన వచ్చే వాళ్లు. దీంతో చాలా మంది భక్తులు అలసటకు గురై నీటి కోసం దిక్కులు చూసే పరిస్థితి ఉండేది. అసలే అత్యల్ప వర్షపాతం నమోదయ్యే ప్రాంతం. దీంతో బావుల మీదే ఆధారపడే రోజులు కూడా కాబట్టి సాసవల చెన్నమ్మ అనే భక్తురాలు భక్తుల సౌకర్యార్థం బావిని తవ్వించింది. అది మొదలు నేటి వరకు బావిలో మంచి నీరు వస్తూనే ఉన్నాయి. దీంతో స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులు అందరూ బావిలోని నీటితో శుభ్రం చేసుకుని స్వామివారి దర్శనానికి వెళ్లేవారు. ఇప్పటికీ పాలబావిని దర్శించుకోవడానికి సుదూర ప్రాంతాల నుంచి అనేక మంది తమ పిల్లలతో వస్తూనే ఉంటారు.



నిత్యం నీరు ఉంటే పాలబావి



కదిరి ఆలయం కోనేరు



ఖాద్రీశుడి రథోత్సవం (ఫైల్‌ఫొటో)

కదిరిని ట్రాఫిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దుదాం

పట్టణ సిఐ నారాయణరెడ్డి



కదిరి పట్టణ పోలీసుస్టేషన్

ప్రజాశక్తి - కదిరి అర్బన్

కదిరి పట్టణంలో నెలకొన్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించి భవిష్యత్తులో ఎలాంటి ట్రాఫిక్ సమస్య లేని పట్టణంగా తీర్చిదిద్దుదామని పట్టణ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. ఈసందర్భంగా ఆయన ప్రజాశక్తితో మాట్లాడుతూ ట్రాఫిక్ విభాగంలో కదిరి పట్టణాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలపడానికి అందరూ సహకరించాలన్నారు. పట్టణంలో ట్రాఫిక్ నిర్వహణ అస్తవ్యస్తంగా ఉన్న విషయాన్ని గమనించామన్నారు. అందుకు అనేక కారణాలు ఉన్నాయన్నారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల యాజమానులు ఒక కారణమైతే, ప్రధాన రహదారిలో అడ్డ దిడ్డంగా ప్రవేట్ బస్సులు, ఆటోలు, ఫోర్ వీలర్స్, తోపుడు బండ్ల ఉంచడం మరో కారణంగా గుర్తించామని చెప్పారు. వీటితో పాటు మరికొన్ని కారణాల వలన పట్టణంలో ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయన్నారు. కదిరిలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించే బాధ్యత అందరిపైనా ఉందన్నారు. డీఎస్పీ శ్రీలత ఆదేశాల మేరకు పోలీసులు పట్టణ ప్రజలకు కొన్ని సూచనలు చేయడముతో పాటు తగిన చర్యలు చేపట్టడము జరుగుతుందన్నారు. దీనికి ప్రజలందరూ సహకరించాలని సిఐ కోరారు. కదిరి నుండి మదనపల్లి, హిందూపురం, అనంతపురం, రాయచోటి వెళ్ళు ప్రధాన రహదారులో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల యజమానులు వారి షాపుల ముందు ఉన్న పార్కింగ్ స్థలంలో మాత్రమే వాహనాలు నిలిపి ఉంచాలన్నారు.షాపుల వద్దకు వ్యాపార నిమిత్తము వచ్చే ఇతర వాహనాల వారిని రోడ్డు ముందు ఉన్న తెలుపు రంగు మార్కు ఉన్న ప్రదేశము లోపల వాహనాలు ఉంచు కునే విధంగా కస్టమర్లకు అవగాహన కల్పించాలన్నారు. పెద్ద వ్యాపార సము దాయాలు, హాస్పిటల్స్, స్కూల్స్, కాలేజీలు, లాడ్జిలు, హోటల్స్, రెస్టారెంట్స్, సినిమా హాళ్ల వద్ద వారు తప్పనిసరిగా పార్కింగ్ సౌకర్యం ఏర్పాటు చేసుకోవాలన్నారు. వాహనాల క్రమబద్ధీకరణ, నియంత్రణ కొరకు తగిన సెక్యూరిటీ గార్డులను ఏర్పాటు చేసుకోవాలన్నారు. తోపుడు బండ్ల వారు మున్సిపాలిటీ నిర్దేశించిన ప్రదేశములలో తప్ప ఎటువంటి పరిస్థితులలో ప్రధాన రహదారుల్లో ప్రజల, వాహనాల రాకపోకలకు అడ్డుగా పెట్టరాదన్నారు.ఎవరైనా అడ్డుగా ఉంచిన వారిపై పట్టణ న్యూసెన్స్ యాక్ట్ ప్రకారము కేసులు నమోదు చేయడము జరుగుతుందన్నారు. ప్రవేట్ బస్సులు, ఫోర్ వీలర్స్, ఆటోలు, కంటైనర్లు ఎక్కడి కక్కడ రోడ్డుకు అడ్డుగా నిలిపి ఉంచరాదన్నారు. వారికి కేటాయించిన స్థలాల్లో మాత్రమే వాహనాలు నిలిపి ఉంచాలన్నారు. అలాగే ప్రయాణికులను ఎక్కించుకునే నిమిత్తం,వారిని దించే నిమిత్తం ఎక్కడ పడితే అక్కడ రోడ్డుకు అడ్డంగా వాహనాలు నిలపరాదన్నారు. ఎవరైనా నిలిపితే వారిపై మోటర్ వెహికల్ యాక్ట్ ప్రకారం తగిన జరిమానా విధించబడుతుందన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కొరకు ఇప్పటికే ట్రాఫిక్ లో ఉన్న సిబ్బందికి తోడు మరికొంత మందిని అదనంగా కేటాయించడం జరుగుతుందన్నారు. ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ మొబైల్స్ , రక్షక్ వాహనాలను నిరంతరము తిప్పడం, కొన్ని చోట్ల బ్యారికేట్లు ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నిరంతరం ట్రాఫిక్ ను క్రమబద్ధీకరిస్తూ, నిబంధనలు ఉల్లంఘించే వారి మీద తగిన చర్యలు తీసుకుంటామన్నారు. కదిరిని ఉత్తమ ట్రాఫిక్ నిర్వహణా ప్రాంతంగా ఉంచేందుకు ప్రజలు సహఖరించాలని పట్టణ సిఐ నారాయణరెడ్డి ప్రజలను కోరారు. ముఖ్యంగా చౌక్ బజార్, జీవిమాను సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, తేరు బజార్ ప్రాంతాల్లో ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని వాహనదారులకు, దుకాణ యజమానులకు సిఐ విజ్ఞప్తి చేశారు.



సిఐ నారాయణరెడ్డి

ఉజ్వల భవిష్యత్తు 'కెఎల్ఎన్'తోనే సాధ్యం

నవోదయ, సైనిక్ స్కూల్స్‌లో ప్రవేశానికి ప్రత్యేక శిక్షణ

ఏటా సీట్లు సాధిస్తున్న కెఎల్ఎన్ విద్యార్థులు : కరస్పాండెంట్ రమేష్



ప్రజాశక్తి-కదిరి టౌన్

కరువు కాటకాలకు నిలయమైన ఉమ్మడి అనంతపురం జిల్లాలో విద్యార్థుల్లో నైపుణ్యం, ప్రతిభ ఉన్నప్పటికీ ఆర్థిక స్తోమత లేక ఉన్నత చదువులకు దూరమవుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల్లోని పిల్లలకు తక్కువ ఫీజుతో ఉన్నత విద్యను అందిస్తోంది కెఎల్ఎన్ ఇనిస్టిట్యూట్. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహించే పోటీ పరీక్షలకు సిద్ధం చేసి వారిలోని ప్రతిభ, నైపుణ్యాన్ని వెలికితీసి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్ది విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలన్నదే కెఎల్ఎన్ ఇనిస్టిట్యూట్ లక్ష్యం. తల్లిదండ్రులు లేకున్నా సోదరుడి సహకారంతో పేద కుటుంబం నుంచి వికసించిన విద్యా కుసు మం రమేష్. ఆయన కదిరి ప్రాంతంలోని విద్యార్థులు ఉన్నత శిఖరాలకు చేరుకోవాలనే ఆశయంతో 2018లో కదిరి పట్టణంలో కెఎల్ఎన్ ఇనిస్టిట్యూట్‌ను నెలకొల్పారు. అప్పటి నుంచి ఈ ప్రాంతం నుంచి విద్యార్థులను సైనిక్, నవోదయ ప్రవేశ పరీక్షలకు సిద్ధం చేసి దేశంలోని వివిధ ప్రాంతాల్లోని సైనిక్, నవోదయ స్కూల్స్‌లో విద్యను అభ్యసించే వారు ఎవరంటే వారు కెఎల్ఎన్ విద్యార్థులు అనేలా తీర్చిదిద్దారు.

విద్యార్థులు ప్రతిభ, నైపుణ్యాన్ని ప్రదర్శించేలా..

స్థానిక కెఎల్ఎన్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో కేవలం సైనిక్, నవోదయ ప్రవేశపరీక్షలకు సంబంధించి కాకుండా సివి రామన్, మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలామ్‌లను స్ఫూర్తిగా తీసుకుని విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు రమేష్ తెలిపారు. విద్యార్థులు ఏర్పాటు చేసిన ప్రదర్శనలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ప్రధానోపాధ్యాయుడు రమేష్ మాట్లాడుతూ మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం, సివి రామన్‌లను స్ఫూర్తితో విద్యుర్థుల్లో సృజనాత్మకతను వెలికి తీసి, భవిష్యత్ శాస్త్రవేత్తలుగా ఎదగడానికి మార్గదర్శనం చేస్తామన్నారు. సైన్స్ అభివృద్ధి చెందడం ద్వారా నేడు అనేక భయంకర వ్యాధుల నుంచి ఎంతోమందికి విముక్తి లభించిందన్నారు. విద్యార్థులు తార్కిక విధానంలో ఆలోచిస్తూ, తమలోని ఆలోచనలను జోడించాలన్నారు. పిల్లలు భయాన్ని వదిలి, వినూత్నంగా ఆలోచించాలన్నారు. వారి ప్రతిభను ప్రపంచానికి చాటి చెప్పాలని ఆకాంక్షిం చారు.



విద్యార్థుల విద్యా వైజ్ఞానిక ప్రదర్శన



ప్లేవే మెథడ్ టీచింగ్

వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధతో పాటు స్పెషల్ క్లాసుల నిర్వహణ. పిల్లల ఫలితాలు, సవరించాల్సిన విషయాలు, మెరుగు పరచాల్సిన విషయాల గురించి ప్రతి పరీక్ష తరువాత పేరెంట్ - టీచింగ్ మీటింగ్ నిర్వహణ. విద్యార్థి మానసిక వికాసం, విజ్ఞానానికై ఎడ్యుకేష నల్ టూర్స్, సైన్స్ ఫెయిర్ నిర్వహణ. విద్యార్థి ఆసక్తిని బట్టి వివిధ రకాల స్పోర్ట్స్, యోగా, ఇండోర్, ఔట్ డోర్ గేమ్స్‌లో ప్రావీణ్యత పొందేటట్లు విద్యార్థులను తీర్చిదిద్దుతామన్నారు. వారాంతపు, నెలవారీ అసెస్మెంట్ల నిర్వహణలో ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ. విద్యార్థి నైపుణ్యతను పెంచేందుకు ప్రశాంతమైన వాతావరణంలో ఎక్కడాలేని డిజిటల్ క్లాస్ రూమ్స్, సైన్స్ ల్యాబ్, ప్లే గ్రౌండ్, లైబ్రరీ అందుబాటులో ఉన్నాయన్నారు.

కెఎల్ఎన్ ప్రత్యేకతలు..

కెఎల్ఎన్‌లో ప్రవేశానికి 4, 5, 8వ తరగతి చదువుతున్న పిల్లలందరూ అర్హులు. పిల్లలను సైనిక్ స్కూల్, నవోదయ స్కూల్‌కు పంపితే 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకూ అత్యున్నత ప్రమాణాలతో కూడిన ఉచిత విద్యను పొందవచ్చు. లాంగ్ టర్మ్ కోచింగ్ తీసుకునే బాల బాలికలకు ప్రత్యేక హాస్టల్ వసతి. అత్యంత అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన. మ్యాథ్స్, ఇంగ్లీష్, రీజినింగ్ సబ్జెక్టులను షార్ట్ కట్ మెథడ్‌లో నేర్పించడం. సైనిక్ స్కూల్‌లో ప్రవేశ పరీక్షలో విద్యార్థులు అర్హత సాధించేందుకు దేశవ్యాప్తంగా ఎప్పటికప్పుడు పరిశీలించి సేకరించిన నాణ్యత కలిగిన మెటీరియల్, మోడల్ పేపర్స్ విద్యార్థులకు అందజేయడం.విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీసి క్రమంలో డైలీ స్లిప్ టెస్ట్, వీకెండ్, నెల వారీ గ్రాండ్ టెస్టులు.ప్రతి నెలా నవోదయ, సైనిక్ స్కూల్ మాదిరి పరీక్ష(మాక్ టెస్ట్). బయటి ప్రాంతాలకు తీసుకెళ్లి పరీక్షలు నిర్వహించడం. 2023-24 విద్యా సంవత్సరం నుంచి దేశవ్యాప్తంగా వంద ప్రయివేట్ సైనిక్ పాఠశాలలు అందుబాటులోకి తీసుకొచ్చినట్లు చెప్పారు. ప్రతి నెలా స్టేట్ గెస్ట్ ఫ్యాకల్టీ చేత విద్యాబోధన. 2018-19లో 15 మందికి 10 మంది, 2019-20లో 30 మందికి 14 మంది ఎంపికవగా, 2020 -21లో లాటరీ పద్ధతిలో 20 మంది విద్యార్థులు చేరారు. 2021-22లో 45 మందికి 10 మంది, 2022-23లో 60 మందికి 15 మంది విద్యార్థులు ఎంపికయ్యారు. 2023-24లో 165 మందికి 135 మంది విద్యార్థులు సైనిక్ స్కూల్ పరీక్షలోఉత్తీర్ణత సాధించారు. ముున్ముందు ఎంతో మంది విద్యార్థులను దేశ వ్యాప్త ఉద్యోగాల్లో చేరేలా కృషి చేస్తామన్నారు.


మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్



కదిరి వ్యవసాయ మార్కెట్ కార్యాలయం

చిరు ధాన్యాలకు మార్కెట్ సదుపాయం కల్పిస్తాం

కదిరి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్

ప్రజాశక్తి-కదిరి అర్బన్

సీజనల్ పంటలకు అనుగుణంగా కదిరి మార్కెట్ యార్డులో మార్కెట్ సౌకర్యం కల్పిస్తామని మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్ వెల్లడించారు. ప్రభుత్వ సహకారంతో చిరుధాన్యాల సాగుపై రైతు సంఘాలకు అవగాహన కల్పించడంతో పాటు రైతులు పండించే ఏ పంటకైనా మార్కెట్ సౌకర్యం కల్పించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. మార్కెటింగ్ సదుపాయంపై రైతులకు అవగాహన కల్పించేందుకు ఇప్పటికే మార్కెట్ వ్యాపారులు, ప్రయివేట్ వ్యాపారులతో ఇప్పటికే చర్చలు జరిపామన్నారు. కదిరి ప్రాంతంలో ప్రధాన జీవనాధారమైన వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్న రైతాంగానికి ప్రభుత్వం పూర్తిస్థాయిలో సహకారం అందించడానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ ప్రాంతంలో ఎక్కువ శాతం రైతులు వేరుశెనగ పంట సాగు వైపు మొగ్గు చూపుతున్నారని, అయితే వాతావరణం అనుకూలించకపోవడం, తీవ్ర వర్షా భావ పరిస్థితుల కారణంగా రైతులు ప్రత్యామ్నాయంగా చిరుధాన్యాల సాగుపై దృష్టి సారించాలన్నారు. ఇక కదిరి మార్కెట్ యార్డులో జరుగుతున్న గొర్రెలు, మేకలు, పశువుల సంతలకు కర్నాటక, తమిళనాడు రాష్ట్రాల నుంచి వ్యాపారులు రావడంతో ఈ ప్రాంత రైతులకు జీవనోపాధి లభిస్తుంద న్నారు. మార్కెట యార్డులో మంగళవారం గొర్రెలు, మేకల సంత, బుధవారం ఆవులు, ఎద్దులు, పెద్ద పశువుల సంత నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు స్థానిక ప్రజాప్రతినిధుల సహకారంతో వారంలో ఓ రోజు చిరుధాన్యాల సంత నిర్వహించేందుకు కృషి చేస్తామన్నారు. రైతుకు అండగా నిలిచి దళారుల బెడద లేకుండా చేయడమే ప్రభుత్వ ధ్యేయమన్నారు. రైతు పండించిన పంటకు క్రయ, విక్రయాలు జరగకపోతే మార్కెట్‌లో నిల్వ ఉంచేందుకు గోదాములు ఉన్నాయన్నారు. మార్కెట్ యార్డు పరిధిలో రెండు చెక్‌పోస్టులు ఉన్నాయన్నారు. వారంలో రెండు రోజులు జరుగుతున్న పశువుల సంతలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు కల్పిస్తామన్నారు. పశువులకు తాగునీటి కోసం తొట్టెలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రైతుకు మార్కెట్ పరంగా ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా కలవవచ్చని మార్కెట్ యార్డ్ కార్యదర్శి జగదీష్ తెలిపారు.

ప్రపంచ పుటల్లో 'తిమ్మమ్మ మర్రిమాను'

8.5 ఎకరాల్లో 6,869 ఊడలతో విస్తరించిన తిమ్మమ్మ మర్రిమాను



ప్రజాశక్తి-కదిరి టౌన్

శ్రీసత్యసాయి జిల్లాలోని కదిరి పట్టణానకి 27 కిలోమీటర్ల దూరంలో నంబులపూలకుంట మండలం గూటిబయలు గ్రామంలో తిమ్మమ్మ మర్రిమాను (మహావృక్షం) 8.5 ఎకరాల్లో విస్తరించి ఉంది. ఆ గ్రామంలో కుష్టువ్యాధితో బాధపడుతున్న వీరనాయున్ని అప్పటి రాజులు గంగరాజు గ్రామం నుంచి వెలివేశారు. అప్పుడు తిమ్మమాంబ భర్త వీరనాయునితో కలిసి ఊరి బయట ఉన్న తమ పశువుల పాకనే కుటీరంగా చేసుకుని వ్యాధి గ్రస్తుడైన భర్తకు సేవ చేస్తూ జీవిస్తుంది తిమ్మమ్మ. తిమ్మమ్మ తన ప్రాతివ్రత్య మహిమతో గంగరాజును శపిస్తుంది. కోపోద్రిక్తుడైన రాజు ఆదేశాలతో వారు కోటను వదిలిపోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని చరిత్ర చెబుతోంది. భర్త అనారోగ్యంతో మృతి చెందడంతో అప్పట్లో ఆయన సతీమణి తిమ్మమాంబ సతీసహగమనం చేసేందుకు ఆసక్తి చూపుతుంది. దీంతో ఆ గ్రామ రాజు ఆమెకు పరీక్ష పెడతాడు. 6 నుంచి 8 ఎకరాల విస్తీర్ణంలో వ్యాపించి ఉన్న ఈ మర్రి వృక్షం గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డుల్లో నమోదైంది. రాయలసీమలో అనంతపురం జిల్లాలో నీటి కొరత ఉన్నప్పటికీ తిమ్మమ్మ మర్రిమాను ఆకాశం కనిపించనంత దట్టంగా పెరిగి, పచ్చని ఆకులతో పక్షుల కిలకిలరావాలతో చూపరులను ఆశ్చర్యచకితులను చేస్తోంది. మర్రిమానును 1992లో అటవీ శాఖ ఆధీనంలోకి తీసుకుంది. మర్రిమాను అభివృద్ధిలో భాగంగా గతంలో టిడిపి హయంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక శాఖ తరపున రూ. 34 లక్షల వ్యయంతో అతిథి భవనం, అటవీ శాఖచే

తిమ్మమ్మ జ్ఞాపకార్థం నిర్మించిన ఆలయం



8.5 ఎకరాల్లో 6,869 ఊడలతో మహావృక్షం విస్తరణ

వన్యప్రాణుల సంరక్షణ షెడ్, రూ. 12 లక్షలతో శివఘాట్ నిర్మించారు. ఇటీవల కర్నాటకకు చెందిన కైవారం ట్రస్టు ఆధ్వర్యంలో రూ. 10 లక్షలతో అభివృద్ధి పనులు చేశారు. అప్పట్లో ప్రస్తుత ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ చొరవతో తిరుమల తిరుపతి దేవస్థానం ఆధ్వర్యంలో వెంకటేశ్వరాలయం నిర్మాణం చేపట్టారు. ఈ చెట్టు కింద తిమ్మమ్మ గుర్తుగా చిన్న గుడి ఉంది. అక్కడ ఉన్న శిలా ఫలకం మీద 'తిమ్మమ్మ 1394లో శెట్టి బలిజ చెన్నక్క వెంకటప్ప, మంగమ్మలకు జన్మించింది. 1434లో సతీ సహగమనం చేసింది' అని చెక్కబడింది. తిమ్మమ్మ సతీ సహగమనం చేసిన చోట మొలచిన మొక్కే ఈ రోజు ఇంత పెద్ద మర్రిమానుగా వృద్ధి చెందింది అని భక్తులు భావిస్తారు. ప్రతి శివరాత్రికి ఇక్కడ పెద్ద జాతర జరుగుతుంది. తిమ్మమ్మ మర్రిమాను వృక్షంపై ఏ పక్షి మల విసర్జన చెయ్యవని చెపుతారు. అంతేకాకుండా సాయంత్రం 6 గంటల తర్వాత పక్షులేవీ ఈ చెట్టుపై ఉండవు. ప్రస్తుతం ఈ వృక్షపు మొదలు వద్ద మరొక మొక్క మొదలైంది.

8.5 ఎకరాల్లో విస్తరించిన తిమ్మమ్మ మర్రిమాను

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజక వర్గంలోని నంబులపూలకుంట మండల పరిధిలోని గూటిబయలు గ్రామంలో తిమ్మమ్మ మర్రిమాను ఉంది. ఇది కదిరి పట్టణానికి 26 కిలోమీటర్లు, అనంతపురం నగరానికి వంద కిలో మీటర్ల దూరంలో ఉంది. దక్షిణ భారత దేశంలో అతి పెద్దవృక్షంగా పేరు పొందింది. ఈ మర్రి చెట్టు దాదాపు 5 చదరపు ఎకరాలు కంటే ఎక్కువ విస్తీర్ణంలో వ్యాపించి ఉంది. ఈ చెట్టుకు తిమ్మమ్మ గుర్తుగా ఆ పేరు పెట్టారు. 1989లో తిమ్మమ్మ మర్రిమాను గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం పొందింది. బుక్కపట్నానికి చెందిన వెంకటప్ప, దుంగమాంబ దంపతుల కుమార్తె తిమ్మమాంబను గూటిబయలుకు చెందిన బాలవీరయ్యకు ఇచ్చి వివాహం జరిపించారు. కొంతకాలం అనంతరం వీరయ్య మృతి చెందాడు. భర్త మరణంతో తిమ్మమాంబ సతీ సహగమనానికి సిద్ధమైంది. చితిలోకి దూకేందుకు ఎత్తు కోసం నాలుగు ఎండిన మర్రి గుంజలను(కట్టెలు)నాటారు. ఆ నాలుగింటిలో ఈశాన్య దిశలో నాటిన గుంజ చిగురించి మహావటవృక్షంగా ఎదిగింది. 1989లో సత్యనారాయణ అనే వ్యక్తి ఈ మర్రిమాను ప్రపంచ పుటల్లో స్థానం పొందేందుకు కృషి చేసాడు. 1989లో ప్రపంచంలోనే అతిపెద్ద మర్రిమానుగా గిన్నిస్ రికార్డు సాధించింది. తాజా సర్వేలో 6,869 ఊడలతో 8.5 ఎకరాల్లో విస్తరించి ఉందని తేలింది. మర్రిమానుకు దాదాపు 660 సంవత్సరాలు నిండాయి. మర్రిమాను కిందికి వెళ్తే ఏదో అరణ్యంలోకి వెళ్లిన అనుభూతి కలుగుతుంది. అడుగడుగునా ఓ ఊడ కనిపిస్తుంది. దేనికదే ఇదే చెట్టు మొదలేమో అనిపిస్తుంది. ఆకాశమంత హరిత పందిరి, భూమంతా ఆక్రమించిన వటవృక్షాన్ని చూసిన సంభ్రమాశ్చర్యాల్లో గంటలు నిముషాల్లా గడిచిపోతాయి. తిమ్మమాంబ ప్రాతివ్రత్య మహిమకు తిమ్మమ్మ మర్రిమానుగా ప్రాచుర్యం పొందిన ఈ చెట్టును ఆమెకు ప్రతిరూపంగా చెబుతారు. 16వ శతాబ్దం ప్రథమభాగంలో భర్త బాల వీరనాయకునితో పాటు సహగమనం చేసిన తిమ్మమ్మకు స్థానికులు భక్తిభావంతో ఆలయాన్ని నిర్మించారు. తిమ్మమ్మ గంగరాజు ఆస్థానంలో గూటిబయలు సంస్థానానికి ప్రతినిధిగా ఉన్న బాల వీరనాయకున్ని వివాహం చేసుకుంటుంది. అప్పట్లోనే ఆమె తన సంస్థాన కార్యక్రమాలను చక్కగా నిర్వహించేవారు. సామాజిక సంక్షేమానికి కృషి చేసేవారు.


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
పచ్చని చెట్లు ... ప్రగతికి మెట్లు...
ప్రకృతి వనరులు.. దేశానికి వరాలు...
పర్యావరణ పరిరక్షణ.. సర్వజన సంరక్షణ...
మొక్కలు నాటండి.. పర్యావరణాన్ని రక్షించండి...
చెట్లునాటిన చేతులు... తరతరాలకు ఆరని జ్యోతులు...
పర్యావరణాన్ని మనం రక్షిస్తే.. అది మనల్ని కాపాడుతుంది.
సహజ వనరులను సంరక్షిద్దాం.. పర్యావరణాన్ని పరిరక్షిద్దాం...
అటవీశాఖ అధికారులు, సిబ్బంది, కదిరి



ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
అనునిత్యం ప్రజా సమస్యల పట్ల స్పందిస్తూ, శ్రామిక వర్గ ప్రజల పక్షపాతిగా వారి సమస్యలు వెలుగులోకి తెస్తూ, ప్రభుత్వం సాధించిన ప్రగతిని వెలుగులోకి తెస్తూ, సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ ముందుకు సాగుతున్న ప్రజాశక్తి కి 44వ వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తలుపుల మండల ప్రజలకు తెలుగుదేశం కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు
కంచెం వెంకటేశ్
ఎంపీటీసీ,
ఉదములకుర్తి
తలుపుల మండలం
దేరంగుల గంగరాజు
తెలుగుదేశం పార్టీ
సత్యసాయి జిల్లా
బీసీ సెల్ కార్యదర్శి,
కదిరి నియోజవర్గం, తలుపుల


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవ, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
ప్రజాశక్తి దిన దినాభివృద్ధి చెందుతూ ప్రతి అక్షరం ప్రజల పక్షంగా నిలుస్తూ ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగెత్తి చాటుతూ... 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సందర్భంగా, స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు, రైతు సోదరులకు, ప్రజాప్రతినిధులకు, అధికారులకు, బిజెపి నాయకులకు, కార్యకర్తలకు,శుభాకాంక్షలు...
శ్రీ షేక్ బాబ్జాన్ గారు
భారతీయ జనతాపార్టీ
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ
కార్యవర్గ సభ్యులు,
నంబులపూలకుంట (మం).


ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ.. ప్రజల మన్ననలను పొందిన "ప్రజాశక్తి" దిన పత్రిక 44వ వార్షికోత్సవం శుభాకాంక్షలుమరియు "స్వాతంత్ర్య" దినోత్సవ శుభాకాంక్షలు
ఎన్.కుపేంద్ర రెడ్డి,
ఎర్రదొడ్డి మాజీ సర్పంచ్
రైతు సంఘం అధ్యక్షులు, కదిరి


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలతో...
నాగార్జున హైస్కూల్ కోచింగ్ సెంటర్
SAINIK/NOVODAYA/APRS/RMS
సత్యసాయి స్ట్రీట్, N.P.కుంట
Cell: 9493642273, 9398131194
Are You Aiming to Write
SAINIK / NOVODAYA
Sainik School Coaching
Navodaya Coaching
Arithmetic / Reasoning
IIT Maths
Walk in with Your Dreams Walk out With your bright future
1 నుండి 10వతరగతి వరకు ఇంగ్లీష్ మీడియం
ADMISSIONS ARE OPEN
Hostel Facility Available
Correspondent : Naga Ratnamma



ప్రజాశక్తి 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
బి.బాలాజీ
ఎ.ఎస్.డబ్ల్యూ, కదిరి.
విద్యార్థులు క్రమశిక్షణతో మెలగాలి
పదవ తరగతిలో 100 శాతం
మెనో ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం
స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు
విద్యార్థి తల్లిదండ్రులకు, రైతు సోదరులకు, ప్రజాప్రతినిధులకు అధికారులకు, శ్రేయోబిలాషులకు హృదయపూర్వక శుభాకాంక్షలు
డి.ఆంజనేయులు
బి.సి హాస్టల్ వార్డెన్, గాండ్లపెంట
గాండ్లపెంట మండలం


ప్రజాశక్తికి 44వ వార్షికోత్సవం, స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు...
నిరంతరం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ముందుకు సాగుతూ అన్ని వర్గాల ప్రజల మన్ననలను పొందుతూ నేడు 44వ వార్షికోత్సవం జరుపుకుటుంటున్న ప్రజాశక్తి దినపత్రిక మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ... తలుపుల మండల ప్రజలకు ఉపాధి కూలీలకు, ఫీల్డ్ అసిస్టెంట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు స్వాతంత్ర్య దినోత్సవ మరియు ప్రజాశక్తి 44 వార్షికోత్సవ శుభాకాంక్షలు...
హారూన్ రషీద్
ఏపీవో, మహాత్మాగాంధీ
జాతీయ ఉపాధి హామీ పథకం,
తలుపుల మండలం,
శ్రీసత్యసాయి జిల్లా.


ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ.. ప్రజల మన్ననలను పొందిన "ప్రజాశక్తి" దిన పత్రిక 44వ వార్షికోత్సవం సందర్భంగా తెలుగుదేశం నాయకులకు, కార్యకర్తలకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు మరియు "స్వాతంత్ర్య" దినోత్సవ శుభాకాంక్షలు
వై.అంజనప్ప
సొసైటీ మాజీ అధ్యక్షులు
నల్లచెరువు.
యస్.జయరాజు
టిడిపి నాయకులు
తనకల్లు


ప్రజాశక్తి దినపత్రిక
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
ప్రజాసమస్యలను నిత్యం వెలుగులోకి తెస్తూ.. ప్రజల పక్షాన నిలుస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు 44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు.. మరియు "స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు
శానిటేషన్ ఎన్విరాన్మెంట్ సెక్రటరీలు
కదిరి పురపాలక సంఘం


ప్రజాశక్తికి 44వ
వార్షికోత్సవ శుభాకాంక్షలు
స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
ప్రజాసమస్యలను నిత్యం వెలుగులోకి తెస్తూ..
ప్రజల పక్షాన నిలుస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు "స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు
తులసి ప్రసాద్
ఏ.ఈ.పంచాయితీరాజ్
మధుసూదన్
డి.ఈ.పంచాయితీరాజ్
సబ్ డివిజన్ ఇంజనీర్లు మరియు సిబ్బంది


ప్రజాశక్తి
దినపత్రిక
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం
5 సం॥లలోపు బాల బాలికలను
బడులకు పంపండి
పౌష్టికాహార లోపంతో
బాధ పడకూడదన్నది ప్రభుత్వ లక్ష్యం
ప్రజాసమస్యలను నిత్యం వెలుగులోకి తెస్తూ..
ప్రజల పక్షాన నిలుస్తున్న "ప్రజాశక్తి" దినపత్రికకు
44వ వార్షికోత్సవ శుభాకాంక్షలు..
మరియు "స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు
మీ..
శ్రేయోభిలాషి


స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు
44
వార్షికోత్సవం
ప్రజాశక్తి
దినపత్రిక
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ..
ప్రజల మన్ననలను పొందిన
"ప్రజాశక్తి" దిన పత్రిక 44వ వార్షికోత్సవం
శుభాకాంక్షలు.
మరియు ప్రజలకు "స్వాతంత్ర్య"
దినోత్సవ శుభాకాంక్షలు
రంగారెడ్డి
కౌన్సిలర్, కదిరి


హజ్రత్ ఉమర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్
నర్సరీ నుండి 10వ తరగతి వరకు
పాఠశాలలోనే విద్యార్థి భవిష్యత్తు నిర్మితమవుతుంది.
సుబహానియ మస్జీద్ వెనుక, రైల్వే స్టేషన్ దగ్గర,కదిరి-515591
ప్రజాశక్తి
దినపత్రిక
44వ వార్షికోత్సవ
శుభాకాంక్షలు
వాస్తవాలను వెలుగులోకి తెస్తూ.. ప్రజల మన్ననలను
పొందిన "ప్రజాశక్తి" దిన పత్రికకు 44వ వార్షికోత్సవం
శుభాకాంక్షలు .మరియు
"స్వాతంత్ర్య దినోత్సవ" శుభాకాంక్షలు
హజ్రత్ ఉమర్
కరస్పాండెంట్,


స్వాతంత్ర్య దినోత్సవ
శుభాకాంక్షలు
పుట్టినరోజు
శుభాకాంక్షలు
ప్రజాశక్తికి
44వ
వార్షికోత్సవ
శుభాకాంక్షలు
వయస్సులో చిన్న..
సేవలో మిన్న..!
అహర్నిశలు జనసేన పార్టీ బలోపేతం కోసం
"అమర్"
అమర్ కార్తికేయ
ఎంపిటీసీ, బాలసముద్రం, తనకల్లు మం॥
జనసేన పార్టీ
పింఛన్ పంపిణీ
పి.పి.ఇ.కిట్ కరోనా
గౌ॥శ్రీ కందికుంట
వెంకట ప్రసాద్
ఎమ్మెల్యే, కదిరి నియోజకవర్గం
స్థానిక సమస్యలపై జనసేన అధినేతకు
ఎంపిటీసీ అమర్ కార్తికేయ వినతిపత్రం విన్నవిస్తు
తనకల్లు మండల పరిధిలోని కొక్కంటి క్రాస్‌కు చెందిన సుంకర అమర్‌నాథ్ తన చిన్న తనం నుండే సేవా గుణాన్ని అలవర్చుకున్నాడు. అందరిలో ఒక్కడిగా కాకుండా తను ప్రత్యేకంగా ఉండాలని చిన్నప్పటి నుండి తపనతో ఉండేవాడు.చిన్ననాటి నుండే సేవాగుణం అలవాటు పడింది. చిన్నతనంనుంచి కష్టించే తత్వం అలవాటైంది. చదువుకునే సమయములోనే ఇంటింటికి దినపత్రికలను వేసేవాడు, వచ్చిన ఆ సొమ్ముతోనే సహాయం చేసేవారు. ఆ కుటుంబ నేపథ్యం గురించి చెప్పాలంటే అతని తండ్రి అతను చదువుకునే సమయంలోనే ఆకాలమరణం చెందాడు.తల్లి అమర్‌ను అల్లారు ముద్దుగా పెంచుకుంటూ కూలీకి వెళ్లి చదువించుకుంటూ వచ్చేది.1వ తరగతి నుండి 5వ తరగతి వరకు ఎన్.పి.కుంట మండలం, తిమ్మమ్మ మర్రిమానులో 6వ తరగతి నుండి ఇంటర్ మిడియట్ వరకు తనకల్లు ఎన్.జి.ఎన్.ఆర్.జూనియర్ కళాశాలలో చదివాడు.అనంతరం డిగ్రీ చదవడం కొరకు కదిరి ఎస్టీ.ఎస్.ఎన్.కాలేజీలో డిగ్రీ పూర్తి చేశాడు.అనంతరం తనకు ఆరాధ్య నటుడైన పవన్ కళ్యాన్ స్థాపించిన జనసేనా పార్టీలో చురుకుగా వ్యవహరిస్తూ అనేక సామాజిక సేవా కార్యక్రమాలు చేసేవాడు.అతని చురుకు దనాన్ని, సేవా భావాన్ని గమనించిన అతని మిత్రులు జనసేన పార్టీ నాయకులు స్థానిక సంస్థ ఎన్నికలలో బాల సముద్రం ఎంపిటిసిగా పోటీలో నిలపగా అతని మంచి మెజార్టీతో గెలుపొందాడు.ఈ విజయంతో అతని పేరు రాష్ట్ర స్థాయిలో మారుమ్రోగి పోయింది.ఎందుకంటే రాయలసీమ వ్యాప్తంగా జనసేన పార్టీ తరుపున పోటీ చేసిన ఉద్దండులను మించి అతను గెలుపొందడం అతనికి మంచి పేరు తీసుకురావడం జరిగింది.అదే మంచి పేరును కొనసాగిస్తూ..కొన్ని సాంకేతిక కారణాలతో పెంఛన్ రానీ కొంతమంది వృద్ధులకు దాతల సహకారంతో వారి ఇంటి వద్దకే పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టి శభాష్ అనిపించుకున్నాడు. అంతేకాక స్థానిక సమస్యలపై పలుమార్లు జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు విన్నవించడం జరిగింది. అదే విధంగా కరోన కష్టకాలంలో ఎంతో మంది వారి ఇంట్లో కుటుంబ సభ్యులను తాకడానికి కూడా భయపడుతున్న సమయంలో ధైర్యంగా ధహన సంస్కారం చేపట్టం జరిగింది. అంతేకాకుండా ఎవరికి ఏ ఆపద వచ్చిన దాతల సహకారంతో వారిని ఆదుకోవడంలో తనకుంటూ ఒక ప్రత్యేకతను చాటుకున్నాడు.జనసేన పార్టీ అధినేత గుర్తించి అతనికి రాయలసీమ జనసేన కో॥కన్వీనర్ పదవిని కట్టబెట్టింది.మరిన్ని మంచే సేవా కార్యక్రమాలతో ముందుకు వెళ్లాలని ఎంతో మంది పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించాలని మండల ప్రజలు కోరుతున్నారు.
ఇట్లు.. జనసేన యూత్-తనకల్లు మం॥


శ్రీశ్రీశ్రీ హజరత్ రహంతుల్లా షా ఖాద్రి గారి దివ్యాశీస్సులతో...
SADHANA
TECHNO SCHOOL
SADHANA HIGH SCHOOL
Nursery to X Class Residential School
Opp. Degree College, Anantapuramu Road, KADIRI - 515 591.
100% Result
కలల సాధనకు సోపానం...
ఉన్నత ఆలోచనలు.. అత్యుత్తమ విలువలు... ఉజ్వల భవిష్యత్తు....
గత 18 సంవత్సరాల నుండి అన్ని వర్గాల వారికి అందుబాటులో ఉంటూ నాణ్యమైన విద్యను అందించి విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసి కదిరి పట్టణంలోనే అగ్ర పాఠశాలల్లో ఒకటిగా కొనసాగుతున్న మన సాధన
2023-24 విద్యా సంవత్సరం యస్.యస్.సి. ఫలితాలలో స్టేట్ 5వ ర్యాంకును సాధించి మీ నమ్మకాన్ని మరింత చూరగొన్న మన సాధన
State 5th Rank
595
యోజన
589
చరిష్మిత
586
సునంద
ప్రతి నలుగురిలో ఒక్కరికి 550 పైగా మార్కులు మరియు
ప్రతి ముగ్గురిలో ఇద్దరు 500కు పైగా మార్కులు సాధించి
100% ఫలితాలతో కదిరి పట్టణంలో నెంబర్ వన్‌గా నిలిచిన
మన 'సాధన'
550 మార్కులకు పైగా 18 మంది మరియు 500 మార్కులకు పైగా 39 మంది విద్యార్థులు మార్కులు సాధించారు.
585
ప్రసూన
582
హుజైఫ్
578
ఉమ్మేసారియా
574
లేఖన
573
జ్ఞాన కీర్తి
573
నిశాంత్
573
డింపుల్ రాణి
571
సంతోష్ రెడ్డి


విద్య! వినయం!! క్రమ-శిక్షణ!!!
Regd. by Govt. of A.P.
Regd. No. 42/2022
K.L.N.
Sainik & Navodaya Coaching Center
సైనిక్ & నవోదయ కోచింగ్ సెంటర్
సైనిక్ స్కూల్ & నవోదయ వారు నిర్వహించే ప్రవేశ పరీక్షలకు లాంగ్‌టర్మ్ కోచింగ్ ఇవ్వబడును.
బండారు నగర్, అనంతపురం రోడ్, కదిరి సెల్ :9398629919, 9494689919
249/300
223/300 204/300 190/300 190/300 185/200 186/300 181/300 185/300 210/300 204/300 172/300 164/300 183/300
Language : 36/50
Maths : 135/150
Inteligency : 42/50
G.K. : 36/50
Total : 249/300
వివరాలకు సంప్రదించండి :
కరస్పాండెంట్ ఎ. రమేష్, M.Tech.,
Cell: 9398629919,
Office :08494-292152
సి. సురేఖ, అకడమిక్ అడ్వైజర్
అడ్మిషన్లు ప్రారంభమైనవి.
హాస్టల్ వసతి కలదు
గురుకులం
సైనిక్ స్కూల్
నవోదయ
క్లాసులు ప్రారంభమైనవి

ప్రజాశక్తి అప్రతిహత ప్రస్థానం


తాడేపల్లిలోని ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం



తెలుగు నేలపై ప్రారంభమైన మొట్టమొదటి దినపత్రిక ప్రజాశక్తి. 1942లో వారపత్రికగా ప్రారంభమై 45లో దినపత్రికగా ఎదిగింది. ఇప్పటికి ప్రజాశక్తి స్వర్ణోత్సవాన్ని కూడా పూర్తి చేసుకుని 79 ఏళ్లుగా పురోగమిస్తోంది. ఈ 79 ఏళ్ల గమనంలో అనేక ఆటుపోట్లను, ఎత్తుపల్లాలనూ అధిగమించింది. 44 ఏళ్ల క్రితం ప్రజాశక్తి దినపత్రికగా పున:ప్రారంభమై నాలుగు దశాబ్దాలు పూర్తి చేసుకుని 44వ వార్షికోత్సవం జరుపుకుంటున్న సమయం ఇది. ప్రారంభమైంది మొదలు పాఠకుల ఆదరణ, శ్రేయోభిలాషుల సహకారంతో అప్రతిహతంగా పురోగమిస్తోంది. ప్రజా ఉద్యమంలోనూ, పత్రికా రచనల్లోనూ సవ్యసాచిలా రాణించిన మోటూరు హనుమంతరావు సంపాదకత్వంలో, మహానేత పుచ్చలపల్లి సుందరయ్య దార్శనికతలో 1981 ఆగస్టు 1న

విజయవాడ కేంద్రంగా ప్రారంభమైన ప్రజాశక్తి అనతి కాలంలోనే ఉమ్మడి రాష్ట్రంలో 10 కేంద్రాలకు విస్తరించింది. నవ్యాంధ్రప్రదేశ్‌లో నేడు 8 కేంద్రాల నుంచి ప్రచురితమవుతోంది. పత్రికా రంగంలో వస్తున్న ఆధునిక సాంకేతికను అందుకోవడానికి ప్రయత్నిస్తోంది. రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా పోరాటాలకు అక్షరసాయాన్ని అందిస్తూ ప్రత్యామ్నాయ జర్నలిజాన్ని ప్రోత్సహిస్తోంది. ప్రజల సహకారం, సిబ్బంది నిబద్ధత ఆధారంగా ప్రజాశక్తి పయనం ముమ్మందుకు సాగుతోంది. రాష్ట్ర విభజన అనంతరం హైదరాబాద్ నుండి విజయవాడకు తరలి వచ్చిన ప్రజాశక్తి ప్రధాన కార్యాలయం కొన్నాళ్లు అద్దెభవనంలో సాగింది. ఇప్పుడు 2020 నవంబరు 6వ తేదీన రాష్ట్ర రాజధాని కేంద్రం తాడేపల్లిలో నిర్మాణం పూర్తి చేసుకున్న సొంత భవనం నుండి కార్యకలాపాలను సాగిస్తూ అప్రతిహతంగా పురోగమిస్తోంది.

ప్రజాశక్తి వారపత్రికగా నడిచింది. వారపత్రిక తేవడానికి అవసరమైనంత మేరకు కంపోజింగ్, ప్రెస్ ఉన్నాయి. దినపత్రికగా తీసుకురావడానికి చాలా సిబ్బంది కావాలి. యంత్రాంగమూ పెరగాలి. మూడు నెలల ముందు సన్నాహాలు మొదలయ్యాయి. సుందరయ్య ప్రత్యక్షంగా పర్యవేక్షించారు. మోటూరు హనుమంతరావు పత్రికా నిర్వహణ సంబంధమైన ఏర్పాట్లు చూశారు. ప్రజాశక్తి దినపత్రికగా రాబోతుందన్న వార్త వామపక్ష ప్రగతిశీల వాదులకు ఎంతో ఉత్సాహాన్నిచ్చింది. నాయకుల ద్వారా దాతలు సహాయ సహకారాలు అందజేశారు. పుచ్చలపల్లి సుందరయ్య అధ్యక్షతన నిర్వహించిన సభలో ఎ.ఎం.ఎస్ నంబూద్రిపాద్ పత్రిక తొలి ప్రతిని ఆవిష్కరించారు. ఆ సందర్భంగానే సుందరయ్య... కమ్యూనిస్టులు పత్రికను ఎంత విలువైనవిగా పరిగణిస్తారో వివరించారు. అప్పటివరకూ విశాలాంధ్ర మాత్రమే వామపక్ష దినపత్రికగా వెలువడుతుండేది. కమ్యూనిస్టు పత్రికలంటే అదే నమూనాలో ఊహించేవారు. సాధారణ వార్త ఎంత ముఖ్యమైనదైనా, అంతకంటే పార్టీ సంబంధమైన వార్తకే ప్రథమ ప్రాధాన్యతనివ్వడం, ఉద్యమ సంబంధమైన నాయకుల ప్రకటనలు మొదటిపేజీలో ఇవ్వడం ఇందులో ప్రధానాంశం. అయితే ప్రజాశక్తిని కేవలం వ్యూస్ పేపరుగా కాక న్యూస్ పేపర్‌గా తీసుకురావాలని నాయకత్వం భావించింది. అంటే కేవలం పార్టీ సంబంధిత వార్తలు మాత్రమే కాకుండా, అన్ని రకాలైనవి ఇవ్వాలని నిర్ణయమైంది. ఇదో కొత్త ఒరవడి. అయితే దాన్ని సంపూర్ణం గావించడానికి చాలా కాలం పట్టింది. ప్రజాశక్తి దినపత్రిక పున్నప్రారంభమైన కొద్ది రోజుల్లోనే కారల్ మార్క్స్ శతజయంతి ఉత్సవాలు వచ్చాయి. అ పైన సిపిఎం జాతీయ మహాసభలు విజయవాడలో అపూర్వంగా జరిగాయి. ఇవన్నీ కూడా పాఠకులకు ఆసక్తికరమైన సందర్భాలు కావడంతో పత్రిక చురుగ్గా నడిచింది. ఆదివారం అనుబంధం విభిన్నంగా ఉందని అభినందనలు వచ్చాయి. పెద్ద యంత్రాంగం లేకున్నా ఉత్సాహవంతులైన యువ పాత్రికేయులే శ్రమపడి రాస్తుండేవారు.

ప్రత్యేకతలు... ప్రతిబంధకాలు

1984లోనే తొలిసారిగా పరిశ్రమల సంచిక, స్వాతంత్ర్య దినోత్సవ ప్రత్యేక సంచికలు విడుదలయ్యాయి. ఇవన్నీ పత్రిక స్థాయి పెరిగేందుకు దోహదపడ్డాయి. 1984లో ఇందిరాగాంధీ హత్య జరిగినప్పుడు ప్రజాశక్తి ప్రచురించిన పెద్ద ఫొటో హిందూ దినపత్రిక తర్వాత అత్యుత్తమంగా ఉన్నట్లు ప్రశంసించారు. ఇవన్నీ ఉన్నా న్యూస్ ప్రింట్ వ్యయం, జీతభత్యాలు వగైరాలు పెరగడంతో, పత్రిక నిర్వహణ కష్టంగా మారింది. అడ్వర్‌టైజ్‌మెంట్లు చాలని స్థితి. ఆ దశలో యాజమాన్యం ఆరు పేజీల పత్రికను నాలుగు పేజీలకు తగ్గించాలని నిర్ణయించింది. ఇతర పత్రికల పోటీని తట్టుకోవడమే కష్టంగా ఉన్న తరుణంలో ఉన్న పేజీలను తగ్గించడం, పత్రికల్లో వచ్చే ప్రధాన విషయాలేవీ దెబ్బతినకుండా ముందే తగు ప్రణాళిక తయారైంది. ఏమైనా ప్రజాశక్తి రాజకీయ నిబద్ధత, పాఠకాభిమానం దాన్ని నిలబెట్టాయి.

ఈ కాలమంతటా సాంకేతికంగానూ, సిబ్బంది దృష్ట్యాను ప్రజాశక్తి హంగులు సమకూర్చుకుంటూనే వచ్చింది. ఉన్నంతలో అదనపు ఆకర్షణలు, శీర్షికలను జత చేసింది. అన్నిటికన్నా ముఖ్యంగా రాజకీయ నైశిత్యాన్ని నిలబెట్టడంలో విశేష కృషి చేసింది. రాష్ట్రంలోని రాజకీయ సీనియర్ నాయకుల్లో ఒకరుగా, కమ్యూనిస్టు వ్యాఖ్యాతల్లో అగ్రగణ్యుడుగా పేరెన్నికగన్న మోటూరు సంపాదకీయం దానికి పెద్ద పెట్టుబడి కాగా, ఉత్సాహం, అంకితభావం గల సంపాదకవర్గం, యాజమాన్యం, సిబ్బంది దాన్ని ముందుకు నడిపే సైన్యంగా పనిచేశారు. అప్పటికే రంగంలో ఉన్న పత్రికలకు ధీటుగా అది ముందుకు సాగింది.

1984 ఎన్నికల పోరాటంలో ప్రజాశక్తి ఇచ్చిన సమాచారం, ప్రత్యేక ఫీచరింగ్ నినాదాలు వంటివి అందరినీ ఆకర్షించాయి. 1985లో కారంచేడులో దళితులపై హత్యాకాండ జరిగింది. ఆ వార్తను ముందుగా ఇచ్చిన వాటిలో ప్రజాశక్తి ఒకటి. తర్వాత కూడా ఆ వివరాలను ప్రత్యేక ప్రాధాన్యతతో ఇస్తూ వచ్చింది. 1985 మే 25న సుందరయ్య కన్నుమూశారు. పత్రిక మొదటి పేజీలో ఆయన పెద్ద ఫోటోతో రాసిన లీడ్ పాఠకులను కదిలించింది. లౌకిక పార్టీల ఆధ్వర్యంలో సాగిన ఉద్యమాలకు ఎప్పుడూ ప్రజాశక్తి వాణిలా పని చేస్తూ వచ్చింది. దానితో పాటు పలు శీర్షికల ద్వారా రాజకీయ, సైద్ధాంతిక చైతన్యం పంచిపెట్టింది.

1988 డిసెంబర్‌లో వంగవీటి మోహనరంగా హత్యానంతరం అల్లర్లు తీవ్ర ఉద్రిక్తతలకు దారితీశాయి. సంయమనంతో, సమతుల్యతతో వ్యవహరించి వాస్తవాలను వెలికితీసి ప్రచురించింది. 1987 తర్వాత రాజీవ్‌గాంధీ బోఫోర్స్ కుంభకోణం దేశాన్ని కుదిపేసింది. ఆ సమాచారాన్ని తేవడంలో ప్రజాశక్తి ప్రముఖ పాత్ర వహించింది. హిందూ దినపత్రిక సహ సంపాదకునిగా ఉన్న ఎన్.రామ్ బోఫోర్స్ కుంభకోణం తాలూకా కీలక పత్రాలను తమ పత్రికలో ప్రచురించడానికి అప్పటి సంపాదకులు అంగీకరించనందున ఇతర పత్రికల ద్వారా విడుదల చేశారు. తెలుగులో ఆయన ప్రజాశక్తిని ఎంచుకున్నారు. బోఫోర్స్ వార్తల ఫీచరింగ్‌తో వచ్చిన ప్రజాశక్తి మార్కెట్లో పెద్ద సంచలనమైంది. ఆ నేపథ్యంలో 1989లో కేంద్రంలో నేషనల్ ఫ్రంట్ ప్రభుత్వం వచ్చింది. రాష్ట్రంలోని తెలుగుదేశం ఓడిపోయి, కాంగ్రెస్ అధికారం చేపట్టడంతో ప్రజాశక్తి రాజకీయ బాధ్యత పెరిగింది. రాజకీయాంశాలతో పాటు పత్రిక ఆదాయాన్ని పెంచే అడ్వర్‌టైజ్‌మెంట్లు, ఇతర యంత్రాంగాన్ని పెంచుకోవడంపై కేంద్రీకరణ పెరిగింది.

1991లో దశమ వార్షికోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎన్.రామ్ ప్రజాశక్తి సాంకేతిక పద్ధతులను చూసి ఆనందాశ్చర్యాలు వెలిబుచ్చారు. చేతి కంపోజు నుంచి ఒకేసారి పేజినేషన్‌కు వెళ్లారంటే బూర్జువా దశను దాటి సోషలిస్టు దశలోకి ప్రవేశించారన్న మాట అని చమత్కరించారు. సుందరయ్య రాజకీయాలతో పాటు సాంకేతిక అభివృద్ధి గురించి తనతో తరచూ చర్చించేవారని, ప్రజాశక్తిని చూస్తుంటే ఆయన కలలు నిజమైనట్లు అనిపిస్తోందని రామ్ కరతాళధ్వనుల మధ్య అన్నారు. పదో వార్షికోత్సవానికి సోదర పత్రికల సంపాదకులందరూ హాజరై అభినందించారు.

కొత్త పుంతలు

విద్యుచ్ఛక్తి ఉద్యమంతో మొదలెట్టి ప్రజాశక్తి ప్రజా ఉద్యమాలతో, ప్రపంచీకరణ వ్యతిరేక పోరాటాలతో పూర్తిగా మమేకమైంది. పత్రికలో శీర్షికలు పెరుగుదలే కాక మరింత జనరంజకంగా మారాయి. యంత్రాంగం విస్తరించింది. చిరకాలంగా ఉన్న లోగో సహా అనేక మార్పులు జరిగాయి.

2001లో 20వ వార్షికోత్సవంలో తిరుపతి ఎడిషన్ మొదలైంది. ఇక ఆ తర్వాత చకచకా ఎడిషన్లు పెరిగాయి. ఖమ్మం, కర్నూలు, రాజమండ్రి, కరీంనగర్, శ్రీకాకుళం, ఒంగోలు ఎడిషన్లు వచ్చాయి. ఇంతేకాక వందల సంఖ్యలో కంప్యూటర్ కేంద్రాలు వెలిశాయి. జిల్లా సబ్ సెంటర్లు ఏర్పడ్డాయి. 2004 నుంచి జిల్లాల టాబ్లాయిడ్స్ కూడా మొదలయ్యాయి. సిబ్బంది పెరిగారు. పెరిగిన యంత్రాంగం, విస్తరించిన పునాది, మారిన థృక్పథం ఇవన్నీ కలిసి ప్రజాశక్తిని తెలుగు పత్రికా లోకంలో ఒక విలక్షణ ప్రగతిశీల పత్రికను చేశాయి. ఫలితంగా దాని ప్రతిష్ట, ప్రజాదరణ పెరిగాయి. 1997లో విశాఖ ఎడిషన్ రాష్ట్రంలో మూడో ఎడిషన్‌గా, 2006 నవంబరు 7వ తేదీన శ్రీకాకుళం ఎడిషన్ రాష్ట్రంలో తొమ్మిదో ఎడిషన్‌గా, ఆ తర్వాత ఒంగోలు పది, అనంతపురం 11 ఎడిషన్‌గా ప్రారంభమయ్యాయి. రాష్ట్ర విభజన అనంతరం నవ్యాంధ్రప్రదేశ్‌లో ప్రజాశక్తి కొనసాగుతోంది. తెలంగాణలో 2015 మార్చి 21 నుంచి 'నవ తెలంగాణ' పత్రికగా రూపాంతరం చెందింది.


ప్రజాశక్తి రజతోత్సవ సభలో పాల్గొన్న అప్పటి ప్రధాని మన్మోహన్‌సింగ్, ముఖ్యమంత్రి వైఎస్.రాజశేఖర్‌రెడ్డి (ఫైల్‌ఫొటో)

మరిన్ని ఎడిషన్లు

1994లో హైదరాబాదు ఎడిషన్ ప్రారంభమైంది. ఆ ప్రతిపాదనకు మొదట చాలా మంది భయపడ్డారు. కానీ అధునాతన సాంకేతిక సదుపాయాలతో సులభంగానే ఎడిషన్ ప్రారంభమైంది. జయప్రదంగా నడిచింది. ఇది తెలుగులో వామపక్ష పత్రికల చరిత్రలో కొత్త అధ్యాయం. తర్వాత కాలంలో ప్రత్యేక సంచికలు మరింత ఎక్కువగా వచ్చాయి. పత్రిక ఎనిమిది పేజీలైంది. శీర్షికలు పెరిగాయి. కంప్యూటర్ కేంద్రాలు పెరిగాయి. 1999లో పత్రిక కేంద్ర కార్యాలయం విజయవాడ నుంచి హైదరాబాద్‌కు మారింది.

అనంతలో ప్రజాశక్తి ఎడిషన్ ప్రారంభం

2017 ఆగస్టు 7వ తేదీ అనంతపురం జిల్లాలో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. అంతకు మునుపు కర్నూలు ఎడిషన్ కేంద్రంగా అనంతపురం జిల్లా పేజీలు ముద్రణ అయ్యేవి. జిల్లా పాఠకులకు ప్రజాశక్తిని మరింత చేరువ చేయాలన్న ఉద్ధేశంతో ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. కేవలం రెండు నెలల వ్యవధిలోనే ఎడిషన్ కార్యాలయాన్ని అందుబాటులోకి తీసుకొచ్చారు. అప్పటి సమాచార శాఖ మంత్రి, ఇప్పటి రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, మాజీ ఎమ్మెల్సీ గేయానంద్, అప్పటి ప్రజాశక్తి ఎడిటర్ ఎంవిఎస్.శర్మతో పాటు పలువురు ప్రజాశక్తి అభిమానులు, పాఠకుల సమక్షంలో ఎడిషన్‌ను ప్రారంభించారు. అప్పటి నుంచి జిల్లాలోనే ప్రజాశక్తి పత్రిక ముద్రణ అవుతూ పాఠకులకు ఉదయాన్నే చేరుతోంది.

మరో మలుపు

1990 ప్రజాశక్తిలో మరో మలుపు. అందులో ఒకటి కంప్యూటర్ల ప్రవేశం. మరొకటి రంగురంగుల ప్రత్యేక సంచికల ప్రారంభం. అప్పటికే పలు దినపత్రికలు కంప్యూటర్లను ప్రవేశ పెట్టాయి. కాస్త ఆలస్యమైనా సమగ్రంగా ప్రజాశక్తి కంప్యూటరీకరణను చేపట్టింది. ఉద్యమ శ్రేయోభిలాషి కొండయ్య అందుకు దోహదపడ్డారు. 1999 మే 19 నుంచి కంప్యూటర్ మీద తేవాలనుకుంది. సిబ్బంది ఉత్సాహం వల్ల మే 1 నుంచే తేగలిగారు. ఇతర పత్రికలు మ్యాటర్ వరకూ కంప్యూటర్‌పై చేసి, లే అవుట్, పేస్టింగ్ చేసేవి. కానీ ప్రజాశక్తి ఒకేసారి పేజీనేషన్ చేయడం విశేషం. కంప్యూటర్ వ్యవస్థను లోతుగా అధ్యయనం చేసిన సిబ్బంది, బాధ్యులు అనేక నూతన ప్రక్రియలను అన్వేషించారు. ఆ విధంగా పత్రిక కొత్త ఆకర్షణ సంతరించుకోవడానికి దోహదపడ్డారు. 1990లో గోదావరి గైడ్ పేరిట పుష్కరాల ప్రత్యేక సంచిక వచ్చింది. ప్రజాశక్తి ప్రత్యేక సంచికలు ప్రతిష్టాత్మకంగా రావడానికి అది నాంది పలికింది.

కదిరిని ఆదర్శ నియోజకవర్గంగా మారుస్తాం

ప్రజాశక్తితో ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్



ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

ప్రజాశక్తి : గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుత తరుణంలో కూడా సరైన రహదారు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు.?

ఎమ్మెల్యే : గతంలో పంచాయతీ రాజ్ శాఖ మంత్రిగా నారా లోకేష్ ఉన్నప్పుడు రహదారుల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు ప్రారంభించే సమయానికి ఎన్నికలు వచ్చాయి. ఆ నిధులతోనే గత ప్రభుత్వం అరకొరగా పనులు చేసింది. ప్రస్తుతం ఉపాధి హామీ పథకం ద్వారా ప్రతి మండలానికి మూడు కోట్ల నిధులతో రహదారుల అభివృద్ధికి చర్యలు తీసుకుంటాం. ప్రతి గ్రామానికి రహదారి సౌకర్యం కల్పించాలన్నదే తమ ప్రభుత్వ లక్ష్యం.

ప్రజాశక్తి : మున్సిపాలిటీలో డ్రెయినేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉంది. ఈ సమస్యను ఎలా పరిష్కరిస్తారు..?

ఎమ్మెల్యే : గత టిడిపి పాలనలో డ్రెయినేజీ కాలువలు నిర్మించాం. వైసీపీ అధికారం చేపట్టాక డ్రెయినేజీ వ్యవస్థ పూర్తిగా నిర్వీర్యమైంది. ఇప్పుడు టిడిపి అధికారంలోకి వచ్చాక డ్రెయినేజీల అభివృద్ధిపై దృష్టి సారించాం. ఇప్పటికే డ్రెయినేజీల్లో పుడికతీత పనులు ప్రారంభించాం. మిగిలిన సమస్యలను కూడా పరిష్కరిస్తాం.

ప్రజాశక్తి : కదిరి నియోజకవర్గ పరిధిలోని చాలామంది ఇతర ప్రాంతాలకు వలసలు వెళుతున్నారు.. వాటిని ఎలా నివారిస్తారు..?

ఎమ్మెల్యే : నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగులు, యువతకు అవసరమైన పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కృషి చేస్తున్నాం. సొంత ప్రాంతాల్లో జీవనోపాధి కల్పించడానికి ఆర్గానిక్ కేంద్రాలను ఏర్పాటు చేయడానికి ఇప్పటికే ప్రణాళిక సిద్ధం చేశాం. దీనిపై కొన్ని సంస్థలతోనూ మాట్లాడాం.

ప్రజాశక్తి : గంజాయి, మట్కా, లాటరీ నివారణకు ఎలాంటి చర్యలు తీసుకుంటారు.?

ఎమ్మెల్యే : వైసిపి ప్రభుత్వ పాలనలో గంజాయి మొక్కలు వనాలుగా మారాయి. వీటికి అలవాటు పడి యువత జీవితాలు నాశనం అవుతున్నాయి. గత ప్రభుత్వం గంజాయి సంస్కృతిని ప్రోత్సహించింది. టిడిపి ప్రభుత్వం అధికారం చేపట్టాక గంజాయి, లాటరీ, కల్తీ మద్యం తదితర అసాంఘిక కార్యక్రమాలపై ఉక్కుపాదం మోపింది.

ప్రజాశక్తి : విద్యార్థులకు అవసరమైన టెక్నికల్ కళాశాలలు రప్పించడానికి చర్యలు చేపడతారా.?

ఎమ్మెల్యే : ఇంజినీరింగ్ కళాశాలను కదిరి నియోజకవర్గంలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకున్నాం. గతంలో టిడిపి ప్రభుత్వంలో మైనార్టీలకు కళాశాల మంజూరు చేశా. కొంత మేర పెండింగ్ ఉన్న పనులను కూడా గత వైసిపి ప్రభుత్వం పూర్తి చేయలేక నిర్వీర్యం చేసింది. త్వరలోనే మైనార్టీ కళాశాలను పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులో తెస్తాం.

ప్రజాశక్తి : కదిరి, రాయచోటి ప్రధాన రహదారి అధ్వానంగా తయారైంది.? ఈ పనులను ఎప్పటిలోగా పూర్తి చేస్తారు..?

ఎమ్మెల్యే. : కదిరి, రాయచోటి రహదారి పనులను గత ప్రభుత్వం గాలికి వదిలేసింది. గత ఎన్నికల సమయంలో మూడు మాసాల క్రితం రహదారి సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చానని ఆ హామీ మేరకు రహదారి పనులకు భూమి పూజ చేశాం. 90 రోజుల్లో పనులు పూర్తి చేసి ప్రజలకు మెరుగైన రహదారులు అందుబాటులోకి తెస్తాం.

ప్రజాశక్తి : పర్యాటక కేంద్రాల అభివృద్ధి ఎలా .?

ఎమ్మెల్యే : కదిరిని పర్యాటక రంగంగా తీర్చిదిద్ది తద్వారా ఈ ప్రాంత ప్రజలకు జీవనోపాధి కల్పించాలన్న లక్ష్యంతో చర్యలు చేపడుతున్నాం. అందులో భాగంగా కదిరి, బట్రేపల్లి, తిమ్మమ్మ మర్రిమాను, హార్సిలీ హిల్స్‌లను పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేస్తాం.

ప్రజాశక్తి : పట్టణ ప్రజలకు మంచినీరు ఏ విధంగా అందిస్తారు..?

ఎమ్మెల్యే : పార్నపల్లి నుంచి పట్టణ ప్రజలకు తాగునీరు సరఫరా అవుతోంది. కొన్ని సాంకేతిక సమస్యల వల్ల నీటి సరఫరాకు ఖర్చు ఎక్కువ అవుతోంది. ఈ ఖర్చులను తగ్గించేందుకు చెర్లోపల్లి డ్యాం నుంచి పట్టణ ప్రజలకు తాగునీరు అందించేందుకు చర్యలు తీసుకుంటాం.

ప్రజాశక్తి : కదిరి పట్టణ అభివృద్ధికి ఏ విధంగా ముందుకెళ్తారు.?

ఎమ్మెల్యే : చిన్నచిన్న వ్యాపారస్తులకు ఇబ్బందులు లేకుండా అనుకూలంగా ఉండేందుకు ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. ఇందులో భాగంగా ప్రస్తుతం పనులు ప్రారంభించాం. వ్యాపారస్తులకు అనుకూలంగా అన్ని సౌకర్యాలను కల్పిస్తూనే పట్టణాన్ని అభివృద్ధి చేస్తాం.

ప్రజాశక్తి : నియోజకవర్గంలో మండలాల అభివృద్ధికి ఏ ప్రణాళితో ముందుకెళ్తున్నారు..?

ఎమ్మెల్యే : నియోజకవర్గ వ్యాప్తంగా నిరుద్యోగ, రైతుల సమస్యలను తీర్చేందుకు చర్యలు చేపడతాం. ఆర్థిక వనరులు కల్పించడానికి పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ఏర్పాటు చేయడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం. నియోజకవర్గాన్ని రాష్ట్రంలో ఆదర్శంగా నిలిపేందుకు మేధావుల సలహాలు, సూచనల మేరకు ముందుకు వెళ్తున్నాం. సిరికల్చర్, హార్టికల్చర్ ఇతర వ్యవసాయ మీద ఆధారపడి జీవిస్తున్న రైతులకు ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటాం. రానున్న ఐదేళ్ల నాటికి నియోజకవరాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేయాలన్న సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం.

నూతన హంగులతో కదిరి రైల్వేస్టేషన్



నూతన హంగులను రూపుదిద్దుకుంటున్న కదిరి రైల్వేస్టేషన్

'అమృత్' పథకం కింద అభివృద్ధి-హర్షం వ్యక్తం చేస్తున్న పర్యాటకులు

ప్రజాశక్తి-కదిరి అర్బన్

శ్రీ సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలో ప్రధాన పుణ్యక్షేత్రాలతోపాటు పర్యాటక కేంద్రాలు కూడా ఉన్న ప్రాంతం కదిరి ప్రాంతం. ముఖ్యంగా ప్రపంచంలోనే పేరు ప్రఖ్యాత, ప్రతిష్టలు కలిగిన పవిత్ర దేవాలయం ఖాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం. ఈ దేవస్థానానికి కర్ణాటక, తమిళనాడు, కేరళ, ఆంధ్ర రాష్ట్రాల నుంచి భక్తులు భారీ ఎత్తున తరలివస్తున్నారు. వీటితోపాటు కదిరి నియోజకవర్గంలో యోగివేమన సమాధి, తిమ్మమ్మ మర్రిమాను, పాలపాటిదిన్నె ఆంజనేయస్వామి, ఎర్రదొడ్డి గంగమ్మ తల్లి దేవస్థానాలు ఉన్నాయి. వీటిని సందర్శించడానికి సుధీర ప్రాంతాల నుంచి భక్తులు వస్తూ ఉంటారు. వీరిలో ఎక్కువగా రైల్వే ప్రయాణం ఇష్టపడుతుంటారు. దీంతో కదిరి రైల్వేస్టేషన్ ప్రయాణికులతో ఎప్పుడూ రద్దీగా కిటకిటలాడుతూ ఉంటుంది. ఈనేపథ్యంలో నూతన హంగులతో అమృత్ వర్ష పథకం కింద రైల్వేస్టేషన్ పనులు ప్రారంభమయ్యాయి.

అమృత్ వర్ష పథకం కింద కేంద్ర ప్రభుత్వం కదిరి, పుట్టపర్తి, హిందూపురం, ధర్మవరం రైల్వేస్టేషన్లకు నూతన హంగులను అద్దుతోంది. ఈ పథకం కింద ప్రస్తుతం ఉన్న రైల్వేస్టేషన్ రూపురేఖలే మారుతోంది. కదిరి రైల్వేస్టేషన్‌లో ప్రస్తుతం 600 మీటర్ల పొడవుతో ప్లాట్‌ఫామ్‌లు ఉన్నాయి. వీటిని 760 మీటర్ల నుంచి 840 మీటర్ల వరకూ పెంచనున్నారు. దశలవారీగా ఈ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని రైల్వే శాఖ నిర్ణయించింది.

కదిరి రైల్వేస్టేషన్‌లో ప్రస్తుతం 12 మీటర్ల వెడల్పుతో ఫుట్ ఓవర్ బ్రిడ్జిలు, ఎస్కలేటర్లు, లిఫ్టులు ఎయిర్ కండిషన్, ఆడిటోరియంలో ఫుడ్ కోర్టు అన్ని వసతులు, వెయిటింగ్ హాలు అధునాతన వసూలతో మరుగుదొడ్లు, ఉచిత సౌకర్యం ఎగ్జిక్యూ లాంజులు విశాలమైన పార్కింగ్ మరిన్ని భవనాల నిర్మాణం, ఫర్నిచర్ పిల్లల ఆట స్థలాలు, బేబీ కేర్ గదులు, ప్రయాణికుల సమాచార వ్యవస్థలను మెరుగుపరచడం, దివ్యాంగుల కోసం ర్యాంపులు స్పర్శ మ్యాపులు తదితర ప్రత్యేక అవసరాలు ముందుకు రానున్నాయి.



కదిరిలోని రైల్వేట్రాక్



కదిరిలోని రైల్వేస్టేషన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు

ప్రత్యేక మాస్టర్ ప్లాన్

అమృత్ భారతి స్టేషన్ పథకం కింద దేశవ్యాప్తంగా 1,275 రైల్వేస్టేషన్లలో నూతన అంగులతో ప్రత్యేక మాస్లర్ ప్లాన్ తయారు చేసినట్లు కదిరి రైల్వే స్టేషన్ మాస్టర్ శివప్రకాష్ తెలిపారు. ఇందుకోసం రూ.24.470కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ప్రస్తుతం రైల్వేస్టేషన్‌లో ఉన్న సౌకర్యాల కన్నా 53 రకాల మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ప్రతి రైల్వేస్టేషన్ అభివృద్ధికి ప్రత్యేక మాస్టర్ ప్లాన్‌తో ముందుకుపోతున్నట్లు తెలుస్తోంది. కదిరి రైల్వేస్టేషన్‌లో ఇప్పటికే అభివృద్ధి పనులు ప్రారంభమయ్యాయన్నారు.

ఇకపోతే రైల్వేస్టేషన్ల అభివృద్ధిలో ప్రయాణికులను భాగస్వాములను చేస్తోంది. ఇందులో భాగంగా రైల్వేస్టేషన్లలో చేపట్టాల్సిన అభివృద్ధి, సౌకర్యాలపై ప్రయాణికులు, ప్రజలతో అభిప్రాయాలను తీసుకోనుంది. రైల్వేశాఖ ఆయా స్టేషన్లలో ఎలాంటి సౌకర్యాలు కావాలో ప్రజల నుంచి సూచనలు సలహాలు కోరుతోంది. ఇందులో భాగంగా ఈమెయిల్, ట్విట్టర్ ద్వారా ప్రజల నుంచి అభిప్రాయాలను తీసుకుంటోంది. ఇప్పటికే జిల్లావ్యాప్తంగా 185 మంది తమ సూచనలు, సలహాలను అందజేసినట్లు అధికారులు తెలిపారు.